ఈనాడు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం 2 జనవరి 2018 | పేజీలు 16





నెల్లూరు: దేవస్థానంలో జరుగుతున్న రాపత్తు ఉత్సవంలో రంగనాథుని ఊరేగింపు (అంతరచిత్రంలో) అలంకారంలో దేవేరులతో స్వామివారు ..6లో

మట్టం చూపు పనులు!

కండలేరు జలాశయం కట్ట బలోపేతం చేసే దిశగా జలవనరుల శాఖ కసరత్తు మొదలుపెట్టింది. రెండున్నర దశాబ్దాల కిందట నిర్మించిన కట్ట బలహీనపడి లీకేజీలు వస్తున్నాయి. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 68 టీఎంసీలుగా ఉంటే.. కనీసం 50 టీఎంసీల నీటిని నిల్వ చేస్తూ వస్తున్నారు. మెట్ట ప్రాంతాలకు మట్టికట్ట జలాశయం కీలకంగా మారింది.

కండలేరు జలాశయం కట్ట లీకేజీల నియంత్రణ

గుత్తేదారు ఇష్టారాజ్యం

ఈనాడు, నెల్లూరు

కండలేరు రిజర్వాయర్‌లోకి వరద ఆధారంగా వచ్చే నీరు 3 టీఎంసీలు మాత్రమే. మిగిలిన నీరు మొత్తం సోమశిల నుంచి మళ్లిస్తున్నారు. అతిపెద్ద మట్టికట్ట జలాశయం లీకేజీల మయంగా మారింది. దీంతో మరమ్మతు పనులను జలవనరుల శాఖ చేపట్టింది. లీకేజీలను అరికట్టడానికి గ్రౌటింగ్ పనులను ప్రతిపాదిస్తే.. అవి కూడా గుత్తేదారునికి ఇష్టం వచ్చినపుడు పనులు చేయటం.. మధ్యలో ఆపేసి వెళ్లటం.. ఇలా కొన్నేళ్లుగా పనులు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ గుత్తేదారు పనులు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2.2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే రిజర్వాయర్‌కు మరమ్మతులు జరుగుతున్న తీరు ఇదీ.

లీకుల మయం

- కండలేరు జలాశయం కట్ట మొత్తం లీకేజీల మయంగా మారింది. నీటి ఒత్తిడి ఎక్కువగా ఉండే ప్రదేశంలో లీకేజీలు లేకుండా చేయటానికి గ్రౌటింగ్ పనులను ప్రతిపాదించారు.
- నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు జలవనరుల శాఖ పనులను ప్రతిపాదించింది. కట్ట మొత్తం సుమారు 10 కి.మీలు ఉంటే.. అందులో 7.5 కి.మీల దూరం గ్రౌటింగ్ చేయాల్సి ఉందని నిపుణుల కమిటీ తేల్చింది.
- ఈ మేరకు పనులను మూడు దశలుగా విభజించి పనులను అప్పగించారు. 2012లో పనులను అప్పగిస్తే.. ఇప్పటికీ అవి కొనసాగుతూనే ఉన్నాయి.
- వాస్తవానికి పనులు ..7లో




కండలేరు జలాశయం కట్టపై గ్రౌటింగ్ పనులు

జై జన్మభూమి!

నేటి నుంచి ప్రారంభం

6న సీఎం చంద్రబాబు జిల్లాకు రాక?



నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే : ప్రభుత్వ యంత్రాంగమంతా ప్రజల వద్దకే వెళ్లి, వారి సమస్యల్ని పరిష్కరించాలనే ఆలోచనతో ప్రభుత్వం చేపట్టిన 'జన్మభూమి-మా ఊరు' గ్రామ సభలకు సర్వం సిద్ధమైంది. మంగళవారం నుంచి 11వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తారు. జిల్లాలో జరిగే జన్మభూమి గ్రామ సభల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 6వ తేదీన జిల్లాకు రానున్నట్లు తెలుస్తోంది. రెండు రోజులక్రితం జిల్లాకు ..7లో

పేద కోటీశ్వరుడు

నాడు నిరు పేద... నేడు కోట్లాధిపతి

బ్యాంకు అధికారుల సాయంతో రుణాలు



నిరుపేద.. కూలి పనులకెళితేనే పొట్ట నిండుతోంది. కానీ మోసం చేయడంలో దిట్ట. కోట్లకు పడగలెత్తారు. బ్యాంకుల నుంచి నోటీసులు రావడంతో పేదలు కంగుతిన్నారు. వీరి ఆందోళనలతో ఈమోసగాడి నిజస్వరూపం బయటపడింది. అప్పటికే అతను కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారు. నిరుపేద నేడు కోటీశ్వరుడు. అతనే పేదల ఆశలను సొమ్ము చేసుకున్న నయా కేటుగాడు ఆవుల వెంకటేశ్వర్లు.

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే ..కథనం ..7లో

కయ్యాలలో వ్యర్థపు రొయ్య

- గాలిలో ఆక్వా సాగు నిబంధనలు
- మామూళ్ల మత్తులో అధికారగణం
- వరి రైతుల ఇబ్బందులు
- ఏటా వివాదాలు

చిట్టమూరు మండలం పిట్టివానిపల్లె గ్రామంలో 90 ఎకరాల రొయ్యల గుంతలను ఆక్వా రైతులు సాగు చేస్తున్నారు. పక్కనే ఉన్న వరిసాగుకు ఇబ్బందులు ఏటా తలెత్తుతున్నాయి. ఆక్వా గుంతల్లో నుంచి వచ్చే వ్యర్థ జలాల కారణంగా పైరు దెబ్బతింటోంది. ఫలితంగా ఏటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుత సీజన్‌కు ఆక్వాసాగు చేయకూడదని, పంట విరామాన్ని పాటించాలని మూడేళ్లుగా వరి రైతులు డిమాండ్ చేస్తూ తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో డిసెంబరు 10వ తేదీన ఏకంగా విషపు గుళికలను రొయ్యల చెరువుల్లో పోశారు. వివాదాన్ని తారాస్థాయికి తీసుకొని వచ్చి రెండు గ్రామాల మధ్య వివాదాన్ని భగ్గుమనేలా చేశారు. ప్రస్తుతం పోలీసు స్టేషన్‌లో కేసులు కొనసాగుతున్నాయి.

వాకాడు మండలం నామకాడు రెవెన్యూ పరిధిలో కొందరు రొయ్యల గుంతల కారణంగా తమ వరి పొలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, రొయ్యలగుంతల వ్యర్థనీరంతా పొలాల్లోకి చేరడంతో పంటలు పండడం లేదు. మీరు పట్టించుకోవాలంటూ ఈ నెలలో వాకాడులో జరిగిన ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల దినంలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ వద్ద వరి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం, వాకాడు మండలం దుగరాజపట్నం తీర గ్రామాల్లో నివాసగృహాలను ఆనుకొని రొయ్యలగుంతలను ఏర్పాటు చేశారు. రొయ్యలగుంతల నుంచి వచ్చే వ్యర్థాల కారణంగా ఇళ్లల్లోని మంచినీటి బోర్లలో కూడా కలుషిత నీరు వస్తుంది. ఇదే విధంగా 15 రోజుల క్రితం దుగరాజపట్నం గిరిజన కాలనీ వద్ద గిరిజన కాలనీని ఆనుకొని ఉన్న రొయ్యలగుంతలో ఓ చిన్నారి పడిపోయి ప్రాణాల మీదకు వచ్చి చికిత్స తర్వాత బతికిబయటపడింది.



వాకాడు: తూపిలిపాలెం వద్ద పంట కాలువలోకి వస్తున్న రొయ్యల చెరువుల్లోని వ్యర్థాలు

గూడూరు, వాకాడు, చిట్టమూరు, న్యూస్‌టుడే

జిల్లాలో రోజురోజుకు ఆక్వా రంగం విస్తరిస్తోంది. మొన్నటి వరకు ఉన్న పంట పొలాలను సైతం వరి రైతులు ఆక్వా సాగుగా మార్చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో 11 వేల హెక్టార్లలో ఆక్వా సాగు చేస్తున్నారు. ఇందులో మంచినీటి రొయ్యలు 3,500 హెక్టార్లలో, ఉప్పునీటి రొయ్యల సాగు 7,500 హెక్టార్లలో సాగు జరుగుతోంది. ఆక్వా సాగు చేస్తున్న ప్రతి రైతుకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని ఓ వైపు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని అమలు చేయాల్సిన సంబంధిత మత్స్యశాఖ క్షేత్ర స్థాయి అధికారులు మామూళ్ల మత్తులో ఉండడంతో ప్రస్తుతం ఆక్వా సాగు వరి సాగు రైతుల మధ్య తీర మండలాల్లోని పల్లెల్లో తరచూ వివాదాలు తలెత్తుతూ పోలీసు స్టేషన్లలో కేసులు వరకు వెళుతున్నాయి. జిల్లాలోని కావలి మండలం నుంచి బోగోలు, విడవలూరు, తోటపల్లిగూడూరు,ఇందుకూరుపేట, మనుబోలు, ముత్తుకూరు, చిల్లకూరు, కోట, వాకాడు,చిట్టమూరు మండలాల్లో ఆక్వా సాగు భారీగా చేస్తున్నారు.

నిబంధనలు ఏం చెబుతున్నాయి

- ఆక్వా సాగు చేపట్టాల్సిన సంబంధిత రైతు ముందుగా ..7లో

ఆక్రమణలతోనే అసలు వివాదాలు

జిల్లాలో తీర మండలాల్లోని గ్రామాల్లో ఆక్వా రైతుల పట్టాభూముల పక్కనే ఉన్న పోరంబోకు, అసైన్‌మెంట్, ప్రభుత్వ భూములను ఆక్రమణలు చేసి వాటిలోనూ ఆక్వా సాగును చేపట్టడంతో ఇక్కడే అసలు వివాదాలు జరుగుతున్నాయి. ఆక్రమణల వద్ద రైతులకు వివాదాలు జరుగుతూ అవి తారాస్థాయికి చేరుకొంటున్నాయి. ప్రధానంగా ఆక్వా రైతులు నిబంధనలు పాటించక పోవడం, ప్రత్యేకంగా మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోక పోవడంతో ఈ పరిస్థితులు వస్తున్నాయి.

పరిశ్రమల్లో భద్రత గాలిలో దీపం

తరచూ ప్రమాదాలతో కార్మికులకు గాయాలు

నాయుడుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో నాయుడుపేట మండలం మేనకూరు, తడ, మాంబట్టు, చింతవరం, అంకులపాటురు, కృష్ణపట్నం పారిశ్రామికవాడలు, సెజ్‌లలో అనేక భారీ, మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 62 వరకు భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో 35 వేల మంది కార్మికులు విధులు నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నారు. ఇందులో అధికంగా గాజు, స్టీల్, రసాయనిక, ఆటోమొబైల్, బొగ్గు పరిశ్రమలు ఉన్నాయి. పరిశ్రమల్లో యంత్రాలు, బాయిలర్స్, విద్యుత్తు సరఫరా చేసే పరికరాలు, గ్యాస్‌తో కూడిన రసాయన యంత్ర పరికరాల వద్ద పనిచేసే కార్మికులకు పూర్తిస్థాయిలో అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఇలాంటి కార్మికులు మాత్రమే విధులు నిర్వహించేలా యజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమాత్రం పరిజ్ఞానం లేని వ్యక్తులను యంత్రాల వద్ద ఉంచితే తరచుగా ప్రమాదాలు చోటు చేసుకొనే అవకాశం ఉంది. ప్రతి పరిశ్రమలో కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వీరికి తలకు ప్రత్యేకంగా శిరస్త్రాణాలు ఇవ్వాలి. ప్రతి పరిశ్రమలో అగ్నిమాపక, భద్రతా అధికారులు, పరిశ్రమ నిర్వాహకులతో భద్రత కమిటీని ఏర్పాటు చేసి వీరి ద్వారా కార్మికులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ప్రమాదకర యంత్ర పరికరాలు ఉన్న ప్రాంతాల్లో భద్రతను నిరంతరం పర్యవేక్షించాలి. ఏడాదికి ఒకసారి ప్రతి పరిశ్రమలో భద్రతా వారోత్సవాలు నిర్వహించి కార్మికులకు విధుల నిర్వహణలో అవగాహన కల్పించాలి.

పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు విధి నిర్వహణలో భద్రతపై అవగాహన కొరవడడం, యాజమాన్యాలు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కార్మికులు తరచూ గాయపడుతున్నారు. జిల్లాలో ఉన్న భారీ, మధ్య తరహా పరిశ్రమల్లో ఇటీవల కాలంలో తరచుగా ప్రమాద సంఘటనలు చోటుచేసుకొని పలువురు కార్మికులు మరణించడంతోపాటు అనేక మంది క్షతగ్రాతులుగా మారుతున్నారు.



యాజమాన్యాల నిర్లక్ష్యం

జిల్లాలో ఉన్న చిన్న తరహా పరిశ్రమల సంగతి పక్కన ఉంచితే భారీ, మధ్య తరహా పరిశ్రమల్లో కూడా భద్రతా నిబంధనల గురించి కార్మికులు అవగాహన కల్పించడం లేదు. ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో కార్మికులను ఒప్పంద పద్ధతిపై తీసుకున్నారు. వీరి ఎంపిక బాధ్యత అంతా గుత్తేదారులకు అప్పగించడంతో పరిశ్రమల్లో పనులు చేసే చోట భద్రతా పరమైన చర్యలపై దృష్టిపెట్టడం లేదు. కొన్ని చోట్ల కార్మికులకు భద్రతకు సంబధించిన పరికరాలు కూడా ఇవ్వకపోగా అవగాహన లేని కార్మికులను ప్రమాదకరమైన యంత్రాలు, వాయువులు ఉన్న చోట నియమించి పని చేయిస్తున్నారు. ప్రతి పరిశ్రమలో భద్రతా కమిటీలతోపాటు స్థానికంగా వైద్యులను నియమించాలి. క్లినిక్‌లు ఏర్పాటు చేయాలి. ప్రతి నెల కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి. మేనకూరు పారిశ్రామిక వాడలో అతిపెద్ద పరిశ్రమగా ఉన్న హిందుస్థాన్ గాజు పరిశ్రమలో రెండువేల మంది వరకు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి పరిశ్రమలో భద్రత చర్యలు, వైద్య వసతులు లేకపోవడం కార్మికులను ఆందోళన పరుస్తోంది.

మచ్చుకు కొన్ని ప్రమాద ఘటనలు

- నాయుడుపేట మండలం మేనకూరు పారిశ్రామిక వాడలో నాలుగు రోజుల కిందట హిందుస్థాన్ కర్మాగారంలో గ్యాస్ లీకైన ప్రమాదంలో 13 మంది వరకు గాయపడి చికిత్స పొందుతున్నారు. వీరిలో ముగ్గురు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ పరిశ్రమలో సిలికా ఇసుక, ఇతర పనికిరాని గాజు ముక్కలను రసాయనాలతో కరిగించి గాజు సీసాలు తయారు చేస్తారు. ఇక్కడ పనిచేసే కార్మికులు గ్యాస్ లీకేజి గురించి కార్మికులు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని కార్మికులు చెబుతున్నారు.
- తడ మండలం మాంబట్టు సమీపంలో ఉన్న ఇండస్ కాఫీ పరిశ్రమలో రెండేళ్ల కిందట ఆక్సిజన్ విడుదల చేసే పంపులో ముగ్గురు యువ కార్మికులు లోపల నుంచి వెలుపలికి రాకుండా మృతిచెందారు. దీనికి కూడా పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యమే అని మృతుల బంధువులు ఆరోపించారు.
- ఓజిలి మండలం అత్తివరం సమీపంలో ఉన్న నిత్య స్టీల్ పరిశ్రమలో బాయిలర్ వద్ద మంటలు చెలరేగి ఒక కార్మికుడు మృతిచెందారు. ఇదే ఏడాది ఎంపీ షుగర్స్ పరిశ్రమలో కూడా ఇదే తరహా ప్రమాదం జరిగింది.
- నాలుగు నెలల కిందట గూడూరు గ్రామీణ మండలం మేఘనూరు సమీపంలో ఉన్న బయో పరిశ్రమలో బాయిలర్ లీకేజి ప్రమాదంలో ఒక కార్మికుడు చనిపోగా ఎనిమిది మంది గాయపడ్డారు.
- చిల్లకూరు మండలం అంకులపాటురు గ్రామం సమీపంలో రొయ్యల పరిశ్రమలో రసాయన వాయువు వెలువడి పది మంది కార్మికులు గాయపడి అస్వస్థకు గురయ్యారు.

చైతన్యం తీసుకొస్తాం – ఆర్డీవో శీనన్నాయక్

పరిశ్రమలో ప్రమాదాల నివారణకు భద్రత కమిటీల ద్వారా పరిశీలిస్తాం. త్వరలో అగ్నిమాపక, పోలీసు, ఇతర అధికారుల బృందంతో పరిశ్రమలను పరిశీలించి అక్కడి యాజమాన్యం, కార్మికులను చైతన్యం చేసే చర్యలు చేపడతాం. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొంటాం.

జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు ప్రారంభం

కావలి, న్యూస్‌టుడే: చిన్న పట్టణమైనా కావలిలో జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని విట్స్ కళాశాలలో డీఆర్ మెమోరియల్ 16 సంవత్సరాల లోపు బాల బాలికల జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 35 శాతం యువత ఉందని వీరిలో తక్కువ మంది క్రీడలవైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ప్రపంచంలో ఏదేశంలో లేనంతగా యువత దేశంలో ఉన్నా క్రీడల పట్ల ఆసక్తి చూపకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడల అభివృద్ధికి కృషిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో క్రీడలకు రూ.200 కోట్లు కేటాయించారన్నారు. టోర్నమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి అనుమలశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ఈ టోర్నమెంటులో 14 రాష్ట్రాల నుంచి 160 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. శని, ఆదివారాలు అర్హత పోటీలు (క్వాలిఫైయింగ్) జరిగాయన్నారు. ఈనెల ఆరో తేదీ వరకు ప్రధాన పోటీలు జరుగుతాయని వివరించారు. విశ్రాంత డీఎంహెచ్‌వో సీనియర్ వైద్యులు లక్ష్మీనరసారెడ్డి జ్యోతి వెలిగించగా విశ్వోదయ రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో విట్స్, వెక్ టెక్నికల్ అకాడమీ ఛైర్మన్ విద్యాధర్‌రెడ్డి, పోటీల డైరెక్టర్ లిఖిత్‌రెడ్డి, కార్యనిర్వాహకులు విజయ్‌శంకర్‌రెడ్డి, క్రీడల చీఫ్ రెఫరీ సోమనాథ్ (కలకత్తా) పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీద మస్తాన్‌రావు

నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి

మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు

ఇద్దరి మృతి, పదుల సంఖ్యలో క్షతగాత్రులు

కారు, 10 మోటారు సైకిళ్లు సీజ్

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో మద్యం ప్రవాహంగా పారింది. యువకులు మద్యం మత్తులో ఊగిసలాడారు. పరిమితికి మించి మద్యం తాగి వాహనాల్లో ప్రయాణించడంతో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. నగర పరిధిలో 20కి పైగా ప్రమాదాలు జరిగాయి. అతి వేగం, వాహనాల నియంత్రణ లేకపోవడంతో రోడ్లపై పడిపోయారు. రాత్రి 11 గంటల నుంచే ట్రాఫిక్ పోలీసులు నగరంలో బందోబస్తు నిర్వహించారు. మద్యం తాగడాన్ని పసిగట్టే యంత్రం (బ్రీత్ ఎనలైజర్)తో దాడులు జరిపారు. అనుమానమున్న వాహనాలను ఆపి మద్యం పరీక్ష నిర్వహించారు. వీఆర్సీ సెంటరు, మినీబైపాసు రోడ్డు, హరనాథపురం, చిన్నపిల్లల పార్కు, గాంధీబొమ్మ, తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ డీఎస్పీ పి.మల్లికార్జునరావు స్వయంగా పరిశీలించారు. అతి వేగం, త్రిబుల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌లు చేస్తున్న వాటిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరనాథపురం సెంటరు వద్ద ఓ కారులో యువకులు మద్యం తాగి ప్రయాణిస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని కార్‌ను సీజ్ చేశారు. దాంతోపాటు హరనాథపురం, చిన్నపిల్లల పార్కు, మినీబైపాసు రోడ్డు ప్రాంతాల్లో 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. వాటిని వెంటనే పోలీసుస్టేషన్‌కు తరలించారు. నెల్లూరు సౌత్ ట్రాఫిక్ పరిధిలో మొత్తం ఆరు మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులు నమోదు చేశారు. రేసింగ్ బైకులు, కార్లను అదుపులోకి తీసుకుని వాటికి అపరాధ రుసుం విధించారు.



కేసులు రాస్తున్న ట్రాఫిక్ పోలీసులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

మైపాడు గేట్‌కు చెందిన తిరువీధి అమర్‌నాథ్, పొలగల శ్రీనివాసులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని రాత్రి 11.30 గంటల సమయంలో ఆత్మకూరు బస్టాండు ఫ్లైఓవరు బ్రిడ్జిపై వస్తున్నారు. మోటారు సైకిల్‌ను వంకర టింకరగా, అత్యంత వేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ఆత్మకూరు బస్టాండు ఫ్లైఓవరు బ్రిడ్జి గోడకు ఢీకొట్టారు. దాంతో అమర్‌నాథ్ తలకు, ఛాతికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. మృతిచెందినట్లు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. దాంతో పాటు నగరంలో మరికొన్ని ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగాయి. మద్యం మత్తులో అతి వేగంతో వెళ్లడంతో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.



తిరువీధి అమర్‌నాథ్ మృతదేహం

బాలుడి మృత్యువాత

కావలి పట్టణం : పట్టణంలో ఆదివారం రాత్రి యువకుల బైక్ రేస్ ఓ బాలుడి ప్రాణాన్ని బలిగొంది. తుమ్మలపెంట రోడ్డులోని పట్టణ శివారులోని గ్యాస్ గోదాము ఈ సంఘటన చోటుచేసుకుంది. నలుగురు యువకులు మద్యం సేవించి ఒకే ద్విచక్ర వాహనంపై వేగంగా వెళుతూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఐదుగురు బాలురులపై దూసుకెళ్లింది. ఈప్రమాదంలో వంశీ, ప్రవీణ్‌కుమార్‌లకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా ప్రవీణ్‌కుమార్‌ను మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. విచారించిన పోలీసులు ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి ఢీకొట్టిన యువకుడు కూరపాటి కౌషిక్‌గా గుర్తించారు. మృతి చెందిన బాలుడు పట్టణంలోని రాజీవ్‌నగర్ వాసిగా గుర్తించారు. పాతవూరులోని పుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కొనదిన్నె గిరిజన కాలనీలోని సాయికృష్ణ అనే స్నేహితుడి ఇంటికి ప్రవీణ్‌కుమార్‌తో పాటు కళ్యాణ్, అమర్, జాన్, వంశీలు వెళ్లారు. అక్కడ కేక్ కత్తిరించి సంబరాలు చేసుకుని తిరిగి కావలికి వస్తుండగా వెనుకగా వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ప్రవీణ్‌కుమార్, వంశీలను ఢీకొట్టినట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రమాదానికి కారణమైన ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసునమోదుచేసినట్లు ఒకటో పట్టణ సీఐ రోశయ్య తెలిపారు.



ప్రవీణ్‌కుమార్ (పాతచిత్రం)

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర:	రూ. 2807
సవర ధర:	రూ. 22,456
వెండి కిలో:	రూ. 41,600
వెండి గ్రాము:	రూ. 41. 60

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు	
సన్నవి	రూ॥ 600
పెద్దవి	రూ॥ 1,200
పొదలకూరు	
సన్నవి	రూ॥ 700
పెద్దవి	రూ॥ 1000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	89
రిటైల్	104
లేయర్	54
బ్రాయిలర్స్	146
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	172
లేయర్ మాంసం	92
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	98
లేయర్	56
బ్రాయిలర్స్	160
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	188
లేయర్ మాంసం	95

గెలుపంటే ఇదేరా!

ఆద్యంతం ఉత్కంఠం ◆ కొనసాగుతున్న స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017 పోటీలు

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

బ్యాట్స్‌మెన్లు ఫాంలో ఉంటే చాలు.. ఎంత భారీ స్కోర్ అయినా ఛేదించగలరు.. గంటల వ్యవధిలో జరగాల్సిన మ్యాచ్.. నిమిషాల వ్యవధిలోనే ముగుస్తుంది.. బంతులన్నీ బౌండరీలే.. ఒక్క బంతిని వృథా చేయనివ్వకుండా పరుగులు చేస్తారు.. ఇదే జరిగింది స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017 పోటీల్లో. 50 పరుగుల లక్ష్యాన్ని కేవలం మూడు ఓవర్ల ఒక్క బంతిలో ప్రత్యర్థి జట్టు అలవోకగా గెలిచేసింది. ఒక్క వికెటు నష్టం లేకుండా జట్టు ఓపనర్ బ్యాట్స్‌మెన్లు ఆడుతూ పాడుతూ నిర్ధేశించిన లక్ష్యాన్ని ఛేదించగలిగారు. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017 పోటీల్లో సోమవారం సీనియర్స్‌లో మూడు, జూనియర్స్ విభాగంలో మూడు మ్యాచులు జరగాల్సి ఉండగా, ఒక జట్టు సకాలంలో క్రీడాకారులను అందుబాటులోకి తీసుకురాకపోవంతో ప్రత్యర్థి జట్టును విజేతగా ప్రకటించారు. దాంతో ప్రతి మ్యాచ్ ఉత్కంఠగా జరిగింది. క్రీడాకారులు ఉల్లాసంగా ఆడారు. ప్రతి బంతిని వృథా చేయకుండా జాగ్రత్తగా బ్యాట్స్‌మెన్లు ప్రతాపం చూపిస్తే.. బంతిని వృథా చేయకుండా బౌలర్లు ప్రతిభ చూపెట్టారు. బౌండరీలు దాటేలా బ్యాట్స్‌మెన్లు మెలకువలతో ఆడుతుంటే.. బంతిని కష్టంతో ఫీల్డర్లు ఆపుతున్నారు. మ్యాచుల్లో క్రీడాకారుల భద్రతలో భాగంగా ప్రతి క్రీడాకారుడు ప్యాడ్లు, హెల్మెట్, గార్డుతో ఆడారు. అంపైర్లుగా రాంగోపాల్, చిట్టిబాబు, హర్ష, అబూబకర్ వ్యవహరించారు. ముందస్తు జాగ్రత్తగా నారాయణ వైద్యకళాశాల నుంచి అంబులెన్సును అందుబాటులో ఉంచారు.



అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జె.హేమచంద్ర, బ్యాట్స్‌మెన్, రావూస్ డిగ్రీ కళాశాల



బంతిని బౌండరికి తరలిస్తున్న బ్యాట్స్‌మెన్

సెమీస్‌లో చేరిన జట్లు

క్వార్టర్ ఫైనల్స్‌లోకి పలు జట్లు సెమీస్‌లో చేరాయి. సీనియర్స్ విభాగంలో విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు సెమీస్‌లో చేరింది. అదే విధంగా జూనియర్స్ విభాగంలో నార్తురాజుపాళెం శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాల, కేపీసీ కళాశాల జట్లు చేరాయి.



మూడు ఓవర్లలోనే ముగింపు

సీనియర్స్ విభాగంలో మూడో మ్యాచ్ విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల, సూళ్లూరుపేటలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల జట్టు కేవలం 8.4 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 49 పరుగులు మాత్రమే చేసింది. రెండో బ్యాటింగ్‌కు దిగిన ఎన్‌బీకేఆర్ కళాశాల జట్టు ఎలాంటి వికెట్ నష్టం లేకుండా కేవలం 3.1 ఓవర్లలోనే నిర్ధేశిత పరుగులు చేసింది. నిస్సార్ అహ్మద్ 5 ఫోర్లు, అఖిల్ రెడ్డి 4 ఫోర్లు చేసి మ్యాచ్ గెలుపునకు కారణమయ్యారు. మూడో ఓవరు గెలుపునకు కారణమైంది. బౌలరు రెండు నో బాల్స్ ఇవ్వడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. ఫ్రీ హిట్ వచ్చింది. దాంతో బ్యాట్స్‌మెన్లు ఇద్దరు ఫ్రీ హిట్‌ను సద్వినియోగం చేసుకున్నారు. అత్యధిక ఫోర్లు ఈ ఓవరులోనే రావడం విశేషం.

(తేది : 02-01-2018 మంగళవారం) నేటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం

1. రావూస్ జూనియర్ కాలేజ్, నెల్లూరు Vs ఆదిశంకర పాలిటెక్నిక్ కాలేజ్, గూడూరు — ఉ॥ 8.00
2. నారాయణ జూనియర్ కాలేజ్, వేదాయపాళెం Vs ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కొండాపురం — ఉ॥ 10.00

(సెమీఫైనల్స్ -1)

3. శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కాలేజ్, నార్తురాజుపాళెం Vs కేపీసీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, స్టోన్‌హౌస్‌పేట — మ॥ 12.00

సీనియర్స్ విభాగం

1. చవాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్, జంగాల కండ్రిగ Vs వివేకానంద డిగ్రీ కాలేజ్, స్టోన్‌హౌస్‌పేట — ఉ॥ 8.00
2. కృష్ణ చైతన్య డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, నెల్లూరు Vs రావూస్ డిగ్రీ కాలేజ్, నెల్లూరు — ఉ॥ 10.00
3. గీతాంజలి ఇంజినీరింగ్ కాలేజ్, గంగవరం Vs గోకులకృష్ణ ఫార్మసీ కాలేజ్, సూళ్లూరుపేట — మ॥ 12.00

(తేది : 03-01-2018 బుధవారం) రేపటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం (సెమీఫైనల్స్ -2)

1. రావూస్ జూనియర్ కాలేజ్, ఆదిశంకర పాలిటెక్నిక్ కాలేజ్ (జట్ల మధ్య విజేత) Vs నారాయణ జూనియర్ కాలేజ్, వేదాయపాళెం ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కొండాపురం (జట్ల మధ్య విజేత) — మ॥ 12.00

సీనియర్స్ విభాగం (సెమీఫైనల్స్)

1. ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, విద్యానగర్ Vs చవాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్, జంగాల కండ్రిగ వివేకానంద డిగ్రీ కాలేజ్, స్టోన్‌హౌస్‌పేట (జట్ల మధ్య విజేత) — ఉ॥ 8.00
2. కృష్ణ చైతన్య డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, రావూస్ డిగ్రీ కాలేజ్ (జట్ల మధ్య విజేత) Vs గీతాంజలి ఇంజినీరింగ్ కాలేజ్, గంగవరం గోకులకృష్ణ ఫార్మసీ కాలేజ్, సూళ్లూరుపేట (జట్ల మధ్య విజేత) — ఉ॥ 10.00



విజేతగా కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచు ఇందుకూరుపేట ఎస్‌కేఆర్ జూనియర్ కళాశాల, కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్ల మధ్య జరగాల్సి ఉంది. అయితే ఎస్‌కేఆర్ జూనియర్ కళాశాల జట్టు సరైన సమయంలో క్రీడాకారులను అందుబాటులోకి తీసుకురాకపోవడంతో కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టును విజేతగా ప్రకటించడం జరిగింది.

కేపీసీ కళాశాల జట్టు విజయం

జూనియర్స్ విభాగంలో మూడో మ్యాచ్ నెల్లూరు కేపీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ పాలిటెక్నిక్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న కేపీసీ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 100 భారీ స్కోర్ చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన గోకులకృష్ణ కళాశాల జట్టు 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టంతో కేవలం 61 పరుగులు చేసింది. దాంతో గోకులకృష్ణ కళాశాల జట్టుపై కేపీసీ కళాశాల జట్టు 40 పరుగులతో భారీ విజయం సాధించింది.





సత్తా చాటిన రావూస్ కళాశాల

సీనియర్స్ విభాగంలో తొలి మ్యాచ్ నెల్లూరు రావూస్ డిగ్రీ కళాశాల, వెంకటాచలంలోని క్యాబా ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న రావూస్ డిగ్రీ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 116 భారీ స్కోరు చేసింది. హేమచంద్ర బ్యాటింగ్‌లో ప్రతిభ కనబరిచాడు. కేవలం 23 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సు కొట్టి 52 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో దిగిన క్యాబా ఇంజినీరింగ్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి కేవలం 54 పరుగులు చేసింది. దాంతో క్యాబా కళాశాల జట్టుపై రావూస్ డిగ్రీ కళాశాల జట్టు 62 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

గోకులకృష్ణ ఫార్మసీ కళాశాల జయకేతనం

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ రామన్నపాళెంలోని బాలాజీ ఇంజినీరింగ్ కళాశాల, సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఫార్మసీ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న గోకులకృష్ణ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 71 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో దిగిన బాలాజీ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసింది. దాంతో బాలాజీ కళాశాల జట్టుపై గోకులకృష్ణ ఫార్మసీ కళాశాల జట్టు 5 పరుగుల తేడాతో విజయం సాధించింది.





ప్రత్యర్థిపై శ్రీవెంకటేశ్వర ఘన విజయం

జూనియర్స్ విభాగంలో తొలి మ్యాచ్ మనుబోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నార్తురాజుపాళెంలోని శ్రీవెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న శ్రీ వెంకటేశ్వర కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 77 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో దిగిన మనుబోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కేవలం 49 పరుగులు చేసింది. దాంతో శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాల జట్టు 28 పరుగుల తేడాతో విజయం సాధించింది.

నెల్లూరుకు చేరనున్న ఎస్‌పీఎఫ్ సైకిల్ యాత్ర

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ, శారీరక దారుఢ్యం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రారంభమైన ఎస్‌పీఎఫ్ సైకిల్ యాత్ర ఈనెల 3న నెల్లూరుకు చేరనున్నట్లు ఎస్‌పీఎఫ్ డీఎస్పీ బీవైఎం రెడ్డి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 27వ తేదీ నుంచి శ్రీకాకుళంలో ప్రారంభమైన ఈ ర్యాలీ జనవరి 7న అనంతపురంలో ముగుస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జనవరి 3న అల్లూరు రోడ్డు నుంచి ప్రారంభమై నెల్లూరు, గూడూరు మీదుగా నాయుడుపేట వరకు జరిగే ర్యాలీకి డీఎస్పీ ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో జిల్లా ఉన్నతాధికారులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, స్థానిక యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు.

జూదరుల అరెస్టు

అల్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన అల్లూరులో సోమవారం పోలీసులు జూద స్థావరాలపై దాడి నిర్వహించి పలువురు జూదరులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి రెండు వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. నార్తుఆములూరులో కోడిపందేలు ఆడు తున్న వారిపై దాడి చేశారు. ద్విచక్రవాహనాలు, నగదు, సెల్‌ఫోన్లు, కొంత నగదు స్వాధీనం చేసుకున్నారు. యస్.ఐ. వీరేంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూరిల్లు దగ్ధం

కావలి, న్యూస్‌టుడే: కావలి పట్టణం బాలకృష్ణారెడ్డినగర్‌లో పూరిల్లు దగ్ధమైన సంఘటన సోమవారం జరిగింది. జోసఫ్‌ఆంటోనికి చెందిన ఈపూరిల్లు విద్యుదాఘాతంతో అగ్నిప్రమాదా నికి గురైందని స్థానికులు తెలిపారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో రూ.లక్ష మేరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు.

కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు



సంబరాలు చేసుకుంటున్న బీద మస్తాన్‌రావు, తెదేపా నాయకులు

కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి కొత్త సంవత్సరం రాక కోసం చిన్నా పెద్దా అనే తేడాలేకుండా 12 గంటలు కాగానే బాణసంచా పేల్చి, కేక్‌లు కత్తిరించి, మ్యూజి క్‌కు నృత్యాలతో స్వాగతం పలికారు. యువత ద్విచక్ర వాహనాలపై కేరింతలు కొడుతూ పుర వీధుల్లో చక్కర్లుకొట్టారు. వంతెన కూడలిలో రెండో పట్టణ పోలీసులు, శ్రీపొట్టిశ్రీరాములు కూడలిలో ఒకటో పట్టణ పోలీసులు అవాంఛనీయ సంఘట నలు జరగకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు. యువత ద్విచక్రవాహనాలు వేగంగా నడపకుండా నియంత్రించారు. క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థన లతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమ వారం నూతన దుస్తులు ధరించి ఆపిల్, గ్రీటింగ్, పూలబొకేలు ఒకరికొకరు ఇచ్చుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సంస్థలు, కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కేక్‌లు కత్తిరించి సంబరాలు చేసుకున్నారు.

ఆలయాల్లో బారులు తీరిన భక్తులు

కావలి పట్టణం: నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకొని పూజలు చేశారు. శివాలయం, కలుగోళమ్మ, విష్ణాలయం తదితర ఆల యాల భక్తులు బారులు తీరారు. దేవతా మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, అభి షేకాలు, విశేషపూజలు నిర్వహించారు.

కిక్కిరిసిన బీద మస్తాన్‌రావు గృహం

పట్టణంలోని దక్షిణ జనతాపేటలో రాజ ధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యుడు బీద మస్తాన్‌రావుకు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజేసేందుకు నాయకులు, కార్యక ర్తలు పోటీపడ్డారు. ఉదయం తొమ్మిది గంట లకే నియోజకవర్గం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వచ్చారు. తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు అమరా వేదగిరిగుప్తా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, కౌన్సిలర్ల సమక్షంలో కేక్ కత్తిరించి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. వివిధ శాఖల అధికారులు బీద మస్తాన్‌రావుకు శుభా కాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్వగృహంలోనే

ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన నివా సంలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకు న్నారు. పట్టణం, నియోజకవర్గంలోని నలుమూలల నుంచి వైకాపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేని సన్మానాలతో ముంచెత్తారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరూ నష్టపోకుండా అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

భాజపా కార్యాలయంలో నూతనసంవత్సర వేడుకలు

కావలి పట్టణం : పట్టణంలోని అయిదు లాంతర్ల కూడలిలోని భాజపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో భాజపా నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో..

బిట్రగుంట : బోగోలు మండలంలో నూతన సంవ త్సర సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం అర్ధ రాత్రి 12 గంటల వరకు మేల్కొన్న యువత కొత్త సంవ త్సరానికి ఆహ్వానం పలుకుతూ కేరింతలు కొట్టారు. బోగోలు, విశ్వనాథరావుపేట, కప్పరాళ్లతిప్ప తదితర ప్రధాన ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరి గాయి. బిట్రగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో డాక్టర్ ఆనం దసాగర్ మిత్రబృందం ఏర్పాటు చేసిన షటిల్ బ్యాడ్మిం



కలుగోళమ్మ ఆలయంలో ప్రదక్షిణలు చేస్తున్న యువతులు

టన్ పోటీలను ఎస్ఐ నాగభూషణం ప్రారంభించారు. ఆనందోత్సాహాల మధ్య ముగిసిన క్రీడలు అనంతరం క్రీడాభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను చిన్నారి కట్ చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

బిలకూటక్షేత్రంలో కళకళ

బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట శ్రీప్రసన్న వెంకటే శ్వరస్వామి ఆలయంలో శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామికి చందనాలంకారం చేపట్టారు. అలివేలు మంగతాయా రును ముత్యాల చీరలో అలంకరించారు. ఉభయకర్తలు స్వామిని భక్తులు దర్శించుకునేందుకు అవకాశాలు ఏర్పాటు చేశారు.







కేక్‌కత్తిరించి సంబరాలు చేసుకుంటున్న ఎమ్మెల్యే, వైకాపా నాయకులు.. కందుకూరి సత్యనారాయణకు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న నాయకులు.. క్రీడాకారులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేస్తున్న చిన్నారి

నేడు జన్మభూమి గ్రామసభలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని ఏనుగులబావిలో ఎంపీడీవో శేషయ్య, ముంగమూరులో తహశీల్దార్ హరిబాబు ఆధ్వ ర్యంలో జన్మభూమి-మావూరు కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కావలి గ్రామీణం : మండలంలో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం తాళ్లపాలెం, మన్నంగిదిన్నెలో గ్రామసభలు నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిపాలనా ధికారి ముత్యాలరాజు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, బీద మస్తాన్‌రావు పాల్గొం టారన్నారు.

కావలి : పట్టణంలోని 1, 2, 3, 4 వార్డుల్లో మంగళవారం జన్మభూమి మావూరు కార్యక్రమం జరుగుతుందని పుర కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు సోమ వారం తెలిపారు. 1వ వార్డులో ఎంపీపీ పాఠశాల, 2వ వార్డులో గాయత్రీనగ ర్‌లోని మానికలవారివీధి, 3వ వార్డులో మాదవయ్య పాఠశాల, 4వ వార్డులో పుచ్చలపల్లివారివీధిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. టీం లీడర్‌లుగా కె.శేఖర్, కె.విజయలక్ష్మి, ఎస్.రాజశేఖర్, ఎస్.వి.ఎస్.సత్యనారాయణ వ్యవహరి స్తారన్నారు.

జన్మభూమి మావూరుపై సమావేశం



సమావేశంలో నిర్వహిస్తున్న అధికారులు

అల్లూరు : మండలంలో మంగళవారం నుంచి నిర్వహించనున్న జన్మ భూమి మావూరు కార్యక్రమంపై సమీక్షా సమావేశం సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధి కారి కనకదుర్గభవాని కార్యక్రమంలో నిర్వహించాల్సిన అంశాలతో పాటు సమ యాలు గురించి వివరించారు. అర్హులైన వారికి పింఛన్ల మంజూరులో తీసు కోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు రేషన్‌కార్డుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు జి.మంజుల, ప్రత్యేక అధి కారి కుళాయప్పరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

ఉలవపాళ్లలో ఘనంగా హనుమద్వ్రతం

ఉలవపాళ్ల(దగదర్తి),న్యూస్‌టుడే: ఉలవపాళ్లలోని దక్షిణాభిముఖ ఆంజ నేయ స్వామి ఆలయంలో శుక్రవారం హనుమద్వ్రతం ఘనంగా జరిగింది ఉదయం స్వామి వారికి అభిషేకం, విశేష పూజలు జరిగాయి. స్వామివారికి పూలంగి సేవ, సింధూర అర్చన, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరి గింది. అన్నదాన కార్యక్రమానికి కావలికి చెందిన కన్నెదారి వెంకటేశ్వర్లు, లక్ష్మి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. సాయంత్రం పల్లకి సేవ జరిగింది.

విద్యుదాఘాతంతో బేల్దారి మేస్త్రీ మృతి

బీకే అగ్రహారం (జలదంకి), న్యూస్‌టుడే : ఉపాధి నిమిత్తం బెల్దారి మేస్త్రీగా స్వగ్రామం నుంచి తమిళనాడుకు వెళ్లిన వ్యక్తి విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడ్డాడు. వివరాల ప్రకారం జలదంకి మండలం బీకే అగ్ర హారానికి చెందిన షేక్ హజరత్ (42) ఉపాధిని వెతుక్కుంటూ పొరుగు రాష్ట్రా నికి వెళ్లాడు. అక్కడ బెల్దారి మేస్త్రీగా పని చేస్తుండగా.. విద్యుదాఘాతానికి గురైన మృతి చెందాడు. అతని మృతదేహాన్ని సోమవారం స్వగ్రామమైన బీకే అగ్రహానికి తీసుకువచ్చారు. హజరత్ మృతదేహాన్ని చూసిన భార్య కరీమా, పిల్లలు బోరున రోదించారు.

ద్విచక్ర వాహనం బోల్తా : ఒకరికి తీవ్రగాయాలు

సీతారామపురం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనం బోల్తా పడటంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన సీతారామపురం మండలం పెద్దనాగం పల్లికి సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా పామూ రుకు చెందిన గుజ్జుల శ్రీనివాసులు సీతారామపురంలో ఓ శుభకార్యానికి హాజ రయ్యేందుకు ద్విచక్ర వాహనంపై పామూరు నుంచి సీతారామపురం వస్తుం డగా.. పెదనాగంపల్లి సమీపంలోని మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతన్ని 108 వాహనంలో ఉదయగిరికి తరలించారు. ఈఎంటీ వెంకటనారాయ ణరాజు ఆయనకు ప్రథమ చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు.


ఎన్జీవోల క్యాలెండర్ ఆవిష్కరణ

కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏపీ ఎన్జీవోల కావలి డివిజన్ శాఖ 2018 క్యాలెండర్‌ను ఆర్డీవో ఐ.భక్తవత్సలరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వివరాలతో క్యాలెండర్‌ను బాగా తీర్చిదిద్దారని అభినందించారు. కార్యక్ర మంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కావలి డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, సభ్యులు ఎస్.రాజు, ఉషారాణి, యు.లక్ష్మి, షాహుల్, శ్రీని వాస్, వీరయ్య, ఉమా శంకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ

కావలి పట్టణం : కావలి పట్టణంలో యాదవ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్(వైఈపీఏ) క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాచి మధుసూదనరావు, కావలి డివిజన్ బాధ్యులు రమణయ్య, ప్రసాద్, మాదవరావు, శ్రీనివాసులు, రమేష్, సమాధి వెంకటేశ్వర్లు, మహేంద్ర, సురేష్, చెన్నకేశవులు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో ఐ.భక్తవత్సలరెడ్డి



కావలి

వెంకటేశ్వర్ : హలో

లత : ఎంపీప

స్రవంతి : 2కంట్రీస్

ఇద్దరిపై హత్యాయత్నం

అల్లిమడుగుసంఘం(బిట్రగుంట) : మండలంలోని అల్లిమడుగు సంఘం గ్రామానికి చెందిన మల్లి రవిచంద్ర, సముద్రాల రఫీలపై అదే గ్రామానికి చెందిన మల్లి తేజ కత్తితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఎస్సై నాగభూషణం తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన జరగగా సోమవారం రాత్రి కేసు నమోదైనట్లు ఎస్‌ఐ తెలిపారు. నూతన సంవత్సర సంబరాలు తెల్లగుంట ప్రాంతంలో చేస్తుండగా వీరి మధ్య మాటామాట పెరిగి కత్తితో దాడి చేసుకొనే పరిస్థితికి వెళ్లింది. గాయపడ్డ మల్లి రవిచంద్ర, సముద్రాల రఫీని నెల్లూరులోని ఓ ఆసుపత్రికి స్థానికులు తరలించారు.

ప్రత్యేక ఆకర్షణగా అమ్మవారి ఉత్సవం

అల్లూరు,న్యూస్‌టుడే: మండల కేంద్రమైన అల్లూరులో పోలేరమ్మ అమ్మవారి ఉత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ ఉదయం ఆరు గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని అన్నారు. ఉదయం చద్ది కార్యక్రమం ఉంటుందన్నారు. అమ్మవారికి బంగారు చీర అలంకారం ఉంటుందని వివరించారు. దీంతో పాటు భక్తులను అలరించేందుకు ప్రముఖ సంగీత దర్శకులు వస్తారని చెప్పారు. సంప్రదాయాల ప్రకారం కలుగోళమ్మ, పోలేరమ్మ, గంగమ్మ అమ్మవార్ల ఉత్సవాలతో పాటు ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.


విద్యుత్తు వెలుగుల్లో అమ్మవారి ప్రతిరూపం

అందెల రవళి

'నాట్య మయూరి'గా యశశ్రీవీణ ● రవీంద్రభారతిలో అవార్డు అందజేత

అ బాలికకు పదిహేనేళ్లు కూడా లేవు. కానీ నాట్యంలో అంతర్జాతీయ స్థాయి ఖ్యాతిని తెచ్చుకుంది. చిన్ననాటి నుంచే సంప్రదాయ నృత్యమైన కూచిపూడితో పాటు జానపద నృత్యంలో శిక్షణ తీసుకుంది. పోటీలకు వెళ్లి ప్రతిభ చూపుతోంది. ఎంతోమంది ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. అలాగే అవార్డులు కూడా కొల్లగొడుతోంది. తల్లిదండ్రులతో పాటు పుట్టిన గడ్డకు పేరు తెచ్చింది. ఆ బాలికే కావలి పట్టణానికి యశశ్రీవీణ.


యశశ్రీవీణ నాట్య ప్రదర్శన

న్యూస్‌టుడే, కావలి

పట్టణంలోని ఉత్తర జనతాపేటలో రామాలయం వీదికి చెందిన అళహరి శ్రీనివాసకుమార్, లక్ష్మీత్రివేణిల కుమార్తె యశశ్రీవీణ నాట్యంలో మరో మైలురాయి సాధించింది. 2013 నుంచి తన నాట్యప్రస్థానంలో అనేక ప్రదర్శనల్లో అందరి మన్ననలు పొందిన ఆమె హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శ్రీలహరి క్లాసికల్ అకాడమీ వారు ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి నాట్య పోటీల్లో సత్తా చాటింది. నాట్యమయూరి అవార్డును సొంతం చేసుకుని మరో మారు కావలి కీర్తిని చాటింది. దీంతో పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు.


అవార్డు షీల్డును అందుకుంటున్న యశశ్రీవీణ

నాట్యకళలో శృంగారం, వైరాగ్యం, కరుణ, రౌద్ర, వీర, భయానకం, బీభత్సం, అద్భుతం, శాంతి వంటి నవరసాల తన నాట్యంలో పండించగలిగేలా ప్రావీణ్యం సంపాదించుకుంది. వీటన్నింటినీ చక్కగా తన నాట్యంలో ప్రదర్శిస్తోంది. అబ్బురపరిచే నాట్య విన్యాసాలు, పల్లె పాటలైన జానపదం, నాగిని నృత్యం ఇలా ఎన్నో నృత్య భంగిమలతో ఆహుతలను కట్టి పడేస్తోంది. ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న యశశ్రీవీణ చదువుల్లోనూ ఏమాత్రం వెనక్కు తగ్గడంలేదు. నిద్రలేవగానే చదువుపై దృష్టి సారించడం, పాఠశాలకు వెళ్లడం, సాయంత్రం రావడం కొంత సమయం నృత్యంలో సాధనకు ప్రణాళికాబద్ధంగా శ్రమిస్తోంది. ఎంతో క్రమశిక్షణతో చదువుతోపాటు నృత్యంలో ఏమాత్రం తగ్గకుండా నిరంతరం సాధన చేస్తోంది. నృత్యంతోపాటు చిత్రలేఖనంలోనూ ప్రావీణ్యం చూపుతోంది. ఈ బాలికకు నానమ్మ రామమ్మ, తాతయ్య జయకృష్ణ, తల్లిదండ్రులు ప్రోత్సాహమిస్తున్నారు. నాట్యగురువులు వేదాంతం సత్య నరసింహ శాస్త్రి, జాహ్నవి వద్ద ఎన్నో మెలకువలు నేర్చుకుంటూ నాట్య కళలో తిరుగులేని విధంగా ఎక్కడకు వెళ్లినా జైత్రయాత్ర కొనసాగిస్తోంది.



నాట్యమయూరి అవార్డు ప్రశంసాపత్రం

2013 నుంచి ఇచ్చిన ప్రదర్శనలు.. వచ్చిన బహుమతులు

- 2013లో ఎనిమిదేళ్ల వయసులో హైదరాబాద్‌లో జరిగిన 18వ బాలల చిత్రోత్సవం, తిరుపతిలోని ఎస్వీయూ మిరాకిల్ అవార్డు వేడుకల్లో ప్రదర్శన ఇచ్చి ప్రముఖుల ప్రశంసలు అందుకుంది.
- 2014లో కాణిపాకం, నెల్లూరులో ప్రదర్శలు ఇచ్చి బహుమతులు అందుకుంది
- 2015లో గోదావరి పుష్కరాలు, దూరదర్శన్‌లో, ఏలూరు, కావలి విశ్వోదయ, నెల్లూరు ఏసీ మైదానంలో ప్రదర్శనలతో ప్రత్యేకంగా ఆకట్టుకుంది.
- 2016లో శ్రీకాళహస్తి, తిరుపతిలోని రాయలసీమ రంగస్థలి వారు నిర్వహించిన పోటీల్లో, సూళ్లూరుపేట పక్షుల పండగ వేడుకలు,, కర్ణాటకలోని కోలార్ లో జరిగిన సంక్రాంతి సంబరాలు, మలేషియాలో ఇచ్చిన ప్రదర్శనతో అవార్డు దక్కించుకుంది.
- 2017లో తమిళనాడులోని చెన్నైలో నటరాజ ఆలయం, ఒంగోలు, నెల్లూరు, బిట్రగుంట, కావలి తదితర పట్టణాల్లోని ఆలయాల్లో జరిగిన బ్రహ్మోత్సవాల్లో ప్రదర్శనలు.
- తాజాగా హైదారాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రదర్శన ఇచ్చి నాట్యమయూరి అవార్డు అందుకుంది.

వైద్యురాలిని కావాలన్నదే లక్ష్యం : యశశ్రీవీణ

బాగా చదువుకొని వైద్యురాలిని కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. అందుకోసం బాగా చదువుతున్నాను. అయినా నాట్యాన్ని వదిలిపెట్టాను. ఏ స్థాయికి వెళ్లినా నాట్య కళకు ప్రాధాన్యం ఇస్తాను.

రైల్వే కార్మిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలి


నినాదాలు చేస్తున్న ఏఐఆర్‌ఎఫ్ అనుబంధ సంస్థల నేతలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: ఆలిండియా రైల్వే మెన్ ఫెడరేషన్ పిలుపు మేరకు బిట్రగుంట రైల్వే స్టేషన్ క్రూ లాబీ వద్ద సోమవారం ఏఐఆర్‌ఎఫ్ అనుబంధ సంస్థలు ఓపెన్ లైన్, రన్నింగ్ బ్రాంచ్ కార్మిక సంఘాల నేతలు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి సుబ్బారావు, ఛైర్మన్ గోవిందరాజు, వైస్‌ఛైర్మన్ నవీన్‌కుమార్, రన్నింగ్ బ్రాంచ్ ఛైర్మన్ సువర్ణరాజు, వైస్ ఛైర్మన్ బాబు, సహాయ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ 1980 ఆర్‌ఏసీ ప్రకారం కిలోమీటరు అలవెన్సులు, మిగిలిన రన్నింగ్ అలవెన్సులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 1-1-2016 నుంచి పే రివిజన్ రన్నింగ్ అలవెన్సులు అమలు చేయాలన్నారు.

జేవీవీ మహాసభలను విజయవంతం చేయండి


గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న పుర అధ్యక్షురాలు అలేఖ్య, తదితరులు

కావలి గ్రామీణం,న్యూస్‌టుడే : జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెల్లూరులో జరుగుతాయని వీటిని విజయవంతం చేయాలని జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్‌జే వర్మ పేర్కొన్నారు. సోమవారం ఈసభల గోడపత్రికలను పురఅధ్యక్షురాలు అలేఖ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం సైన్సు, ప్రగతి కోసం సైన్సు అనే నినాదంతో పనిచేస్తూ ప్రజల్లో మార్పు కోసం జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. అనంతరం ఆమెకు జేవీవీ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా మొక్కలను బహుమతిగా అందించారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సుబ్బయ్య, నాయకులు పాల్గొన్నారు.

పరుగుతో ఆరోగ్యం


పరుగును ప్రారంభిస్తున్న స్థానిక పెద్దలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: పట్టణాలకే పరిమితమైన ఐక్యత పరుగు పల్లెలకు కూడా చేరాలనే లక్ష్యంతో ఐక్యత పరుగును బోగోలులో ఏర్పాటు చేసినట్లు స్థానిక డాక్టర్లు చంద్రశేఖర్, ఆనందసాగర్ పేర్కొన్నారు. సోమవారం నూతన సంవత్సం సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ బోగోలులో ఏర్పాటు చేసిన 2కె రన్‌ను స్థానిక పెద్దలు, ఎంఈవో జయంత్ బాబు ప్రారంభించారు. బోగోలు నడిబొడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అక్కడి నుంచి విశ్వనాథరావుపేట పంచాయతీ మీదుగా కప్పరాళ్లతిప్ప వరకు ఐక్యత పరుగు కొనసాగించారు. ఆరోగ్యం..ఆనందం ఐక్యత పరుగులో ఉందని యువత నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు మెతుకు రాజేశ్వరి, జయరాజ్, నూరుద్దీన్, పత్రి అంకులయ్య, యువనేతలు కుందుర్తి శీను, బొట్టు శీను, బోగోలు ఉపసర్పంచి డి.అంజయ్య, బత్తుల రవిచంద్ర, సుబ్బరాయుడు, రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు శ్యాంసుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సాయం

విశ్వనాథరావుపేట, ముంగమూరు తోటలు(బిట్రగుంట), న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని విశ్వనాథరావుపేట, ముంగమూరుతోటలులో ఉన్న కుష్టు, ఎయిడ్స్ ఆదరణ కేంద్రాల్లో రోగులకు సోమవారం దాతలు సహాయం అందించారు. విశ్వనాథరావుపేట వద్ద ఉన్న కుష్టురోగుల కాలనీలో ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ దానియేలు, సౌభాగ్య ప్రకాష్ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు అనిల్ జోషి, విజయ్‌ప్రకాష్ రోగులకు బకెట్లు, మగ్గులు అందించారు. దుస్తులు కూడా రోగులకు అందించినట్లు నిర్వహకులు అనిల్‌జోషి పేర్కొన్నారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ చల్లా జయరాజ్, విల్సన్ మేరి, లావణ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు. భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడ ఆదరణ కేంద్రంలో కేక్ కట్ చేసి రోగులకు పంచారు. ధైర్యంగా ఉత్సాహంగా గడపాలని తన వంతు సాయంగా కూడా నిలబడతానని భరోసా ఇచ్చారు. కావలి పట్టణానికి చెందిన చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అధినేత ఎంసీ పాల్ రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ సురేష్ ఆదరణ కేంద్రంలోని రోగులకు స్వీట్లు పంచారు.


ఆదరణ కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడు


విజేతలతో ప్రిన్సిపల్ సుజాత

సత్తా చాటిన గురుకుల పాఠశాల బాలికలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని దగదర్తి మండల కేంద్రంలో జరిగిన 96వ గ్రిగ్స్ మెమోరియల్ పోటీల్లో బోగోలుకు చెందిన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇటీవల జరిగిన పోటీల్లో మేటిగా నిలిచిన విద్యార్థులను సోమవారం ప్రిన్సిపల్ సుజాత అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ దగదర్తిలో జరిగిన గ్రిగ్స్‌లో తమ విద్యార్థులు షాట్‌పుట్ పరుగు, హైజంప్, త్రోబాల్, వాలీబాల్ పోటీల్లో సత్తా చాటారన్నారు. ఈ ఏడాది స్కూల్ గేమ్స్ ఎంపికలో అండర్ 17 విభాగం ఖోఖోలో శిల్ప, అండర్ 11 రెజ్లింగ్‌లో పి.సహరి జట్లకు ప్రాతినిధ్యం వహించారన్నారు. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు ప్రకాశం జిల్లా పెద్దపవనిలో జరిగిన జోనల్ స్థాయి ఆటల పోటీల్లో జూనియర్ విభాగం క్యారమ్స్‌లో ప్రథమ స్థానం సాధించారన్నారు. అక్టోబర్ 27, 28 తేదీల్లో గుంటూరు జిల్లా బాపట్లలో జరిగిన జోనల్ స్థాయి తరంగ్ పోటీల్లో తమ విద్యార్థులు జానపద నృత్యం, స్కిట్‌లలో ద్వితీయ స్థానం సాధించారని వివరించారు.

రంగనాథుని దర్శించిన ఉపరాష్ట్రపతి సతీమణి


రంగనాథస్వామి సన్నిధిలో ఉపరాష్ట్రపతి సతీమణి

సాంస్కృతికం, న్యూస్‌టుడే: రంగనాయకులపేటలోని శ్రీ రంగనాథస్వామి దేవస్థానాన్ని, మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానాన్ని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సతీమణి ఉషమ్మ సోమవారం రాత్రి సందర్శించారు. ఆయా దేవస్థానాలలో ఆలయ మర్యాదలతో ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. రంగనాథస్వామి దేవస్థానంలో వైకుంఠ ద్వారంలో దర్శించుకున్నారు. అనంతరం గర్భాలయంలో స్వామివారిని దర్శించి ప్రత్యేకంగా పూజలు జరిపించారు. మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరుగుతున్న ధనుర్మాస వేడుకలను పురస్కరించుకొని జరిగిన గోదాదేవి ఊంజల్‌సేవలో పాల్గొన్నారు. దేవస్థానంలో వేణుగోపాలునికి ప్రత్యేక పూజలు జరిపించారు. రంగనాథస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ మంచికంటి సుధాకరరావు, ఈవో జనార్దనరెడ్డి, మూలాపేట శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం ధర్మకర్తలు, మేనేజర్ కృష్ణ పర్యవేక్షణలో దర్శన ఏర్పాట్లు జరిగాయి.

❖ మూలాపేటలోని శ్రీ మూలస్థానేశ్వరస్వామి దేవస్థానాన్ని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సతీమణి ఉషమ్మ సోమవారం రాత్రి సందర్శించారు. దేవస్థానంలో మూలస్థానేశ్వరుని, భువనేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


మూలాపేట శివాలయంలో స్వామివారికి వెండినంది వాహన ఉత్సవం

ఆలయాల్లో నూతన సంవత్సర సందడి

దర్శనాలకు బారులుతీరిన భక్తులు

సాంస్కృతికం: నగరంలోని దేవస్థానాలలో నూతన సంవత్సర సందడి నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు దర్శనాలకు బారులుతీరారు. దేవాదాయశాఖ ఆదేశాల మేరకు ప్రముఖ దేవస్థానాలతో పాటు అన్ని ఆలయాల్లో ప్రత్యేకమైన అలంకరణలు, పూజలకు స్వస్తిపలికినా భక్తులు మాత్రం దేవస్థానాల సందర్శనకు ప్రాధాన్యతనివ్వడం విశేషం. దర్గామిట్టలోని శ్రీరాజరాజేశ్వరి దేవస్థానం, చిన్నపిల్లలపార్కు సమీపంలోని సాయిసదన్, బాలాజీనగర్‌లోని సాయిదర్బార్ అద్దాల సాయిబాబా మందిరం, రంగనాయకులపేటలోని శ్రీరంగనాథస్వామి దేవస్థానం, వేదాయపాళెంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం, మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం, భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వరస్వామి దేవస్థానం, శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం, ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని శ్రీకాశీవిశ్వనాథ, కోదండరామ స్వామి దేవస్థానం, మాగుంట లేఅవుట్‌లోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం, పప్పులవీధిలోని సిద్ధి విఘ్నేశ్వరాలయం, ట్రంకురోడ్డులోని జ్యోతివినాయక స్వామి దేవస్థానాలను అధిక సంఖ్యలో భక్తులు సందర్శించారు. ఆయా ఆలయాల ప్రాంగణాలు, పరిసరాలలోని రోడ్లు భక్తులతో కిటకిటలాడాయి.


మూలాపేటలో మూలస్థానేశ్వర ఆలయంలో..


చిల్డ్రన్స్ పార్క్ వద్ద దైవ దర్శనం చేసుకొంటున్న భక్తులు

వైకుంఠ ద్వారంలో రంగని వైభవం

సాంస్కృతికం, న్యూస్‌టుడే: వైకుంఠ ద్వారంలో రంగని వైభవాన్ని తిలకించి భక్తులు తరించారు. రంగనాయకులపేటలోని శ్రీరంగనాథస్వామి దేవస్థానంలో జరుగుతున్న రాపత్తు వేడుకల్లో సోమవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథుడు వైకుంఠ ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హాజరైన భక్తుల నడుమ స్వామివారు ఉత్సవంలో ఊరేగారు. దేవస్థానం ప్రధానార్చకులు కిడాంబి జగన్నాథాచార్యులు పర్యవేక్షణలో ఉత్సవం జరిగింది. ఈ వేడుకలకు వంటేరు దామోదరం, రేవతి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈవో జనార్దనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మన్ మంచికంటి సుధాకరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ధర్మకర్తలు రంగాచారి వెంకటేష్, కొరసర్తి జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.


శోభయమానంగా ఉన్న దేవస్థానంలో భక్తుల సందడి

పేద కోటీశ్వరుడు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే

బుచ్చిరెడ్డిపాళెంలోని శాంతినగర్‌కు చెందిన ఆవుల వెంకటేశ్వర్లు మోసాలే అంజెండాగా జీవితాన్ని సాగిస్తున్నారు. ఇతని స్వగ్రామం ఒంగోలు. సుమారు 15 ఏళ్ల క్రితం బుచ్చిరెడ్డిపాళెం గ్రామానికి బతుకుదెరువుకు వలస వచ్చారు. అప్పట్లో అతను నిరుపేద. స్థానికంగా చిన్న పూరింట్లో ఉండేవారు. పాతబీరువాలకు పెయింట్ వేసేవారు. ఇంట్లో పూటగడవకపోతే కొద్ది మంది బియ్యం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి.

పరిచయం ఎలాగంటే

పేదరికం చూసిన ఇతను కోటీశ్వరుడు కావాలని కలలు కన్నారు. అందుకు మోసాలను చేయడమే ప్రవృత్తిగా ఎంచుకున్నారు. అందుకోసం బ్యాంకు అధికారులతో పరిచయం పెంచుకున్నారు . బ్యాంకుల్లో ప్రైవేట్ ఉద్యోగిగా చేరారు. ఇతనికి బ్యాంక్ ఆఫ్ బరోడా బిజినెస్ కరస్పాండెంట్‌గా గుర్తింపు కూడా ఇచ్చినట్లు సమాచారం. స్థానికంగా పలువురితో పరిచయాలు పెట్టుకొని బ్యాంకు రుణాలు ఇప్పించి వారి నుంచి కమీషన్లు తీసుకునేవారు. దీన్నే మోసానికి పునాదిగా వేసుకున్నారు.



బుచ్చి పోలీస్‌స్టేషన్ ముందు బాధితుల ఆందోళన (పాతచిత్రం)

రూ.80 లక్షల మోసం

బుచ్చిరెడ్డిపాళెంలోని శాంతినగర్, రాఘవరెడ్డి కాలనీలతో పాటు ఇస్కపాళెం, శాంతినగర్‌లోని సుమారు 100 మందిని నమ్మించారు. ముద్ర రుణాలు ఇప్పిస్తానని ఆధార్, రేషన్ కార్డులు, ఫొటోలు తీసుకున్నారు.

మోసం బయటపడింది ఇలా

2015 సెప్టెంబరు నుంచి 2016 మార్చి వరకు మోసాలకు పాల్పడ్డారు. బ్యాంకులో అధికారులు మారిపోయారు. కొత్త వారు వచ్చారు. మొండిబకాయిల పేర్లను పరిశీలించి వసూలుకు చర్యలు తీసుకున్నారు. 2016 జులైలో వచ్చిన మేనేజర్ రమణారెడ్డి మండలంలోని పలువురికి రుణాల బకాయిలు చెల్లించాలని నోటీసులు పంపడంతో మోసపోయినట్లు బాధితులు తెలుసుకున్నారు. అసలు రుణాలే తీసుకోని తమకు నోటీసులు రావడమేమిటని పేదలు కంగుతిన్నారు. బ్యాంకు, పోలీస్‌స్టేషన్‌ల ముందు ఆందోళనలు చేశారు. సమస్యను ఎస్పీ రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయించారు. దీంతో వెంకటేశ్వర్లు చేసిన మోసం వెలుగులోకి వచ్చింది.



వెంకటేశ్వర్లుకు సంబంధించిన భవనం

భారీగా ఆస్తులు

మొదటి భార్య చనిపోవడంతో వెంకటేశ్వర్లు రెండో వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం కుమ్మరి వీధిలో నివాసం ఉంటున్నారు. మోసం చేసి సంపాదించిన డబ్బుతో రెండు భవనాలు నిర్మించారు. వీటి ఖరీదు సుమారు కోటిరూపాయలు. కారు, నాలుగు మోటారు సైకిళ్లు ఉన్నాయి. ఇవి కాకుండా కృష్ణపట్నం పోర్టు వద్ద కోట్లాది రూపాయల విలువ చేసే ప్లాట్లు, ఒంగోలులో ఆస్తులు కూడగట్టినట్లు సమాచారం.

బ్యాంకు అధికారులతో లాలూచీ

నెల్లూరులోని ఆదిత్యనగర్‌లో ఉన్న సిండికేటు బ్యాంకు మేనేజర్ సాయిప్రభాకర్, అసిస్టెంట్ మేనేజర్లు మునీర్, శంకరావులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. తన వద్ద ఉన్న జరాక్స్ మిషన్‌తో అడ్రసులు మార్చి నకిలీ ఆధార్ కార్డులు సృష్టించారు. సుమారు 90కి పైగా రుణాల దరఖాస్తులను తన చేతి రాతతో రాసి ఇచ్చారు. కీలకమైన బ్యాంకు అధికారులే అతనికి సాయం చేయడంతో రూ.50 లక్షలు మోసానికి పాల్పడ్డారు. బ్యాంకు అధికారులు సాయం చేసినందుకు వారికి రూ.10 లక్షలు ఇచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. గతంలో కుదువపెట్టిన ఇంటినిఅదే బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.30 లక్షలు తీసుకున్నారు. ఇలా రూ.80లక్షల మోసానికి పాల్పడ్డారు. అయితే రెండు కోట్లకు పైగా మోసానికి పాల్పడినట్లు సమాచారం.

కటకటాల్లో నిందితుడు

ఏడుగురిపై కేసు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే : ముద్ర కేసులో ప్రధాన నిందితుడైన ఆవుల వెంకటేశ్వర్లును అరెస్టు చేసినట్లు బుచ్చిరెడ్డిపాళెం ఇన్‌ఛార్జ్ సీఐ ఐ.వెంకటేశ్వర్లురెడ్డి వెల్లడించారు. సోమవారం బుచ్చిలోని తన కార్యాలయంలో బుచ్చి, సంగం ఎస్సైలు నాగశివారరెడ్డి, వేణుతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఆఫ్ బరోడాలో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేసే సమయంలో నెల్లూరులోని ఆదిత్యనగర్‌లోని సిండికేట్ బ్యాంకు మేనేజర్ సాయిప్రభాకర్, అసిస్టెంట్ మేనేజర్లు మునీర్, శంకరావు పరిచయమయ్యారన్నారు. వీరందరు కుమ్మక్కై బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతానికి చెందిన సుమారు 100 మందికి ముద్ర రుణాలు ఇప్పిస్తామని మోసం చేశారని వివరించారు. మొత్తం రూ.80లక్షలు మోసం చేసినట్లు చెప్పారు. వీరితో పాటు ఈ కేసులో కొటేషన్లు ఇచ్చిన ముగ్గురు వ్యాపారులపై కేసు నమోదు చేశామన్నారు. ఏడుగురిపై కేసు నమోదు చేశామన్నారు. బ్యాంకు అధికారులు ఇతనికి సహకరించినందుకు వారికి రూ.10 లక్షలు నిందితుడు ఇచ్చినట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. ఇప్పటికే బ్యాంకు అధికారులు ముగ్గురిని ఆ బ్యాంకు ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఆదివారం రాత్రి వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద వెంకటేశ్వర్లును అరెస్టు చేశామన్నారు. జిల్లా ఎస్పీ ఈ కేసుపై ప్రత్యేక దృష్టి సారించి ఓఎస్‌డీ విఠలేశ్వరరావు, రూరల్ డీఎస్పీ రాఘవరెడ్డి, సంగం, బుచ్చి ఎస్‌ఐలను బృందంగా నియమించారన్నారు. బాధితులు ఎవరైనా ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.



పోలీసులు అరెస్టు చేసిన ఆవుల వెంకటేశ్వర్లు

చుట్టం చూపు పనులు

(మొదటిపేజీ తరువాయి) రెండేళ్లలో పూర్తి కావాల్సి ఉంది. గుత్తేదారు అప్పుడప్పుడూ పనులు చేస్తూ మధ్యలో నిలిపేస్తూ వచ్చారు. దీంతో పనులన్నీ అసంపూర్తిగా ఉన్నాయి.

- జలవనరుల శాఖ అధికారులు మాత్రం పనులకు సంబంధించి బిల్లులను చెల్లిస్తూ వస్తున్నారు. ఇప్పటికీ కట్ట బలోపేతం కాకపోవటం గమనార్హం.

మూడు ప్యాకేజీల్లో..

- గ్రౌటింగ్ పనులను మొత్తం మూడు ప్యాకేజీలుగా విభజించి అప్పగించారు. మొదటి ప్యాకేజీలో రూ.5 కోట్లు, రెండో ప్యాకేజీ రూ.8 కోట్లు, మూడో ప్యాకేజీ రూ.5 కోట్ల మొత్తాన్ని పనులు నిర్వహించటానికి వీలుగా కేటాయించారు.
- మొత్తం గ్రౌటింగ్ పనుల కోసం రూ.18 కోట్లను జలవనరుల శాఖ కేటాయించింది.
- ఈమేరకు గుత్తేదారు నిర్దేశిత వ్యవధిలోపనులను పూర్తి చేయాల్సి ఉంది. ఎక్కడా భూసేకరణ సమస్య లేదు.
- నిర్దేశిత వ్యవధిలో పనులను నిర్వహించాల్సి ఉంది. కానీ, గుత్తేదారుడు పనుల నిర్వహణలో జాప్యం చోటు చేసుకుంది.
- భూసేకరణ సమస్య లేకపోవటంతో ఎక్కడా ఇబ్బంది పడాల్సిన పనిలేదు. గుత్తేదారునికి మాత్రం అధికారులు గడువులు ఇస్తూ వస్తున్నారు.
- ఇప్పటికే రెండు సార్లు గడువులు పెంచారు. అయినా పనులు పూర్తి కాలేదు. గుత్తేదారు గ్రౌటింగ్ నిర్వహించే యంత్రాలను వదలిపెట్టి వెళ్లారు.
- ఇటీవల మళ్లీ వచ్చి పనులను మొదలుపెట్టారు. యంత్రాలు మొత్తం ఏళ్లుగా అక్కడే పడిఉన్నాయి. పనులు పూర్తి కావు.

పీఆర్ఈ కోసం పట్టు

పనులు నిర్వహించటంలో జాప్యం చేసిన గుత్తేదారుడు మళ్లీ (ప్రాజెక్టు రివైజ్డ్ ఎస్టిమేషన్) పనుల అంచనాలను మళ్లీ వేయించాలని డిమాండ్ చేయటం గమనార్హం.

- పాత ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం పనులను గుత్తేదారు నిర్వహించాల్సి ఉంది. పనుల్లో జాప్యంతో పనులన్నీ నిలిచిపోయాయి.
- గుత్తేదారు అప్పటి ధరల ప్రకారం బిల్లులను చెల్లించాల్సి ఉంది. పాత ధరల ప్రకారం బిల్లులు చెల్లిస్తే గిట్టుబాటు కాదని.. కొత్త ధరలను ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తీసుకురావటం గమనార్హం. దీంతో పనులు నిలిపేసి వెళ్లిపోతున్నారు.

పనులు జరుగుతున్నాయి: ఈఈ

గ్రౌటింగ్ పనులను గుత్తేదారు పూర్తి చేయాల్సి ఉందని కార్యనిర్వాహక ఇంజినీరు సురేష్ తెలిపారు. ఆయన 'ఈనాడు'తో మాట్లాడుతూ మూడు ప్యాకేజీల్లో పనులను గుత్తేదారునికి అప్పగించినట్లు చెప్పారు. కట్టకు లీకేజీలు లేకుండా చేయటం కోసం గుత్తేదారు నిదానంగా పనులను నిర్వహిస్తున్నారన్నారు. పనులుకొనసాగుతున్నాయన్నారు.

జై జన్మభూమి!

(మొదటిపేజీ తరువాయి) వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి కూడా అధికారులతో జిల్లాపరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మూడు, నాలుగు రోజులుగా జిల్లా అధికార యంత్రాంగం అంతా ఏర్పాట్లలో పూర్తిగా నిమగ్నమయ్యారు.

5వ విడతలో ప్రత్యేకత ఇదీ..

ఈసారి నిర్వహించే 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ఓ ప్రత్యేకత ఉంది. గతంలో మాదిరిగా కాకుండా పదిరోజులపాటు వరుసగా అధికారులు గ్రామాల్లో మకాం వేయనున్నారు. ఇప్పటికే పల్లెనిద్రలో భాగంగా మండలాలకు ప్రత్యేకాధికారులుగా జిల్లాస్థాయి అధికారుల్ని నియమించారు. వారినే ఈ జన్మభూమి సభలకూ కొనసాగిస్తున్నారు. ప్రత్యేకాధికారులకు పది రోజుల షెడ్యూల్‌తో కూడిన విధి విధానాలను ప్రభుత్వం నిర్దేశించింది. పది రోజుల సభల తర్వాత గ్రామ స్థాయిలో మౌలికమైన మార్పు కన్పించాలని జిల్లా కలెక్టరు ముత్యాలరాజు ఆదేశించారు.

కొత్త రేషన్‌కార్డులు 13,611

జిల్లాకు ప్రభుత్వం కొత్తగా 13,611 రేషన్‌కార్డులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు పేర్కొన్నారు. మంగళవారం ప్రారంభం కానున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో వాటిని లబ్ధిదారులకు అందజేయనున్నామన్నారు. అర్హత కలిగిన వారందరికీ జన్మభూమి సదస్సులో తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జన్మభూమి కార్యక్రమ నోడల్ అధికారి ఒక్కో మండలానికి 100 రేషన్‌కార్డులు చొప్పున ఇచ్చే అధికారం ప్రభుత్వం కల్పించింది. రేషన్‌కార్డుల కోసం గ్రామ సభల్లో ఇచ్చే ప్రత్యేక దరఖాస్తును ఆప్‌లోడ్ చేసి వారికీ కార్డులు అందజేయడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు.

కయ్యలో వ్యర్థపు రొయ్య

(మొదటిపేజీ తరువాయి) పట్టాభూమి కలిగి ఉండాలి. ● ఈ పొలం వరి పొలానికి, నివాసగృహాలకు 100 మీటర్ల దూరంలో ఉండాలి. కోస్టల్ ఆక్వా ఆథారిటీ, చెన్నై వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ● ఆక్వా సాగు చేస్తున్న సంబంధిత రైతు రొయ్యలగుంతలకు పక్కనే వేరుగా గుంతల నుంచి వచ్చే వ్యర్థనీరు వెళ్లే మురుగుకాలువ ఏర్పాటు చేసుకోవాలి.



వాకాడు : దుర్గవరం వద్ద బ్యారేజీ కాలువలోకి రొయ్యల గుంతల నుంచి వ్యర్థాలు వెళ్లేందుకు అమర్చినపైపు

- **చిట్టమూరు మండలం ఆరూరు రెవెన్యూ పరిధిలో రెండు వేల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. ఆ రొయ్యలసాగు నుంచి వచ్చే వ్యర్థనీరంతా బురదగాలి కొత్తపాలెం చెక్‌డ్యామ్‌లోకి వెళ్లి నిల్వ చేరుతున్నాయి. వరి రైతుల పొలాలకు ముప్పు వాటిల్లుతోంది. రెండేళ్లుగా బురదగాలి కొత్తపాలెం వరి రైతులు ఉన్నతాధికారులకు అయితే ఫిర్యాదులు చేస్తున్నారు. సమస్య మాత్రం నేటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు సైతం ఆక్వా రైతులకు మద్దతు తెలియజేస్తున్నారన్నది ఆ పంచాయతీ వాసుల ఆరోపణ.**
- **వాకాడు మండలంలోని కల్లూరు, ముట్టెంబాక, తూపిలిపాలెం, అందలమాల, కొండూరు, తదితర గ్రామాల్లో ఇళ్లకు పక్కనే రొయ్యలగుంతలను ఏర్పాటు చేయడంతో అక్కడి కాలనీలవాసులు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లినా పరిష్కారం ఉండడంలేదని బాధిత కుటుంబాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

నిబంధనలు పాటించకపోతే గుంతలు సీజ్ చేస్తాం

సాల్మన్‌రాజు, మత్స్యశాఖ, సంచాలకుడు

జిల్లాలో నిబంధనలు ప్రతి ఆక్వా రైతు తప్పక పాటించాలి. పాటించని రైతులపై చర్యలు తీసుకొంటాం. రొయ్యల గుంతల పక్కనే ప్రత్యేకంగా మురుగు కాలువను ఏర్పాటు చేసుకోవాలి. క్షేత్రస్థాయి అధికారులచే తనిఖీ చేయించి మురుగు కాలువలు, అనుమతులు లేని ఆక్వాసాగుపై చర్యలు చేపడతాం. జిల్లాలో ఇబ్బందులు పడుతున్న వారు ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వెంటనే చర్యలకు సిద్ధమవుతాం.

పండిట్ నెహ్రూ రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక గణిత, పర్యావరణ ప్రదర్శన ఈ నెల మూడు నుంచి అయిదో తేదీ వరకు జిల్లా కేంద్రమయిన నెల్లూరు నగరంలో జరుగుతుంది. రాష్ట్రం మొత్తం 468 మంది విద్యార్థులు, 234 ప్రదర్శనలను ఇందులో ప్రదర్శించనున్నారు. సుస్థిరాభివృద్ధికి నూతన ఆవిష్కరణ అనే ప్రధానాంశానికి అనుబంధంగా ఆరు ఉప అంశాలకు చెందిన నమూనాలు ఇందులో విద్యార్థులు ప్రదర్శించనున్నారు. వీటితో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా బోధనాభ్యాస ఉపకరణాలతో నమూనాలను ఇందులో ప్రదర్శించడం విశేషం.



జిల్లాలో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

సృజనకు పదును!

న్యూస్‌టుడే, సంగం

శాస్త్రీయ దృక్పథం, పరిజ్ఞానం లోపించిన సమాజంలో జాతి, మత, విద్వేషాలు, మూఢనమ్మకాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో పాటు శారీరక, మానసిక, ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. వీటన్నింటితో పాటు వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడం, ఎల్‌నినో ప్రభావం విస్తరిస్తుండడం, వర్షాభావం తదితర పర్యావరణ సమస్యలు పెరుగుతున్నాయి. విజ్ఞానం పెంపొందితేనే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.



దక్షిణ భారతదేశ స్థాయిలో పురస్కారం పొందిన విద్యార్థి

బాలలే ఇందులో కీలకం : బాలల ద్వారానే విజ్ఞానం పెంపొందాలని దేశవ్యాప్తంగా మేధావులు, నిపుణులు గుర్తించారు. బాలల్లో సహజసిద్ధంగా అభ్యసన సామర్థ్యాలు ఎక్కువగా ఉంటాయి. అభ్యసనంపై వీరికి ఉత్సాహం ఉంటుంది.

పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు : బాలలకు ప్రయోగాత్మక విద్యాబోధనతోనే వారిలో సహజమైన కుతూహలం, సృజనాత్మకతలు మెరుగుపడతాయి. విజ్ఞానశాస్త్రంలోని సృజనాత్మకత, ఆవిష్కరణల సామర్థ్యాలు మెరుగుపడతాయి. క్రమబద్ధమైన ప్రయోగాలు చేయడంతో జ్ఞానాత్మక, మానసిక, చలనాత్మక నైపుణ్యాలు పెరుగుతాయి. ఇందులో భాగంగా విజ్ఞాన శాస్త్రం, గణిత శాస్త్రం, పర్యావరణ అంశాలపై వైజ్ఞానిక ప్రదర్శనలను పాఠశాల స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు నిర్వహిస్తుంటారు. ఎన్.సి.ఆర్.ఇ.టి ద్వారా దేశంలో గత 44 ఏళ్లుగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నెల్లూరులో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతుండటం విశేషం. దీనివల్ల ప్రయోజనాలను పరిశీలిస్తే..

- పరిసరాల గురించి అవగాహన పెంచుకోవడంతోపాటు వాస్తవ పరిస్థితులకు విజ్ఞానశాస్త్రాన్ని అన్వయించుకుని విద్యార్థులు సమస్యా పరిష్కారం దిశగా ప్రయోగాలు చేసేందుకు వీలు కలుగుతుంది.
- నాణ్యమైన, పర్యావరణ అనుకూల ఉత్పత్తులను వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్రాల సాయంతో తయారుచేయడం.
- పర్యావరణ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు వినూత్నంగా ఆలోచించడం వంటివి వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా సాధ్యమవుతాయి.

సుస్థిరాభివృద్ధికి నూతన ఆవిష్కరణలు : సుస్థిరాభివృద్ధికి నూతన అవిష్కరణలు అనే అంశం, అందుకు అనుబంధంగా ఆరు ఉప అంశాలపై ఇప్పుడు వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతుంది. ఇందులో ఆరోగ్యం, సుఖమయ జీవనం-వనరుల నిర్వహణ, ఆహారభద్రత, వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ, రవాణా-సమాచార వ్యవస్థ, డిజిటల్-సాంకేతిక సద్వినియోగం, గణిత శాస్త్ర నమూనాలు- సమస్యల పరిష్కారం అనే ఆరు ఉప అంశాలపై విద్యార్థులు తమ ప్రయోగాలను ఇందులో ప్రదర్శించనున్నారు. ఒక్కో అంశంపై ఒక్కో విద్యార్థి ప్రత్యేకంగా, అలాగే కొందరు విద్యార్థులు ఒక సమూహంగా ఏర్పడి ఈ ప్రయోగాలు ప్రదర్శించాలి. జిల్లా మొత్తం మీద ఆరు అంశాలకు చెందిన 12 నమూనాలు మాత్రమే ఉంటాయి.



జాతీయస్థాయికి ఎంపిక : గత ఏడాది జరిగిన బాలల వైజ్ఞానిక, గణిత పర్యావరణ ప్రదర్శనలో ఊచగుంటపాళెం బాలల ప్రయోగం రాష్ట్రస్థాయిలో, దక్షిణ భారతదేశ స్థాయిలో జరిగిన పోటీల్లో బహుమతి సాధించి జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికయి ఉంది.

జిల్లా నుంచి ఆరు ఉప అంశాలకు ఎంపికైనవారు..

ఆరోగ్యం-సుఖమయజీవనం అనే ఉప అంశంపై జి.లిఖిత(విశ్వోదయ పాఠశాల, కావలి), పి.శేఖర్, ఎం.శ్రీకాంత్(గురుకుల పాఠశాల, కోట) ప్రయోగాన్ని ప్రదర్శిస్తారు.

వనరుల నిర్వహణ, ఆహార భద్రత : ఈ అంశంపై జి.రేవతి, (జి.ప.ఉన్నత పాఠశాల, పెనుబర్తి), కె.వరుణ్‌కుమార్ (సెయింట్ మేరీస్ పాఠశాల నాయుడుపేట) బృందం.

వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ : ఈ అంశంపై ఆర్.వి.కార్తికేయ(కె.కె.ఆర్. గౌతమ్, పాఠశాల నెల్లూరు), ఎస్.దేవకుమార్ (దేవరవేమూరు మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల) బృందం.

రవాణా, సమాచార వ్యవస్థ : బి.రవితేజ అశ్వని(గురుకుల పాఠశాల, ఆత్మకూరు), ఆర్.వి.ఎల్ ప్రసన్న(నైస్ పాఠశాల నెల్లూరు) బృందం.

డిజిటల్, సాంకేతిక పరిష్కారాలు : టి.కృష్ణవేణి (గురుకుల పాఠశాల, ఆత్మకూరు), సి.హెచ్.రమాదేవి, డి.ప్రసన్న(గురుకుల పాఠశాల, కోట)

గణిత శాస్త్ర నమూనాలు : వి.కావేరి (గురుకుల పాఠశాల, వెంకటగిరి), ఎ.వేణు, టి.తేజ(ఊచగుంటపాళెం, జి.ప.ఉన్నత పాఠశాల)

బోధనాభ్యాస సామగ్రి నమూనాలు : విద్యార్థులకు సులువుగా విజ్ఞాన శాస్త్రం, గణిత శాస్త్రం బోధించడంలో ఉపాధ్యాయులు వినియోగిస్తున్న బోధనాభ్యాస పరికరాలను ఇందులో నమూనాలుగా ఎంపిక చేశారు. ఇలా జిల్లాలో పొదలకూరు జి.ప. ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.వి.సుధాకర్, మినీ రసాయనశాస్త్ర ప్రయోగశాల నమూనాను ప్రదర్శించనున్నారు. ఈయన రసాయన శాస్త్ర ప్రయోగాలను తరగతి గదిలో విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించేందుకు వీలుగా ప్రత్యేకంగా మినీ రసాయనశాస్త్ర ప్రయోగశాల నమూనాను సొంతంగా తయారుచేశారు. ఈయనతో పాటు ఎస్.వి.ఎస్. రవీంద్ర ప్రసాద్, వి.వి.రమణయ్య, ఎస్.వి.ఎస్.రవీంద్రప్రసాద్, నాగరాజు, వి.నరేష్, ఎ.ప్రభావతి ఎంపికయ్యారు. వీరు తమ బోధనాభ్యాస ప్రయోగ పరికరాలను ఇందులో ప్రదర్శించనున్నారు.



ప్రయోగ నమూనాతో సుధాకర్

ఇక్కడ ఎంపికైన నమూనాలకు ఈ నెల ఏడో తేదీన హైదరాబాద్‌లో జరిగే దక్షిణ భారత దేశస్థాయి పోటీలకు హాజరయ్యేందుకు అవకాశం కలుగుతుంది. అక్కడ ఎంపికయితే జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికవుతాయి.

నేటి నుంచి నమోదు : రాధారాణి, జిల్లా సైన్స్ అధికారి

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నమూనాలను మంగళవారం నుంచి నమోదు చేస్తామని జిల్లా సైన్స్ అధికారి రాధారాణి తెలిపారు. జిల్లా పాలనాధికారి ముత్యాల రాజు, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ మార్గదర్శనంలో ఈ ప్రదర్శనకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె తెలిపారు. మూడు నుంచి అయిదో తేదీ వరకు ప్రదర్శనలు జరుగుతాయని, రాష్ట్రమంత్రులు, ప్రధాన మంత్రి రక్షణ సలహాదారు సతీష్‌రెడ్డి ఈ కార్యక్రమాలకు హాజరవుతున్నట్లు చెప్పారు.

కొత్త ఆశలు.. కోటి కాంతులు

జిల్లావాసులకు అందనున్న ప్రగతి ఫలాలు ● అన్ని వర్గాల వారికి చేయూత

కొత్త సంవత్సరం కోటి ఆశలను తీర్చనుంది. అన్ని వర్గాల వారిని అలరించనుంది. జిల్లాలో పూర్తికానున్న పథకాలు, కొత్తవి అమలు, ఇస్రో జీఎస్ఎల్వీ-మార్క్3డీ2 ప్రయోగం, తదితర వాటితో జిల్లాకు ఉన్నత ఫలితాలు దక్కనున్నాయి. ప్రధానంగా అన్నదాత వెతలు తీరనున్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతో సెల్‌ఫోన్‌తో నీటి మోటార్లు వేయడం, ఆపడం చేయవచ్చు. గర్భిణులకు నగదు సాయం, గ్రామాలకు భూగర్భ మురుగు పారుదల పథకం, నెల్లూరు నగరానికి స్కేటింగ్ రింక్ తదితర పథకాల ఫలాలను జిల్లావాసులు పొందనున్నారు. వీటిని అద్దం పడుతూ 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం. - నెల్లూరు, ఈనాడు

పల్లెసీమకు కొత్త కళ

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే : జిల్లాలోని పల్లెసీమలు అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నాయి. జిల్లా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నూతన సంవత్సరం 2018లో పల్లెసీమల్లో భూగర్భ మురుగు పారుదల వ్యవస్థకు శ్రీకారం చుట్టబోతున్నారు. ముందుగా ట్రైల్‌పార్ట్‌గా తొమ్మిది నియోజకవర్గాల్లోని ఒక్కో మండల పరిధిలోని ఒక్కో గ్రామంలో ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు నిర్ణయించారు. అందులో భాగంగా రూ.37.96 కోట్లతో ఈ పనులు ప్రారంభించనున్నారు. దాదాపు 108.11 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ పనులు సాగనున్నాయి. రూ.26.57 కోట్లు ఉపాధి నిధులు, రూ.3.79 కోట్లు 14వ ఫైనాన్స్ నిధులు, రూ.7.59 కోట్లు సీపీఆర్ నిధులు కలిపి మొత్తం రూ.37.96 కోట్లు ఈ పథకానికి ఖర్చు చేయనున్నారు. దాంతో గూడూరు పరిధిలోని చెన్నూరు, ఆత్మకూరు పరిధిలోని అనంతసాగరం, కావలి నియోజకవర్గపరిధిలోని అల్లూరు, కోవూరు నియోజకవర్గ పరిధిలోని నార్త్‌రాజుపాలెం, నెల్లూరు రూరల్ పరిధిలోని ఆమంచర్ల, సూళ్లూరుపేట పరిధిలోని తడ కండ్రిగ, సర్వేపల్లి పరిధిలో మనుబోలు, ఉదయగిరి పరిధిలో కలిగిరి, వెంకటగిరి పరిధిలో రాపూరు గ్రామాల్లో ఈ పల్లెసీమలకు భూగర్భ మురుగు పారుదల వ్యవస్థకు శ్రీకారం చుట్టనున్నారు.

అన్నదాతకు అండ.. సాంకేతిక పరిజ్ఞానం



మోటార్లను చరవాణితో ఆపరేటింగ్ చేస్తున్న సోమిరెడ్డి(పాతచిత్రం)

మనుబోలు, న్యూస్‌టుడే : రైతుల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం పాత మోటార్లకు బదులు అత్యాధునిక పరిజ్ఞానం(టెక్నాలజీ)తో రూపొందించిన అయిదు హెచ్‌పీ విద్యుత్తు మోటార్లను పంపిణీ చేయనుంది. దాంతో రైతులకు ఎంతో ఉపయుక్తంగా మారనుంది. మనుబోలు మండలంలో 340 విద్యుత్తు మోటార్లను అమర్చాలని లక్ష్యంగా ఇచ్చారు. వీటిలో ప్రస్తుతం 63 విద్యుత్తు మోటార్లను అమర్చారు. రాత్రిళ్లు రైతులు పొలం వద్దకు వెళ్లకుండా ఇంటి వద్ద నుంచే చరవాణి ద్వారా ఆపరేటింగ్ చేయొచ్చు. రైతులు పొలాలకు నీరు పెట్టాలంటే ఎప్పుడు విద్యుత్తు సరఫరా వస్తే అప్పుడు పొలాల్లోకి వెళ్లి మోటార్లను నేరుగా ఆన్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో విద్యుదాఘాతానికి గురై రైతులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఉన్నాయి. వీటన్నింటికి స్వస్తి చెప్పి రైతులకు ఉపయోగపడేలా అయిదు హెచ్‌పీ మోటార్లు అందుబాటులోకి వస్తున్నాయి. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉపయోగాలు ఇవీ..

- రైతులు ఎక్కడి నుంచైనా చరవాణి ద్వారా ఆపరేటింగ్ చేసుకోవచ్చు.
- గతంలో ఉన్నా స్టార్టర్‌కు బదులు మోటార్‌కు స్మార్ట్ కంట్రోల్ ఫ్యానల్ ఏర్పాటు చేస్తారు.
- మోటార్ల నిర్వహణకు సిమ్ కార్డును ఉంచుతారు.
- మోటారును ఆన్ చేయాలంటే అయిదుసార్లు రింగ్ చేసి కట్ చేయాలి.
- వెంటనే విద్యుత్తు సరఫరాకు సంబంధించిన మేసేజ్ రైతు చరవాణికి వస్తుంది.
- మోటారును ఆఫ్(నిలుపుదల) చేయాలంటే రెండు సార్లు రింగ్ చేసి కట్ చేయాలి.
- రైతు చరవాణికి ఎంత విద్యుత్తు వినియోగం జరిగిందో వెంటనే మేసేజ్ వస్తుంది.
- హై, లో ఓల్టేజ్ వచ్చినప్పుడు దానంతట అదే (ఆటోమేటిక్) విద్యుత్తు సరఫరా ఆగిపోతుంది.
- మోటార్లు ఏర్పాటుచేసుకున్న రైతులకు ఐదేళ్ల పాటు ఉచితంగా మరమ్మతులు చేస్తారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

– మునిశేఖర్, విద్యుత్తుశాఖ ఏఈ, మనుబోలు

రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం అందిస్తున్న అయిదు హెచ్‌పీ విద్యుత్తు మోటార్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. గతంలో ఉన్న మోటార్లు కన్నా ఎన్నో రెట్లు అయిదు హెచ్‌పీ మోటార్లు ఉపయోగపడతాయి. రైతులు ఇబ్బందులు పడకుండా ఎక్కడి నుంచైనా సెల్‌ఫోన్ ద్వారా వినియోగించుకోవచ్చు. త్వరలోనే మండలానికి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తిచేస్తాం.

గర్భిణులకు అండగా.. పీఎంఎంవీవై




వైద్యపరీక్షలకు వచ్చిన గర్భిణులు

నెల్లూరు (వైద్యం), న్యూస్‌టుడే : తొలిసారిగా గర్భిణికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓ వరాన్ని అందించనున్నాయి. దారిద్ర్యరేఖకు దిగువనున్న మహిళలకు ఇది వర్తించనుంది. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద గర్భిణులకు లబ్ధి చేకూరనుంది. ఈ పథకాన్ని ఈ ఏడాది నుంచి అమలు చేస్తున్నారు. దీని కింద తొలి సారి గర్భిణి అయిన మహిళకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి.. రూ.6 వేలను అందించనున్నాయి. గతేడాది జనవరి 1 నుంచి తొలిసారి గర్భం దాల్చిన మహిళలు ఈ పథకం కిందకు రానున్నారు. గర్భం దాల్చిన 150 రోజులకు పీహెచ్‌సీల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. తొలి విడతగా రూ.1000, రెండో విడతగా ఆరునెలల గర్భిణి సమయంలో రూ.2 వేలు, ఆసుపత్రుల్లో కాన్పు కోసం చేరిన సమయంలో మూడో విడతగా రూ.1000, కాన్పు అనంతరం నాలుగో విడతగా రూ.2 వేలు అందించనున్నారు. ఇందులో కేంద్రం రూ.4 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేలు చొప్పున అందించనున్నాయి. దాదాపు 50 వేల మంది గర్భిణులకు లబ్ధి చేకూరనుందని వైద్యాధికారులు తెలిపారు.

ఏప్రిల్‌లో జీఎస్ఎల్వీ-మార్క్3డీ2 ప్రయోగం





ఎస్200 మిడ్ సెగ్మెంట్‌ను కాస్టింగ్ నుంచి తీసుకెళ్తున్న దృశ్యం.. క్యూరింగ్ ప్రక్రియకు ఎస్200 సెగ్మెంట్ తరలింపు

శ్రీహరికోట, న్యూస్‌టుడే : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి కొత్త సంవత్సరం త్రైమాసకంలో ఎస్ఎల్వీ-మార్క్3డీ2 రాకెట్ ద్వారా జీశాట్-29 ఉపగ్రహాన్ని ప్రయోగాత్మకంగా పంపేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది సెకండ్ డెవలప్‌మెంట్ వాహక నౌక. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు బెంగళూరులోని ఉపగ్రహ కేంద్రంలో జరుగుతున్నాయి. రాకెట్ ప్రయోగం షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి జరగనుంది. ఇందులో ఆప్టికల్ కమ్యూనికేషన్, వీబ్యాండ్, కేయూ బ్యాండ్ ట్రాన్స్‌పాండర్లు ఉంటాయి. వీటితో పాటు ఇమేజింగ్ పెలోడ్స్ అమర్చుతున్నారు. ఇది ముఖ్యంగా విలేజ్ రిసోర్సు సెంటర్(వీఆర్సీ) కోసం పంపుతున్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ దీన్ని ఏప్రిల్ 20 తేదీన నింగిలోకి పంపాలన్న లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తోంది. ఇస్రో గత సంవత్సరం జీఎస్ఎల్వీ-మార్క్2డీ1 రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా చేసింది. అదే లక్ష్యంతో డీ2 చేసేందుకు ఉవ్విళ్లూరుతోంది. ప్రస్తుతం షార్‌లో సెకండ్ వెహికల్ అసెంబ్లీ భవనం (ఎస్వీఏబీ) నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం మేర పనులు పూర్తి కావొచ్చాయి. ఇది పూర్తయిన వెంటనే ఇందులో జీఎస్ఎల్వీ-మార్క్3 డీ2 అనుసంధాన కార్యక్రమాలు చేపట్టాలన్న ఆలోచనతో శాస్త్రవేత్తలు ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లోని రెండో వాహన అనుసంధాన భవనాన్ని ఫిబ్రవరిలోగా పూర్తి చేసేందుకు పనులు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫైబర్‌నెట్ పనులు జిల్లావ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఫైబర్‌నెట్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. రూ. 149లకే సుమారు 200లకు పైగా చానళ్ల టీవీప్రసారాలు వీక్షించే అవకాశం లభిస్తుంది. దీనికి తోడు అంతర్జాలం, ఫోన్ వినియోగ సదుపాయాలు పొందవచ్చు. కనెక్షన్ పొందడంతో పాటు సెటాప్ బాక్సు తదితర రుసుములతో రూ. 4వేల వరకు చెల్లించాల్సి ఉన్న అది కూడ సులభ వాయిదాలతో చెల్లించే అవకాశం ఉంది. ఫైబర్‌నెట్ నుంచి ఫైబర్‌నెట్ ఫోన్‌లకు సంబందించి ఎంతసమయమైన మాట్లాడుకునే అవకాశం ఉంది. ఇతర కంపెనీల ఫోన్‌లకైతే కొంత రుసుములు పడే అవకాశం ఉంది. అంతర్జాల సేవలు ఎంత సమయమైన వినియోగించుకునే అవకాశం ఉంది. రూ. 149కే టీవీ, అంతర్జాలం, ఫోన్ వాడే అవకాశాలుండడంతో దీనికి ప్రజల నుంచి ఆదరణ పెరుగుతోంది.

పేదలకు ప్రయోజనం విలేజ్ మాల్స్



నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే : పేదలు, రేషన్ దుకాణాల డీలర్లకు నూతన సంవత్సర కానుకగా 'చంద్రన్న విలేజ్ మాల్స్'ను అందించనున్నారు. గతనెల 12న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో ఈ మాల్స్‌ను ప్రారంభించారు. వీటిని విజయవాడ, గుంటూరుల్లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మన జిల్లాలోనూ త్వరలో ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు చర్యలు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1896 రేషన్ దుకాణాల్లో 550 దుకాణాలను విలేజ్ మాల్స్‌గా మార్చనున్నారు. ఇందుకోసం ఇప్పటికే జిల్లాలో పరిశీలన పూర్తి చేసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరిలోగానీ జిల్లాలో గుర్తించిన ఆయా గ్రామాల్లో విలేజ్ మాల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. విలేజ్ మాల్స్‌లో పేదలకు సరసమైన ధరలకు నాణ్యమైన బ్రాండెడ్‌వి దాదాపు 500 రకాల సరకులు అందుబాటులో ఉంటాయి. ఇవి 4 నుంచి 35 శాతం రాయితీ ధరలో లభిస్తాయి. రాయితీలో 40 శాతం ఏషన్ డీలర్లకు కమీషన్‌గా, మిగిలిన 60 శాతం ప్రయోజనం వినియోగదారుడికి ఆదా అవుతుంది. ఉత్పత్తులు సరఫరా చేసేందుకు నియోజకవర్గ/మండల స్థాయిలో గోదాములు ఏర్పాటు చేయనున్నట్లు డీఎస్‌వో ధర్మారెడ్డి పేర్కొన్నారు.

సింహపురీయుల కల.. తీరనున్న వేళ

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

సింహపురి వాసుల కొన్నేళ్ల కల సఫలీకృతం కానుంది. ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమష్టి కృషి.. జిల్లాకు చెందిన రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ, మేయర్ అబ్దుల్ అజీజ్ తోడ్పాటుతో భూగర్భ మురుగు పారుదల పథకం నెల్లూరు ప్రజల కోరికను తీర్చినట్లయింది. నెల్లూరులో జరుగుతున్న భూగర్భ మురుగు వ్యవస్థ పనుల్లో ప్రజలకు అత్యాధునిక సేవలు లభించనున్నాయి. ఇళ్లలో మరుగుదొడ్లకు ఉపయోగించే సెప్టిక్ ట్యాంకులు లేకుండా మురుగు వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు భూగర్భ మురుగు పారుదల సాధ్యం కానుంది. ఒకటి కాదు.. రెండు కాదు రూ.525 కోట్లతో జరుగుతున్న ఈ పనులు నూతన సంవత్సరంలో పూర్తికానున్నాయి. నగరంలోని అనేక వీధుల్లో ప్రస్తుతం గుంతలు తవ్వుతూ పైపులైన్ల పనులు చేస్తున్నారు.



తాగునీటికి ఏర్పాటుచేస్తున్న భారీ పైపులైన్

నగరానికి 'స్వచ్ఛ' నీరు

నెల్లూరు చెంతనే పెన్నానది ఉన్నా.. స్వచ్ఛమైన నీరందక ప్రతి వేసవి కాలం నీటిఎద్దడి నెలకొంటోంది. దాదాపు ఏడు లక్షల వరకు జనాభా పెరిగినా మంచినీటికి ఇప్పటి వరకు ఒక్క ప్రాజెక్టే లేకుండా పోయింది. కానీ మన నేతల కృషి ఫలితంగా రూ.556.77 కోట్లతో ఈ మంచినీటి పథకం పూర్తయి స్వచ్ఛమైన మంచి నీరు నగరానికి అందనుంది.


లక్షల మందికి వెసులుబాటు



తహసీల్దారు కార్యాలయం

న్యూస్‌టుడే, నెల్లూరు గ్రామీణం : నగరవాసుల సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఇప్పటి వరకు దాదాపు ఏడు లక్షల మంది ప్రజలకు ఒకే ఒక్క తహసీల్దారు కార్యాలయం ఉంది. నెల్లూరు నగరం, నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం రెండింటికీ ఈ కార్యాలయం నుంచే పనులు జరుగుతున్నాయి. సమస్యల పరిష్కారంలో చాలా జాప్యం నెలకొనేది. ప్రస్తుతం ఇటీవల అసెంబ్లీలో నూతన తహసీల్దారు కార్యాలయం ఏర్పాటుకు ఆమోదం లభించింది. త్వరలోనే మరో తహసీల్దారు కార్యాలయం ఏర్పాటుకు అధికారులు శ్రీకారం చుడుతున్నారు. నెల్లూరు గ్రామీణ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు రెవెన్యూ సేవలు అందనున్నాయి.

సాగరమాల.. అభివృద్ధి మేళ



పెళ్లకూరు, న్యూస్‌టుడే : దేశంలో తొలిగా ఏర్పాటైన సాగరమాల ప్రాజెక్టులో విశాఖ-చెన్నై పారిశ్రామిక నడవా (వీసీఐసీ)తో జిల్లా మరింత అభివృద్ధి సాధించనుంది. ఈ పనుల్లో ఈ ఏడాది కదలిక వచ్చే అవకాశముంది. సాగరమాలకు ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో పనుల్లో వేగం పెరిగే అవకాశముంది. వచ్చే అయిదేళ్లలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో లక్ష మందికి ఉపాధి దొరకే అవకాశముంది. కృష్ణపట్నం, ఏర్పేడు, నాయుడుపేట ప్రాంతాలను అనుసంధానం చేయడంతో పాటు తీర ప్రాంతం వెంబడి రహదారులను ఏర్పాటు చేయనున్నారు. వీటి వెంబడి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, పెట్రో, వస్త్ర పరిశ్రమలు భారీగా ఏర్పాటు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి.

నెల్లూరుకు స్కేటింగ్ రింక్

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

- 2.50 ఎకరాల్లో రూ.6.50 కోట్లతో నిర్మాణం
- ఏసీ క్రీడా మైదానంలో రూ.40 లక్షలతో వాకింగ్ ట్రాక్
- 2018 క్రీడాకారుల సంవత్సరం

నూతన సంవత్సరం క్రీడాకారులకు బాగా కలిసొచ్చేలా ఉంది. క్రీడాకారులకు పుట్టినిల్లుగా పేరొందిన నెల్లూరుజిల్లాలో.. మరిన్ని క్రీడా ముత్యాలను వెలికితీసే దిశగా జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అంతర్జాతీయస్థాయిలో ప్రాముఖ్యత ఉన్న స్కేటింగ్ క్రీడకు నెల్లూరు జిల్లాలో పెద్దపీట వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. దక్షిణ భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా 'స్కేటింగ్ రింకు' నెల్లూరులో నెలకొల్పనున్నారు. రూ.6.50 కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో దీన్ని నిర్మించనున్నారు. దాంతో పాటు నియోజకవర్గాలకు మైదానంలో భాగంగా ఇండోర్ స్టేడియంతో పాటు ఇతర కోర్టులు రానున్నాయి. వాకర్లకు అనువుగా ఏసీ క్రీడా మైదానంలో రూ.40 లక్షలతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నారు.

2.50 ఎకరాల్లో స్కేటింగ్ రింకు..

నెల్లూరు గ్రామీణం పరిధిలోని కొత్తూరు దగ్గర 6.50 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. క్రీడా వికాస కేంద్రాలు (కేవీకే) కింద నెల్లూరుకు మైదానం మంజూరైంది. దీన్ని 2.50 ఎకరాల్లో నిర్మించేలా అధికారులు మ్యాప్ చేశారు. దీని కోసం స్మార్ట్‌సిటీ నిధుల కింద రూ.6.50 కోట్లు ఖర్చు చేయనున్నారు. క్రీడాభివృద్ధి సంస్థకు ఎలాంటి భారం లేకుండా స్మార్ట్‌సిటీ కింద కేంద్ర ప్రభుత్వం దీన్ని నిర్మించనుంది. 6.50 ఎకరాల్లో 2.50 ఎకరాలు స్కేటింగ్ రింకు నిర్మించనున్నారు. మిగతా 4 ఎకరాల్లో ఇండోర్ స్టేడియంతో పాటు రెండు షటిల్ కోర్టులు, 400 మీటర్ల ట్రాక్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలు ఆడేలా మైదానాలు నిర్మించనున్నారు.



స్కేటింగ్ రింక్ ఇలా..

జిల్లా కేంద్రమైన ఏసీ క్రీడా మైదానం ఎంతో ప్రసిద్ధి చెందింది. నగర ప్రజలు ఉదయం, సాయంత్రం మైదానంలో పరుగులు తీస్తుంటారు. వ్యాయామం పరంగా నడకకు ప్రాధాన్యమివ్వడంతో నిత్యం వేల మంది నగర ప్రజలు మైదానానికి వస్తుంటారు. వాకర్లకు ట్రాక్ లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. దాంతో వారి కోసం క్రీడాప్రాధికార సంస్థ రూ.40 లక్షలు ఖర్చు చేయనుంది.



ఏసీ క్రీడా మైదానం


జిల్లా కలెక్టరు చొరవతో..

పీవీ రమణయ్య, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి



జిల్లా కలెక్టరు చొరవతోనే నెల్లూరులో స్కేటింగ్ రింక్‌కు ప్రతిపాదనలు చేయగలిగాం. స్మార్ట్‌సిటీ నిధుల కింద నెల్లూరులో ఏర్పాటు చేయాలని కలెక్టరు సూచించారు. ప్రభుత్వ స్థలం కోసం అన్వేషించగా కొత్తూరులో ఉందంటూ తాము చూపెట్టాం. స్కేటింగ్ రింక్ రాకతో ఎంతో మంది క్రీడాకారులకు ప్రయోజనం కలుగుతుంది. మైదానంలో వాకింగ్ ట్రాక్ పనులు వారం, పది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ట్రాక్ రాకతో శిక్షణ క్రీడాకారులు, వాకర్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.





ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులు న్నాయి... అవి ఏకంగా అపార్టు మెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యప రిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకపర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్య లోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం


మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే

– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం
Loose = వదులుగా ఉన్న


దారేది?



బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**


జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్


ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

సబ్జెక్ట్ ల్యాబ్ - జవాబులు: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I
జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

● ఈ చిత్రంలో కనిపిస్తున్నది వెంకటాచలం మండలం లోని పూడిపర్తి గ్రామ పొలాల్లో తవ్విన పంట కుంటలు. గత ఏడాది వీటిని తవ్వారు. వర్షాలు సక్రమంగా లేకపోవటంతో చెరువులు చుక్కనీరు లేకుండా ఎండిపోయాయి. భూగర్భజలాలు కూడా అడుగంటాయి. పశువులకు తాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈ కుంటలు పశువులకు ఆసరాగా నిలిచి దాహార్తిని తీర్చాయి. ఇటీవల వచ్చిన వర్షాలకు ఈ కుంటలు నీటితో నిండుగా కనిపిస్తున్నాయి.



వెంకటాచలం: నీటితో నిండిన పంట కుంటలు

● ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల మండలం ఓబులాయపల్లి రైతు పర్చూరి రాజా నీటి కుంట ప్రయోజనాలను ఒడిసిపట్టారు. అందుకు చేసిన ప్రత్యేక కృషే కారణం. ఈ రైతుకు ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో నీటి కుంట మంజూరైంది. రూ. 1.5లక్షల వ్యయంతో రైతు కుంటను సిద్ధంచేశారు. కుంట అడుగున అంచులకు పాలతిన్‌షీట్ పరిచారు. ఈ గుంతలోకి చేరిన ప్రతి వర్షపు చినుకు ఇంకకుండా అలానే నిల్వఉంది. ఈ నీటిని తనకు ఉన్న 1000 నిమ్మచెట్ల అవసరాలు తీర్చేందుకు ఉపయోగిస్తున్నారు.

● రాపూరు మండలంలో 133పంట కుంటలు పూర్తి కాగా మరో 250 వివిధ దశల్లో ఉన్నాయి. రాపూరు మండలం సిద్దవరంలో తవ్విన కుంటల్లో మోస్తరుగా వర్షపు నీరు చేరింది. ఈనీరు తోడుకునేందుకు ఉపయోగపడకపోయినా పక్కనే ఉన్న వ్యవసాయ తాగునీటి చేతిపంపుల్లో భూగర్భజల మట్టం పెరిగేందుకు దోహదపడుతుంది.

● కోట మండలం చిట్టేడు, గూడలి, మద్దాలి, కేశవరంలో 48 మంది రైతులకు సంబంధించిన 100 ఎకరాల సాగు భూములకు సాగు నీరు అందించేందుకు 48 పంట కుంటలను మంజూరు చేశారు. అందులో 30 కుంటలు పూర్తి చేశారు. ఈక్రమంలోనే ఇటీవల కురిసిన వర్షాలకు కొంత మేరకు నీరు చేరింది. ప్రస్తుతం సాగుకు కుంటలు తవ్విన అన్నదాతలు ఈ నీటిని వినియోగించుకుంటున్నారు. గుంతలు తవ్విన ప్రాంతాల్లో భూగర్భజలాలు కూడా మెరుగుపడ్డాయి.

పెళ్ళకూరు: పెళ్లకూరు మండలం చిల్లకూరులో గతేడాది నిర్మించిన పంటసంజీవని కుంటల్లో వర్షాలకు నీరు చేరింది. ఈ గ్రామంలో పశువులకు ఇవి తాగునీటిని అందిస్తున్నాయి. దాదాపు 2 వేల వరకు పశువులు ఇక్కడే దాహం తీర్చుకుంటున్నాయి. ఈ ప్రాంతంలో ఒకే బ్లాక్‌లో నాలుగు చోట్ల వీటిని తవ్వించారు.



పొలంలో పంటకుంటను ఏర్పాటుచేసుకొని నీటిబొట్టు కూడా వృథాకాకుండా బిందుసేద్యం పరికరాలతో ఆదర్శంగా పంటలు సాగుచేస్తున్నారు ఉదయగిరి మండలం దాసరిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సయ్యద్ జాఫర్‌మొహిద్దీన్. తనుకున్న పొలంతోపాటు బంధువుల పొలాల్లో వివిధరకాల పంటలను సాగుచేస్తున్నారు. స్థానికంగా బోర్లలో నీరు అందుబాటులో లేకపోయినా దూర ప్రాంతాల్లో బోర్లను ఏర్పాటుచేయించి ఆనీటిని పంటకుంటలోకి తరలించి ప్రతి నీటిబొట్టును ఒడిసిపడుతూ బత్తాయి, సన్న నిమ్మ, వరి, పసుపు లాంటి పంటలను 15 ఎకరాల్లో పంటకుంట ఆధారంగా చేసుకొని సాగుచేస్తున్నారు.

కుంట నిండింది.. పంట మురిసింది



● రైతులకు సంజీవనిగా పంట కుంటలు ● అన్నదాతల్లో చైతన్యం
● జిల్లాలో లక్ష్యం పూర్తి ● జన్మభూమిలో నేడు జాతికి అంకితం

జిల్లాలో గత ఏడాది పంట కుంటల లక్ష్యం నూరుశాతం పూర్తి చేసుకోగా ప్రస్తుతం కూడా ఆదేదిశలో ముందుకు వెళ్తున్నారు. మెట్టప్రాంతాల్లోని కొన్ని చోట్ల ఈపంట కుంటలు సిరులు కురిపిస్తున్నాయి. రైతుల్లో చైతన్యం పెరగటంతో తవ్వుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఏటా లక్ష్యాలు కూడా పెరుగుతున్నాయి. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంట కుంటలను జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో జిల్లాలో లక్ష్యం... నిర్మాణాలు జరుగుతున్న తీరు.. కుంటలతో ఉపయోగం... రైతుల్లో చైతన్యం.. ఇప్పటి వరకు ఒనగూరిన ప్రయోజనాలపై 'టాస్క్ ఫోర్స్' కథనం.

వెంకటాచలం, న్యూస్‌టుడే

భూగర్భజలాల మరింత పెంపునకు.. పంటలకు చివరి దశలో నీటి ఇబ్బందులు లేకుండా నీటి సంజీవనిలా ఉపయోగించుకునేందుకు.. తీవ్ర వేసవిలోనూ పశువులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు.. ఉద్యానవన పంటలు, కూరగాయల సాగుకు నిరంతరం సాగునీరు అందుబాటులో ఉంచేందుకు వెరసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంట కుంటల తవ్వకం జిల్లాలో విస్తృతంగా జరుగుతుంది. మెట్టప్రాంత రైతులకు ఈ పంట కుంటలు వరంలా మారాయి.

రైతుల ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన పంట కుంటల నిర్మాణ పథకం జిల్లాలో ఆశించిన మేర ఫలితాలు ఇస్తున్నాయి. మెట్ట ప్రాంత పొలాలకు ఈపథకం నీటి సంజీవనిలా మారింది. ఉపాధి పథకం కింద తవ్వే ఈ కుంటల నిర్మాణాలతో మంచి ప్రయోజనాలు ఉన్నాయి. రైతులు వాటిని తవ్వుకునేందుకు ముందుకు వస్తున్నారు.

● రెండేళ్ల కిందట ఈ పథకం ప్రవేశపెట్టగా గతేడాది నూరుశాతం లక్ష్యం పూర్తి అయ్యింది. ఈఏడాది కూడా లక్ష్యం సాధించే దిశగా పనులు జరుగుతున్నాయి.

● పొలాల్లో పడే వర్షపు నీటిని ఎక్కడికక్కడ నిల్వ చేసి భూగర్భజలాలు పెంచటం, కుంటల్లో నిల్వ ఉన్న నీటి ద్వారా చివరి దశలో పంటలను దక్కించటం, కూరగాయలను సాగు చేయటం, మందుల పిచికారీకి ఉపయోగించటం, పశువులకు తాగు నీటిగా ఉపయోగించటం పంట కుంటల లక్ష్యం.

● పంట కుంటల ఏర్పాటుతోపాటు, లక్ష్య సాధనకు అధికారులు కూడా ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి పంటకుంటల ఉపయోగంపై రైతులకు వివరిస్తూ రైతులు వాటిని తవ్వుకునేందుకు మొగ్గుచూపేలా చైతన్య పరుస్తున్నారు. దీంతోపాటు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహణకు కూడా జిల్లాలో అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.



మెట్టప్రాంత రైతులు మొగ్గు

తక్కువ వర్షపాతంతో ఏటా ఇబ్బందులు పడే జిల్లాలోని మెట్టప్రాంత రైతులు పంట కుంటల తవ్వకానికి అధికంగా మొగ్గు చూపుతున్నారు. జిల్లాలోని ఏఎస్. పేట, దుత్తలూరు, కొండాపురం, ఉదయగిరి, బాలాయపల్లి, అనంతసాగరం, ఉదయగిరి, మర్రిపాడు, వరికుంటపాడు, వెంకటగిరి, వింజమూరు, దొరవారిసత్రం, కలిగిరి, రాపూరు, పొదలకూరు తదితర మండలాల్లో అధికంగా పంట కుంటలు తవ్వుతున్నారు.



నిండుగా జలసిరి

పంటలకు జీవం..

రైతులు తమ పంట పొలాల్లో ఒక మూల పల్లపు ప్రాంతాల్లో తవ్వుకునే ఈపంట కుంటలు చివరి దశలో పంటలకు ఊపిరి పోస్తున్నాయి. గత ఏడాది మెట్ట ప్రాంత మండలాలైన కొండాపురం, వరికుంటపాడు, సీతారామపురం, వెంకటగిరి, వింజమూరు, ఉదయగిరి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ కుంటలు ఉద్యానవన పంటలకు జీవం పోశాయి. ఈ కుంటల్లో దాదాపు లక్ష లీటర్ల వరకు నీటి నిల్వ సామర్థ్యం ఉండటంతో చాలా ప్రాంతాల్లో కూరగాయాలు సాగు చేస్తున్నారు. వీటి ఆసరాగా తీగదుంపల సాగు చేసి కొందరు రైతులు ఆదాయం పొందారు.

జిల్లాలోని మండలాలు	పంటకుంటలు తవ్వుతున్న మండలాలు	గత ఏడాది లక్ష్యం	నేటికి పూర్తయినవి	ఈఏడాది లక్ష్యం	ఇప్పటికి పూర్తయినవి	మంజూరైన నిధులు
46	38	15,800	100%	16,633	8,137	రూ.91 కోట్లు



ఉదయగిరి: పంటకుంట నీటి సహాయంతో సాగుచేస్తున్న పసుపు పంట

రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు ఏర్పాట్లు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: నెల్లూరు నగరం సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్లో ఈనెల 3,4,5 తేదీల్లో రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. రాష్ట్ర మంత్రులు, అధికారులు, అన్ని జిల్లాల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ ప్రదర్శనకు రానున్నారు. విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలను ఆ ప్రాంగణంలో ప్రదర్శించేందుకు వీలుగా జిల్లా విద్యాశాఖాధికారులు 13 గదులను సిద్ధం చేశారు. ఈ ప్రాంగణంలో విద్యార్థులు సేదదీరేందుకు చలువ పందిళ్లు, మంచినీటి, భోజన వసతులు, బాలురు, బాలికలకు విడివిడిగా విడిది ఏర్పాటు చేశారు. సోమవారంతో దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి కె. శామ్యూల్ పేర్కొన్నారు.



వైజ్ఞానిక ప్రదర్శనకు జరుగుతున్న ఏర్పాట్లు

పొదుపు మహిళల అభివృద్ధికి అన్నివిధాలా కృషి : మంత్రి

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: జిల్లాలోని పొదుపు మహిళలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు కస్తూరిదేవి గార్డెన్‌లో పొదుపు మహిళలతో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొలుత మహిళలకు జేసీబీలు అందించే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వీటి తరువాత వివిధ రకాల కాంట్రాక్టు పనులు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా మహిళలను బలోపేతం చేసి, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దనున్నామన్నారు. ప్రతి మహిళ నెలకు రూ.10 వేలకు పైగా ఆదాయం సంపాదించుకునేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. అలాగే నాణ్యత గల ఇళ్ల నిర్మాణం కల్పించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక మహిళలకు అమలు చేసే కార్యక్రమాల్లో ఎక్కడైనా తేడా వస్తే అధికారులపై చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. మెప్మా ఎం.డి. చిన్న తాతయ్య మాట్లాడుతూ మెప్మాలో ఏర్పాటు చేసిన సాధికారిక మిత్రలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. జిల్లాలో 3700 సాధికారిక మిత్రలు ఉన్నారని, వీరి ద్వారా మహిళలను అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపడుతామన్నారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పొదుపు గ్రూపులను ఏర్పాటు చేశారన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనురాధ, రాష్ట్ర ఆర్థిక మహిళా సహకార శాఖ డైరెక్టర్ మల్లి నిర్మళ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి కమిటీ ఛైర్మన్ చాట్లనరసింహారావు, శోభరాణి, సాదన, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి మంత్రి బాగా ఆలస్యంగా రావడంతో ఉదయం 12గంటలకే వచ్చిన పలువురు మహిళలకు భోజనాలు, కనీసం సరిపడ తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



పొదుపు మహిళలతో మంత్రి నారాయణ

మనమే మార్గదర్శకులం : జడ్పీ ఛైర్మన్



రాఘవేంద్రరెడ్డి

నెల్లూరు, జడ్పీ, న్యూస్‌టుడే: జిల్లాపరిషత్‌లో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా సాగాయి. సోమవారం జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిని, సీఈవో సహా పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మన జిల్లాపరిషత్ పాలనలో మార్గదర్శకులుగా ఉన్నామని చెప్పారు. కొత్త సంవత్సరంలో కోటి ఆశలతో ముందుకు సాగుదామన్నారు. అధికారులు కష్టపడి పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యాపరంగా తాను అనుకున్నది చేయలేకపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం స్కూళ్లల్లో అటెండర్లను కూడా నియమించుకోలేక పోతున్నామన్నారు. ఇలాంటి లోపాలన్ని సవరించి పాలకులు, జిల్లాకలెక్టర్ జడ్పీకి ప్రోత్సాహం అందించాలని కోరారు.

పక్షుల పండుగకు మంత్రుల రాక

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఈనెల 7, 8, 9 తేదీల్లో జరిగే పక్షుల పండుగకు రాష్ట్ర పర్యాటక, అటవీశాఖ మంత్రి భూమా అఖిలప్రియ, శిద్దా రాఘవరావు హాజరుకానున్నట్లు కలెక్టరు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ పాల్గొంటారని, అందరి సహకారంతో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తామన్నారు.

ముగిసిన టెన్నీస్ క్రికెట్ పోటీలు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే : నెల్లూరులోని పోలీసు కవాతు మైదానంలో జరుగుతున్న టెన్నీస్ క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలు సోమవారం ముగిశాయి. బాలుర పోటీల్లో తొలిస్థానం నెల్లూరు జట్టు సాధించగా, కడప, కర్నూలు జట్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. బాలికల విభాగంలో తొలిస్థానం కృష్ణా జట్టు నిలవగా, నెల్లూరు, చిత్తూరు జట్లు రెండు, మూడు స్థానాలు సాధించాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పి.సునీల్, వెంకటేశ్వర్లు, సుభద్రాదేవి, రేవంత్, నానాజి, తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ప్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్క్ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున

సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

గులాబి పురుగును ముందే నివారించాలి

పత్తి పైరును ఆశించి తీవ్ర నష్టం కలిస్తున్న గులాబి రంగు పురుగు నివారణకు పైరు లేతదశ నుంచే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేజర్ల వ్యవసాయాధికారి శ్రీదేవి సూచించారు. బీటీ పత్తి రకాల సాగుతో కాయ తొలిచే పురుగులు తగ్గుముఖం పట్టినా, ఇటీవల గులాబి రంగు పురుగు, శనగపచ్చ పురుగు, పోగాకు లద్దె పురుగు ప్రస్తుతం అక్కడక్కడా కనిపిస్తున్నాయి. వీటి నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గులాబి రంగు పురుగులు పంట చివరి దశలో గూడ, పూత, కాయలకు నష్టం కలుగజేస్తాయి.

★ గులాబి రంగు పురుగు నాలుగు దశల్లో పెరుగుతుంది. పైర్లు వేయక ముందు భూమిలో, పత్తి వ్యర్థాల్లో కోశస్థ దశలో దాగి ఉండి వర్షాలు కురిసిన వెంటనే గోధుమరంగుతో సన్నటి రెక్కల పురుగులుగా వెలువడతాయి. ఒక్కో పురుగు పత్తి మొక్కపై 400 పైగా గుడ్లు పెడుతుంది.

★ ఇవి ఎదిగి గులాబీ రంగు పురుగుల్లా మారి మొగ్గలు, లేత కాయలకు రంధ్రాలు చేసి నష్టం కలుగజేస్తాయి. పురుగులు లోపలి భాగంలో చేరిన తరువాత రంధ్రాలు మూసుకు పోవటంతో కీటకాలను గుర్తించటం కష్టం. మొక్కల్లో పదార్థాలు తినేయడం



ద్వారా పూత దశలో ఎక్కువ నష్టం కలుగుతుంది. గుడ్డిపూలు, కాయలు ఏర్పడతాయి. ఈ కీటకాలు పైరు పైభాగంలో కనిపించే అవకాశం తక్కువ. గుడ్డి కాయల్ని చీల్చి పురుగులను గుర్తించాలి.

సమష్టి యాజమాన్యం

పత్తి రైతులందరు సమష్టిగా సస్యరక్షణ చర్యలు చేపడితే పైరును ఆశించే కీటకాలు, తెగుళ్లను సులువుగా నివారించుకోవచ్చు.

★ లింగాకర్షణ బుట్టలను ఎకరానికి 4, 6 వరకు ఏర్పాటు చేయటం ద్వారా కోశస్థ దశలో ఉండే రెక్కల పురుగులు గుడ్లు పెట్టకముందే మగ పురుగుల్ని బంధించి నాశనం చేసి కీటకాల తీవ్రతను తగ్గించుకోవచ్చు. గులాబీరంగు పురుగు, పొగాకు లద్దె పురుగులకు వేర్వేరు లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలి.

అగ్ని అస్త్ర ప్రయోగం : రైతులు తమ ఇళ్లలో దొరికే జీవ సంబంధ పదార్థాలతో తయారుచేసే ద్రావణంతో పురుగులను సమర్థంగా నివారించుకోవచ్చు. మట్టి కుండలో 10 లీటర్ల గోమూత్రంతో పాటు కిలో పొగాకు, అయిదు కిలోల వేపాకులు, అర కిలో పచ్చిమిరప కాయలు, అరకిలో వెల్లుల్లి ముద్దల్ని వేసి నాలుగుసార్లు పొంగు వచ్చేలా ఉడికించాలి. ఈ ద్రావణాన్ని 48 గంటలు చల్లార్చి వడకట్టి పిచికారీ చేయాలి. ఒక దఫాలో 3 లీటర్ల అగ్ని అస్త్రాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

తక్షణ సస్యరక్షణ: పత్తి చేలల్లో కాయతొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 1.5 గ్రా. థయోడికార్బ్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. పైరు చివరి దశలో ఉన్నప్పుడు సైపర్‌మిత్రిన్ 1 మి.లీ లేదా లామ్డా సైహాలోత్రిన్ 1 మి.లీ., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. సింథటిక్ పైరిత్రాయిడ్లు మొదటి దశలో వాడితే పైరుపై రసం పీల్చే పురుగులు ఆశించి నష్టం కలుగుతుంది. బీటీ పత్తికి చుట్టూ కంచెలా సాధారణ పత్తిని నాటుకోవాలని ఆమె సూచించారు.

– న్యూస్‌టుడే, చేజర్ల (నెల్లూరు జిల్లా)

కొబ్బరిలో కొమ్ము పురుగు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వు భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వు కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నపుడు మొవ్వుకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వు భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయిన చెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్న భాగం) తవ్వించి తగులబెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్(50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వు ఆకుల వలయాలలో వేప పిండి లేదా వేప గింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

అనర్హులకే అందలం!

పశుసంవర్ధక శాఖ ద్వారా జీవాల పెంపకందారులకు అందాల్సిన రాయితీ యూనిట్లు సవ్యంగా అందడం లేదు. జిల్లాలో గొర్రెలు, మేకలు వేలమంది రైతులకు జీవనాధారంగా ఉన్నాయి. రాపూరు, పొదలకూరు, చేజర్ల, సైదాపురం, కలువాయి మండలాలతోపాటు సర్వేపల్లి, ఉదయగిరి నియోజకవర్గాల్లో జీవాలు(గొర్రెలు, మేకలు) అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇవి సుమారు 14 లక్షలదాకా ఉన్నట్లు అంచనా. 50 వేల మంది రైతులు వీటిని నమ్ముకొని జీవిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వీరికి అందాల్సిన రాయితీలు నిజమైన గొర్రెల కాపరులకు దక్కడం లేదు. అధిక శాతం అనర్హులకే దక్కుతున్నాయి.

న్యూస్‌టుడే, రాపూరు

జిల్లాలో 350 గొర్రెల కాపరుల సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘంలో 11 మందికి తగ్గకుండా ఉండాలి. ఇలా 11 నుంచి 20 మంది వరకు రైతులు ఉంటారు. సంఘంలో సభ్యత్వం కావాలంటే 51 రూపాయలు రుసుం చెల్లించాలి. ఆ తర్వాత సంఘం రిజిస్ట్రేషన్ కయ్యే ఖర్చులు కూడా సంఘంలోని సభ్యులు భరించాల్సి ఉంటుంది. ఇన్ని చేసినా ప్రభుత్వ రాయితీలు మాత్రం పక్కదారి పడుతున్నాయి. తాము గొర్రెలు, మేకలు పెంచుతున్నామని చెప్పి బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా మంజూరయ్యే యూనిట్లు అనర్హులు పొందుతున్నారు. నిజానికి వారి వద్ద మూగజీవాలే ఉండవు. పక్క గ్రామానికి చెందిన ఎవరో ఒకరి గొర్రెలను చూపడం రుణాలు పొందడం పరిపాటిగా మారింది. ఇందుకు గొర్రెలు చూపిన రైతుకి కొంత, కొనుగోలు చేసినట్టు నిర్ధరించే వైద్యాధికారికి కొంత వాటా నిధుల్ని ముట్టచెప్పడం జిల్లాలో మామూలైపోయింది. వైద్యాధికారులు

గొర్రెల పెంపకం యూనిట్ల మంజూరు తీరిది

మాత్రం రాకపోకలకు కారు బాడుగలు కాకుండా లంచం రూపేణా రూ. 5 నుంచి 10 వేల లెక్కన మంజూరైన లబ్ధిదారుడి వద్ద ముక్కుపిండి అక్రమంగా వసూలు చేస్తున్నారు. జిల్లాలో నాలుగు కార్పొరేషన్లలో ఒక్కోదానికి ఏటా 50 నుంచి వంద యూనిట్లు మంజూరవుతుంటాయి. ఎక్కువగా రాజకీయ నాయకులు, దళారులు సిఫార్సు చేసిన అనర్హులకే ఇవి అందుతున్నాయి. దీంతో ఏ లక్ష్యంతో అయితే ప్రభుత్వం వీటిని మంజూరు చేస్తుందో ఆ లక్ష్యం నీరుగారిపోతోంది. జిల్లాలోని 350 గొర్రెల కాపరుల సంఘాలలో రైతులకు ఏటా విత్తన పొట్టేళ్లను సగం రాయితీతో అందజేయాలి. ఏడాదికి కనీసం 200 నుంచి 300 పొట్టేళ్లను రాయితీతో ఇవ్వాలన్నది ప్రభుత్వ సంకల్పం. ఇప్పటి వరకు పశుసంవర్ధక శాఖ ద్వారా ఒక్క పొట్టేలును కూడా ఇచ్చిన దాఖలాలు లేవు.

జిల్లాకి 400 యూనిట్లు

జిల్లాలో ఉన్న ఎస్టీల అభ్యున్నతికి 400 గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. ఒక్కో యూనిట్ ఖరీదు రూ. 30 వేలు ఉంటుంది. అందులో రైతు భరించాల్సింది కేవలం రూ. 7.5 వేలే. ఒక యూనిట్‌కి 5 గొర్రెలు, ఒక పొట్టేలు లెక్కన ఇస్తారు. అలాగే ఎస్సీల అభివృద్ధికి ప్రభుత్వం పెరటికోళ్ల పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకంలో జిల్లాకి వెయ్యి యూనిట్లు మంజూరయ్యాయి. ఒక్కో యూనిట్‌లో నెల వయస్సుతో ఉండే 45 పిల్లలు ఉంటాయి. కానీ ఎస్టీ, ఎస్సీలకు వచ్చే పథకాలన్నీ అర్హులకు చేరడం లేదు. ముఖ్యంగా ఎస్టీలకు వచ్చే యూనిట్లన్నీ ఎక్కువగా బినామీ పేర్లతో గిరిజన నాయకులు, రాజకీయ నాయకులే చేజిక్కించుకొంటున్నారు. సంబంధిత



గొర్రెల్ని పరిశీలిస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారుల బృందం (దాచిన చిత్రం)

జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు తేటతెల్లమవుతాయి.

- రాపూరుకి చెందిన ఓ వ్యక్తికి ఇటీవల గొర్రెల యూనిట్ మంజూరైంది. వాస్తవానికి ఆయనకు గొర్రెలు మేపే అలవాటు లేదు. గొర్రెల పెంపకం పేరుతో ప్రభుత్వ రాయితీని పొందాలని భావించాడు. అందుకు అడిగినంత లంచం ఇవ్వక తప్పలేదు.
- మరో విషయమేమిటంటే ప్రభుత్వం ఇచ్చే రాయితీనిబట్టి బీసీలకు రూ.5 వేలు, ఎస్సీలకు రూ. 6 వేలు, ఎస్టీలైతే 6.5 వేల లెక్కన కొందరు పశువైద్యాధికారులు వసూలు చేస్తున్నారు. డబ్బులు వసూలు చేసే అసిస్టెంట్‌కి మరో రూ.500 ఇవ్వాల్సిందే. ఇలా ఇచ్చిన వారికే యూనిట్లు వస్తున్నాయి. ఇవ్వని వారి యూనిట్లను పెండింగ్‌లో పెట్టేస్తున్నారు. పేదవారు లంచాలు ఇవ్వలేక, వచ్చిన యూనిట్లు అందక ఆవేదన చెందుతున్నారు.

పొట్టేళ్లు ఇంకా రాలేదు

భరత్‌రమేష్, సంయుక్త సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, నెల్లూరు

జిల్లాకి ఇంతవరకు విత్తన పొట్టేళ్లు మంజూరు కాలేదు. అవగానే అర్హులైన రైతులకు పంపిణీ చేస్తాం. అనర్హులకు గొర్రెల యూనిట్ మంజూరు రుజువు చేస్తే వెంటనే సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ పథకాలన్నీ నూరు శాతం అర్హులకే ఇచ్చేందుకు చర్యలు తీసుకొంటున్నాం. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

స్వర్ణశోభితంగా చెంగాళమ్మ



చెంగాళమ్మకు బంగారు అలంకారం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ అమ్మవారు నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం స్వర్ణాభరణ శోభిత దివ్యదర్శనంలో దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు వేకువజామున నుంచే బారులు తీరారు. అమ్మవారికి అభిషేకం, అర్చన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారి ఆలయం లోపల, బయట ప్రత్యేక పుష్పాలంకరణ ఉభయకర్తలుగా కొండేపాటి గంగాప్రసాద్ దంపతులు వ్యవహరించారు. ఆలయంలో ప్రసాదాల ఉభయకర్తలుగా వేనాటి రామచంద్రారెడ్డి దంపతులు వ్యవహరించారు. అమ్మవారి ఆలయంలో చేసిన సెట్టింగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారిని స్థానిక శాసనసభ్యుడు కిలివేటి సంజీవయ్య, పారిశ్రామిక



ఆలయం వద్ద కిక్కిరిసిన భక్తులు

వేత్త కొండేపాటి గంగాప్రసాద్‌తోపాటు మరికొందరు ప్రముఖులు దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి రాత్రి పొద్దుపోయే వరకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఆలయంలో స్థానిక రామలింగ చౌడేశ్వరి దేవీ మహిళా సేవా సమితి వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, ఈవో శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు ఆకుతోట రమేష్, చిట్టేటి పెరుమాళ్, అలవల సూరిబాబు, పులుగు శ్రీనివాసులురెడి, వేనాటి గోపాల్‌రెడ్డి, తదితరులు ఏర్పాట్లు చేశారు.

జిల్లాలో 6 లక్షల ఎకరాలు పండిస్తాం : మంత్రి సోమిరెడ్డి

గొలగమూడి(వెంకటాచలం), న్యూస్‌టుడే: జిల్లాలో సాగునీటి సరఫరాకు ప్రతిఒక్కరు సహకరించాలని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా వెంకటాచలం మండలంలోని గొలగమూడి వెంకయ్య స్వామి ఆలయంలో సోమవారం ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు సుభిక్షంగా ఉండాలని దేవుడిని కోరుకున్నానన్నారు. జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాల కింద సాగుచేస్తున్న 6లక్షల ఎకరాలను పండిస్తామని హామీ ఇచ్చారు. ఒక్క ఎకరా కూడా ఎండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు ఆందోళనకు గురికావద్దని కోరారు. సాగునీటి సరఫరాలో తాను రాజీపడేది లేదని, తనకు తోడేరైనా, అల్లీపురం అయినా ఒకటేనని, అన్ని చోట్ల పంటలు పూర్తిస్థాయిలో పండాలన్నదే లక్ష్యమన్నారు. గతంలో ఒక టీఎంసీ నీటితో 13 వేల ఎకరాలు వరకు పండించామని ఈ దఫా కూడా శక్తివంచన లేకుండా పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ ఈవో బాలసుబ్రహ్మణ్యం మంత్రిని సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట తెదేపా సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సర్వేపల్లి రిజర్వాయర్ నీటి పంపిణీ కమిటీ ఛైర్మన్ ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మునుకూరు రవికుమార్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, అనికేపల్లి సర్పంచ్ గుమ్మడి రాజా యాదవ్, నాయకులు బొమ్మి సురేంద్ర, నలగట్ల సుబ్రహ్మణ్యం, ఈదూరు రాంప్రదీప్ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



పూజల్లో పాల్గొన్న మంత్రి సోమిరెడ్డి

మార్చిలోగా పార్కులకు మహర్దశ : మంత్రి

నెల్లూరు (బృందావనం), న్యూస్‌టుడే: నగరంలోని పార్కులకు మార్చిలోగా మహర్దశ పట్టనున్నట్లు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో మురళీ ఆర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, నగరపాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలు-2018 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో మొత్తం 16 పార్కులు ఉన్నాయని, వీటిని మార్చి నెలాఖరులోగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామన్నారు. పార్కుల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. నగరంలో ఎన్ని పార్కులున్నా చిల్డ్రన్స్ పార్కుపై ప్రజల్లో ఆదరణ ఎక్కువగా ఉందన్నారు. దీని అభివృద్ధికి రూ.కోటి కేటాయించామన్నారు. ఇప్పటి వరకు రూ.40 లక్షలు ఖర్చు చేశారని, మిగతా రూ.60 లక్షల పనులు ఉన్నాయన్నారు. ఇవి చాలని పక్షంలో రూ.2 కోట్లు కేటాయించేందుకు నెల్లూరు వాసిగా తాను సిద్ధంగా ఉన్నానన్నారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన శింగంశెటి మురళీమోహన్‌ను, కమర్షియల్ ట్యాక్స్ ఉన్నతాధికారి కృష్ణమోహన్‌రెడ్డి, పాముల రమణయ్య, గీతామయి వృద్ధాశ్రమం నిర్వాహకులు పాండు, నగర పాలక సంస్థ అధికారులను మంత్రి సన్మానించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయంత్రం ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల నగర వాసులను ఉర్రూతలూగించాయి. పాడుతా తీయాగా విజేత సుగంధిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సినీ గీతాల కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. సినీ పాటలకు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, తెదేపా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనూరాధ, నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



జానపద నృత్యాలు చేస్తున్న రేలా రేలా బృందం

పార్టీల పేరుతో అశ్లీల నృత్యాలు

- అడ్డుకున్న పోలీసులపై నిర్వాహకుల దాడి
- అదుపులోకి ఏడుగురు యువతులు, 16 మంది నిర్వాహకులు

చిల్లమానుచేను(ఓజిలి), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పార్టీ పేరుతో అశ్లీల నృత్యాలు నిర్వహిస్తుండటమే కాకుండా అడ్డుకున్న పోలీసులపై నిర్వాహకులు ఎదురుదాడులకు పాల్పడిన ఘటన ఓజిలి మండలం చిల్లమానుచేనులో ఆదివారం అర్ధరాత్రి దాటాక చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు చిల్లమానుచేను సమీపంలోని పెన్వీర్ రొయ్యల కంపెనీలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కంపెనీ నిర్వాహకులు నెల్లూరు, విశాఖపట్నం నుంచి యువతీ, యువకులను పిలిపించి అశ్లీల నృత్యాలను నిర్వహిస్తున్నారని స్థానికులు కొందరు ఎస్పీ రామకృష్ణకు సమాచారం అందించారు. స్పందించిన ఆయన గూడూరు డీఎస్పీ రాంబాబును వెంటనే అక్కడకు వెళ్లి పరిశీలించి అశ్లీల నృత్యాలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో డీఎస్పీ రాంబాబు.. నాయుడుపేట సీఐ మల్లికార్జున్‌రావు, ఓజిలి ఎస్సై విజయ్‌కుమార్, ప్రత్యేక పోలీసు బృందంతో కలిసి కంపెనీలో దాడులు చేశారు. అక్కడ నిర్వాహకులు యువతీ యువకులతో నృత్యాలు చేయిస్తుండటంతో ఆయన వారిని అడ్డుకున్నారు. దీంతో కంపెనీ నిర్వాహకులు కొందరు తాము ఎలాంటి అశ్లీల నృత్యాలు నిర్వహించడంలేదని, కేవలం కంపెనీ సిబ్బంది కుటుంబ సభ్యులకు ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసి భోజన విందు మాత్రమే నిర్వహిస్తున్నామని పోలీసులతో వాదనకు దిగారు. అనుమతులు లేకుండా ఆర్కెస్ట్రా వంటి కార్యక్రమాలను నిర్వహించకూడదని పోలీసులు వివరించినా వారు వినిపించుకోకుండా వాదనకు దిగారు. నృత్యాలు చేస్తున్న ఏడుగురు యువతులతోపాటు మరో 17 మంది నిర్వాహకులను, కంపెనీ ప్రతినిధులను అదుపులోకి తీసుకోని ఓజిలి ఠాణాకు తరలించారు. అనుమతులు లేకుండా అశ్లీల నృత్యాలు నిర్వహించడంతో పాటు పోలీసుల విధులకు అడ్డుపడినందుకు ఏడుగురు యువతులతో పాటు, 16 మంది నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. నెల్లూరు, విశాఖపట్నం నుంచి యువతులను పిలిపించి అశ్లీల నృత్యాలు నిర్వహిస్తున్నారని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.



అదుపులోకి తీసుకున్న పెన్వీర్ కంపెనీ నిర్వాహకులు

ప్రధాన సూత్రధారిని తప్పించిన పోలీసులు

ఇదిల ఉండగా ప్రధాన సూత్రదారిని కేసులో నుంచి పోలీసులు తప్పించారు. దీంతో యువతులతోపాటు, నిర్వాహకులు పోలీసుల వైఖరిపై మండిపడ్డారు. గూడూరుకు చెందిన ఓ నిర్వాహకుడు ఈ పార్టీని నిర్వహించాడని ఆర్కెస్ట్రా పేరుతో యువతులను కూడా ఆయన మాట్లాడి తీసుకువచ్చాడని, పోలీసులు దాడులు జరిపినప్పుడు కూడా ఆయన తమతోనే ఉన్నాడని యువతులు, నిర్వాహకులు తెలిపారు. ఆయన పేరును మాత్రం కేసు నుంచి తప్పించారని వాపోయారు. ఉన్నతస్థాయి నాయకుల నుంచి ఒత్తిళ్లు రావడంతో ఆయన పేరును ఎఫ్‌ఐఆర్‌లో నమోదు చేయకుండా వదిలేశారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ఎస్సై విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా అదుపులోకి తీసుకున్న వారందరిపై కేసు నమోదు చేశామని, ఇంకా పూర్తిస్థాయిలో విచారణ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

TENTH
Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?



Writer:
K. Srinivasa Rao
Subject Expert

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

ప్రతిభ

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?

1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆకృతీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు తద్వారా కీర్తిప్రతిష్ఠలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్పి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బందూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బందూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బందూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్ని గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణ దృష్టితో కాకుండా సంశ్లేషణ దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతర్దృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం

38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్

39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	

కొత్త పింఛను ఎవరికందేనో!

ఇంకా తేలని లెక్కలు ● అందని మార్గదర్శకాలు ● మంజూరు కోసం ముడుపులు



సామాజిక పింఛనుదారులు

న్యూస్‌టుడే, నెల్లూరు (సంక్షేమం)

జిల్లాలో కొత్త పింఛన్లు ఎలా. .ఎంతమందికి ఇస్తారన్నది అయోమయంగా మారింది. ఈనెల రెండో తేదీ నుంచి జరిగే జన్మభూమిలో కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. గతేడాది జనవరిలో కొత్తగా పింఛన్లు మంజూరు చేశారు. ఏడాది తరువాత మళ్లీ కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. అయితే జిల్లాలో ఎంత మందికి పింఛన్లు మంజూరు చేస్తారనేది ఇంకా స్పష్టత లేదు. గత సంవత్సరం పింఛన్ల కోసం 37వేల మంది దరఖాస్తు చేశారు. అయితే నియోజక వర్గానికి వెయ్యి చొప్పున పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లాలో 10 నియోజకవర్గాల్లో 10వేలు మంజూరు చేయాల్సి ఉంటే 8200 మాత్రమే పంపిణీ చేశారు. దీంతో 1200 మందికి పింఛన్లు మంజూరు చేసే అవకాశం ఉన్నా అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కడివక్కడే నిలిచి పోయాయి. ఇక గతేడాది నుంచి దరఖాస్తు చేసి పింఛన్లు పొందని వారు 28,800 వరకు ఉన్నారు. వీరంతా కళ్లుకాయలు చేసుకొని ఎదురు చూస్తున్నారు.

> **సంగం లోని ఓ యువతి వేరే ప్రాంతంలో వైద్య విద్య అభ్యసిస్తోంది. ఈ యువతి పేరుతో సామాజిక పింఛను నమోదైంది. దీంతో ఆ యువతి తండ్రి తమకు తెలియకుండా తమ కూతురి పేరుతో ఎలా పింఛను నమోదు చేస్తారంటూ డి.ఆర్.డి.ఎ. అధికారులకు ఫిర్యాదు చేశారు. మేము కావాలని చేశామని మా కుటుంబానికి చెడ్డపేరు రాదా అని నిలదీశారు. దీనివల్ల అర్హులకు అన్యాయం జరుగతుందని తక్షణం సరిచేయండిని సూచించారు.**

చేయి తడిపితేనే..

గత ఏడాది పింఛన్లు రాని వారితోపాటు కొత్తగా ఈ ఏడాది దరఖాస్తు చేసుకున్న వారితో కలిపి మొత్తం 32వేల మంది వరకు లబ్ధిదారులు ఉన్నారు. వీరంతా తమ ధ్రువీకరణ పత్రాలను ఆయా ఎం.పి.డి.ఒ. కార్యాలయాలు, మున్సిపాల్టీలలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసి ఉన్నారు. అయితే కొంతమంది ప్రజా ప్రతినిధుల అనుచరులు, కార్యాలయ సిబ్బంది కుమ్మక్కయి చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పింఛన్లు మంజూరు చేసేందుకు రూ. 5వేల వరకు వసూలు చేస్తున్నారు. లేదంటే ఏదో ఒక కొరీ పెట్టి జాప్యం చేస్తున్నారు. దీంతో పూట గడవని నిజమైన నిరుపేద లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు కావడం లేదు. మాటపలుకుబడి, ఆస్తులున్న వారికి మాత్రం పింఛన్లు మంజూరవుతున్నాయి. పై స్థాయి అధికారులకు ఈ వ్యవహారం తెలిసినా, కమిటీలు నిర్ణయించిన మేరకు మంజూరు చేయాల్సి రావడంతో ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది.

జిల్లాలో ప్రస్తుత సామాజిక పింఛన్లకు చెల్లించే నగదు రూ.27.42కోట్లు

పింఛను రకం	లబ్ధిదారులు
వృద్ధాప్య	98427
చేనేత	5295
వితంతు	105203
అభయహస్తం	11551
దివ్యాంగులు	31004
కల్లుగీత	1159
మొత్తం	2,52,639

సాధారణంగా ప్రతి సారి జన్మభూమి జరిగే 15 రోజుల ముందే పింఛన్లపై నిబంధనలు విడుదలవుతాయి. దీంతో ఆయా మండలాల ఎం.పి.డి.ఒ. కార్యాలయాలు, మున్సిపాల్టీలలో ఆయా కమిటీల పర్యవేక్షణలో పింఛన్లు మంజూరు చేసుకుంటారు. జన్మభూమి కార్యక్రమం జరిగే సమయానికి ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు పింఛను కార్డులను పంపిణీ చేస్తారు. అయితే ఈసారి కొత్త పింఛన్ పుస్తకాలు గాని, ఎలాంటి ఉత్తర్వులు విడుదల కాక పోవడంతో లబ్ధిదారులకు అయోమయం నెలకొంది. దీంతో ప్రస్తుతం పాత వారికే పింఛన్లు ఇచ్చేలా డి.ఆర్.డి.ఎ. అధికారులు చర్యలు తీసుకున్నారు.

> **నెల్లూరు నగరంలో ఒకే కుటుంబంలోని ఇద్దరు దంపతులకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేశారు. వీరు పింఛన్ల కోసం వేర్వేరు రేషన్‌కార్డులతో ఉండటంతో ఈమేరకు మంజూరయ్యాయి. ఇలా దాదాపు వందకు పైగా పింఛన్లు మంజూరై ఉన్నాయి. ఇలా పలుకుబడితో చాలామంది మంజూరు చేయించుకుంటున్నారు. ● సంతపేటకు చెందిన ఓ వృద్ధుడు పింఛను కోసం నాలుగు జన్మభూమిల నుంచి దరఖాస్తు చేసుకుంటున్నా, ఇంత వరకు మంజూరు కాలేదు.**

ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందలేదు

లావణ్యవేణి పీడీ, డి.ఆర్.డి.ఎ.

ఏ ప్రాతిపదికన పింఛన్లు మంజూరు చేయాలనేది ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు విడుదల కాలేదు. ప్రస్తుతం జనవరి నుంచి ఇస్తున్న వారికే పాత పింఛన్లు ఇస్తున్నాం. కొత్తవి ఏ విధంగా ఇవ్వాలన్నది ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే ఆ మేరకు చర్యలు తీసుకుంటాం.

నేలపట్టులో సందర్శకుల సందడి



పిల్లలపార్కులో కోలాహలం

నేలపట్టు పక్షుల రక్షితకేంద్రం(దొరవారిసత్రం), న్యూస్‌టుడే: మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా సందర్శకులతో కిక్కిరిసింది. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు ప్రాంతాలతో పాటు చెన్నై, బెంగుళూరు ప్రాంతాల నుంచి సందర్శకులు తరలివచ్చి విహంగాలను వీక్షించారు. చెరువు కట్టపైకి కాలినడకన వెళ్లి చెరువులోని కడపచెట్లపై ఉన్న విహంగాలను వీక్షించారు. గూడబాతులు, తెల్లకంకణాయిలు, నత్తగుల్లకొంగలు, నీటికాకులు తమ పిల్లలకు ఆహారాన్ని అందించే సన్నివేశాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పర్యావరణ విజ్ఞాన కేంద్రం ఎదురుగా ఉన్న పిల్లల పార్కులో చిన్నారులు ఆహ్లాదంగా గడిపారు. స్థానిక అటవీశాఖాధికారులు సందర్శకులకు అవసరమైన వసతులు కల్పించారు. పర్యావరణ విజ్ఞాన కేంద్రం ఎదురుగా ఉన్న రహదారిపై సందర్శకుల వాహనాలు బారులు తీరాయి.



చెరువుకట్టపై నుంచి విహంగాలను వీక్షిస్తున్న సందర్శకులు

సమయం సడలింపుతో మద్యం షాపులకు కిక్!

అడ్డగోలు అమ్మకాలు ● రోడ్డుపైనే మందుబాబుల చిందులు ● కరవైన నియంత్రణ..

నెల్లూరు (ఎక్సైజు) న్యూస్‌టుడే: నూతనసంవత్సరం పురుస్కరించుకుని మద్యం అమ్మకాలు మోతెక్కాయి. 31 తేదీ అర్ధరాత్రి వరకు అమ్మకాలు చేసుకునే విధంగా బార్లు, మద్యం దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో మందు బాబుల ఆగడాలకు హద్దే లేకుండా పోయింది. నగరంలోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో మద్యం తాగి వీరంగం చేశారు. విధుల్లో ఉన్న పోలీసులు కళ్లప్పగించి చూశారు తప్ప ఎక్కడా వీటిని నియంత్రించలేకపోయారు. రెండు గంటలపాటు సడలింపును ఆసరాగా చేసుకొని మద్యం వ్యాపారులు అడ్డగోలు అమ్మకాలకు తెరలేపారు. సోమవారం తెల్లవారుజాము వరకు కొనసాగించారు.



అదుపులోకి తీసుకున్న వాహనాలను తరలిస్తున్న పోలీసులు

ప్రతి ఏడాది సాధారణ సమయం రాత్రి 10 గంటల వరకు నిర్వహించే మద్యం దుకాణాలకు ఈసారి నూతన సంవత్సరం దృష్ట్యా డిసెంబరు 31 తేదీ రాత్రి 12గంటల వరకు దుకాణాల్లో అమ్మకాలకు అనుమతి ఇచ్చారు. ఇక బార్లు తెల్లవారుజాము 1గంట వరకు నిర్వహించుకునే విధంగా ఎక్సైజ్ శాఖ అనుమతి జారీ చేసింది. దీంతో నగరంలో మద్యం అమ్మకాలు చేయడంలో వ్యాపారులు పోటీపడ్డారు. ప్రతి దుకాణాలో ప్రత్యేక ఆఫర్లు, రోడ్డుపైనే తాగించేయడం వంటి వెసులుబాటుతో మందు బాబుల ఆగడాలు శ్రుతిమించిపోయాయి.. ప్రతి ఎక్సైజు స్టేషన్ పోలీసులు విధుల్లో ఉండాలని ఆశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో సాయంత్రం నుంచే కూడళ్లలో బ్యారికేడులు ఏర్పాటు చేసి పోలీసులు బలగాలను ఏర్పాటు చేశారు. కానీ మద్యం దుకాణాలు, బార్లలో మందు బాబులు ఆగడాలను ఎవరు నియంత్రించ చేయలేకపోయారు. ఒకేసారి గుంపులుగా కొందరు, బైకులపై పెద్దపెద్ద శబ్దాలతో రోడ్లపై వెళుతూ ప్రజలను భయాందోళనకు గురిచేశారు. తెల్లవారుజాము మూడు గంటల వరకు జూబ్లీ వైద్యశాల, పొదలకూరు రోడ్డు , కొండాయపాళెం, మినీబైపాస్ రోడ్డు, ఏసీ కూరగాయల మార్కెట్, ఆత్మకూరు బస్టాండ్, గొలగమూడి రోడ్డు తదితర ప్రాంతాలలో చిందులు వేశారు. దీంతో ప్రార్థనామందిరాలకు వెళ్లేవారు, ఇతరత్రా పనులకు రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మార్కెట్ ప్రాంతంలో ఏకంగా కర్రలతో దాడులకు దిగి రోడ్డుపై గందరగోళం చేశారు.

బీర్లు అమ్మకాలు రెట్టింపు..

జిల్లాలో బీర్ల అమ్మకాలు గత ఏడాది కంటే రెట్టింపు అమ్మకాలు జరిగాయి. యువత ఎక్కువగా వీటి కోసం పరుగులు తీయడంతో మద్యం వ్యాపారులు ధరపెంచేసి అమ్మకాలు చేశారు. ఎంఆర్‌పీ ఎక్కడా అమలు చేసిన దాఖలాలు లేవు. గత ఏడాది డిసెంబరులో 65వేల కేసులు అమ్మకాలు జరిగితే ఈఏడాది లక్షాపదివేల పైనే అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ వర్గాల ద్వారా తెలిసింది. కూలింగ్, విత్ అవుట్ కూలింగ్ కింద దుకాణాలలో అధిక రేట్లు పలికాయి.

నిర్ణీత సమయంలోనే అమ్మకాలు

ఎక్సైజ్ డీసీ

జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన రెండు గంటల అదనపు సమయంలోనే మద్యం దుకాణాలు, బార్లలో అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటికే ప్రతి స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించామని ప్రతి దుకాణం 12గంటలకు మూసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. మద్యం రోడ్డుపై అమ్మకాలు చేయడం, అధిక రేట్లు తన దృష్టికి రాలేదన్నారు. దీనిపై ఆరాతీసి చర్యలు తీసుకుంటామని డీసీ స్పష్టంచేశారు.

పుచ్చపంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

కల్లూరు(దొరవారిసత్రం), న్యూస్‌టుడే: మండలంలోని కల్లూరులో సాగు చేస్తున్న పుచ్చపంటను సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ గ్రామంలో పూతదశలో ఉన్న పంట వడలిపోయి చచ్చిపోతున్న విషయమై సోమవారం ఈనాడులో 'పుచ్చరైతు కంట కన్నీరు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు స్పందించారు. సీనియర్ శాస్త్రవేత్త నారాయణ స్వామి ఆధ్వర్యంలో పలువురు శాస్త్రవేత్తలు పుచ్చమొక్కలను పరిశీలించారు. రైతులు చేపట్టిన యాజమాన్య పద్ధతులపై ఆరా తీశారు. నీటి యాజమాన్యంపై వివరాలు సేకరించారు. అనంతరం రైతులను సమావేశపరిచి పుచ్చసాగులో యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. ముగ్గురు రైతులకు హెక్సాకోనాజోల్, రెడోమిల్, సాఫ్ అనే రసాయన మందులను అందించారు. వీటిని నీటిలో కలిపి మొక్కల మొదళ్ల వద్ద పోయాలని సూచించారు.



పుచ్చమొక్కలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు



సర్పంచి ఇంట్లో చోరీ

గాంధీజనసంఘం(సంగం), న్యూస్‌టుడే : సంగం మండలం గాంధీజనసంఘం గ్రామసర్పంచి ఎం.సుజాతమ్మ ఇంటిలో చోరీ జరిగింది. ఆదివారం వీరు తమ ఇంటికి తాళం వేసి మల్లెం కొండకు వెళ్లారు. సోమవారం సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చారు. ఇంటికి వేసిన తలుపు వేసినట్లే ఉంది. లోపలకు వెళ్లి చూస్తే మద్యం సీసాలు కనిపించాయి. ఇంటిలో ఉన్న రూ. 5,500 నగదు అపహరించినట్లు తేలింది. ద్విచక్రవాహనాలకు చెందిన తాళాలు అపహరించారు.

ఆత్మకూరు

జన్మభూమి కార్యక్రమంలో మార్పులు

చేజర్ల న్యూస్‌టుడే : జనవరి రెండో తేదీ నుంచి చేజర్ల మండలంలో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో మార్పులు చేసినట్లు ఎంపీడీవో డి.మాణిక్యం తెలిపారు. 2న పెళ్లేరు, ఆదూరుపల్లి, 3న కోటితీర్థం, ఎన్వీకండ్రిగ, పాతపాడు 4న తూర్పుకంభంపాడు, బోడిపాడు, గొల్లపల్లి, 5న మాముడూరు, ఏటూరు, వావిలేరు, 6న ఎనమదల, నెర్నూరు, 7న చిత్తలూరు, పాడేరు, 8న తిమ్మాయిపాలెం, నాగులవెల్లటూరు, 9న మడపల్లి, పెరుమాళ్లపాడు, 10న ఓబులాయపల్లి, కాకివాయి, 11న చేజర్ల గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ఎంపీడీవో, తహశీల్దారు, ఉపతహశీల్దారుల ఆధ్వర్యంలో మూడు బృందాలు గ్రామాల్లో పర్యటిస్తాయని ఆయన వివరించారు.

నాయకుల రాక

చేజర్ల, న్యూస్‌టుడే : ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన, ప్రజా సమస్యల పరిష్కారానికి పెళ్లేరు, ఆదూరుపల్లి గ్రామాల్లో మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమి మావూరు కార్యక్రమానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి గౌతమ్‌రెడ్డి, మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డికి తరలిరానున్నారు. కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాలక, ప్రతిపక్షాలు ఒకే వేదికకు హాజరుకానుండటంతో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సమాచారంతో సన్నద్ధమవుతుంది.

డిగ్రీ కళాశాలలో రంగవల్లుల పోటీ

చేజర్ల, న్యూస్‌టుడే : చేజర్ల విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకొని కేక్ కోసి సంబరాలు చేశారు. అనంతరం విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. కళాశాల వ్యవస్థాపకులు ఎం. సుధాకర్‌రెడ్డి, ప్రధానాచార్యులు దయాకర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



చేజర్ల డిగ్రీ కళాశాలలో కొత్త సంవత్సర వేడుకలు

కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడులు

జలదంకి, న్యూస్‌టుడే : గట్టుపల్లి సమీపంలో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరాలపై జలదంకి ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు పందెం రాయుళ్లను అరెస్టు చేశారు. వారి నుంచి రెండు పందెం కోళ్ళు, రూ.200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్ర వాహనం బోల్తా : ఒకరికి తీవ్రగాయాలు

సీతారామపురం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనం బోల్తా పడటంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన సీతారామపురం మండలం పెద్దనాగంపల్లికి సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా పామూరుకు చెందిన గుజ్జుల శ్రీనివాసులు సీతారామపురంలో ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై పామూరు నుంచి సీతారామపురం వస్తుండగా.. పెదనాగంపల్లి సమీపంలోని మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతన్ని 108 వాహనంలో ఉదయగిరికి తరలించారు.

నూతన సంవత్సర సంబరం



నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేకును కత్తిరిస్తున్న దృశ్యం

సంగం, న్యూస్‌టుడే : సంగంలో నూతన సంవత్సరం రాకను పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి వరకు సంగం మండలంలోని ప్రతీ గ్రామంలోను సందడి నెలకొంది. వయో భేదం లేకుండా బాలల నుంచి వృద్ధుల వరకు ప్రతీ ఒక్కరు ఈ సంబరాల్లో సందడి చేశారు. వీధుల్లో కేకులు ఏర్పాటు చేసి సరిగా అర్ధరాత్రి 12 గంటలకు 'హ్యాపీ న్యూ ఇయర్' నినాదాలు చేస్తూ కేకులు కత్తిరించారు. పరస్పరం కేకులు తినిపించుకుంటూ, ముఖాలకు పూసుకుంటూ నృత్యాలు చేశారు. వీధుల్లో యువకుల సందడి చాలా ఎక్కువగా కనిపించింది. విద్యార్థులు నూతన సంవత్సర సంబరాలను స్వీయచిత్రాలలో బంధిస్తూ సంతోషంగా గడిపారు. మహిళలు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా ముగ్గులు వేశారు.

మర్రిపాడు : మర్రిపాడు మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఆదివారం అర్ధరాత్రి, సోమవారం ఘనంగా జరిపారు. మండల కేంద్రం మర్రిపాడులో కేజీబీ పాఠశాల, ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాలలో ఇళ్లలోను కేక్‌లు కోసి వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కేక్‌లు కోసి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో నూతన సంవత్సర వేడుకలను జరిపారు. అందరికి కేక్‌లు, స్వీట్లు పంచి పెట్టారు. భక్తుల దర్శనార్థం ఆలయాలు, ప్రార్థనా మందిరాలు, మసీదులను ముస్తాబు చేశారు.

అనుమసముద్రంపేట : నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఎ.ఎస్.పేట మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజలు ఆయా గ్రామాల ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎ.ఎస్.పేటలోని హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాను వేలాది మంది సందర్శించారు. భక్తులు సమాధులపై గులాబీలు, మాలలు వేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దాంతో దర్గా వద్ద భక్తుల రద్దీ సాయంత్రం వరకు కొనసాగింది. విద్యార్థులు, యువకులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

సోమశిలలో..

అనంతసాగరం(సోమశిల) : అనంతసాగరం మండలంలో నూతన సంవత్సర వేడుకల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం రాత్రి 12 గంటలకు కేకులు కోసి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభించారు. బాణసంచా పేలుస్తూ పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. నూతన ఏడాది తొలి రోజు సోమవారం కావటంతో సోమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. సోమశిలలో సర్పంచి ఉప్పల విజయకుమార్ పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. తెదేపా నాయకులు సాంబయ్యానాయుడు, వ్యాపారుల సంఘం నాయకులు సుబ్బారావు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సోమశిల బస్టాండ్ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక యువకులు పూలమాలలు వేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతసాగరంలో సోమవారం సాయంత్రం యువకులు కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నారు.



స్వీయచిత్రాలతో యువకులు



కేకు కత్తిరిస్తున్న మల్లీశ్వరమ్మ

బాలికల వసతి గృహంలో సందడి

సంగం : సంగంలోని బి.సి. బాలికల వసతిగృహంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం విద్యార్థులు సందడి చేశారు. వసతిగృహం సంరక్షకురాలు మల్లీశ్వరమ్మ జన్మదినం కూడా కావడంతో విద్యార్థులు నూతన సంవత్సరం, సంరక్షకురాలి జన్మదిన వేడుకలను కలిపి నిర్వహించారు. సంరక్షకురాలు మల్లీశ్వరమ్మతో కేకును కోయించారు. ఆటపాటలతో సందడి చేశారు.

చేజర్ల : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చేజర్ల మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ధనలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు సల్మాషిరీన్ ఆధ్వర్యంలో అధికారులు వేడుకలు నిర్వహించారు. ప్రజలు ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. విద్యార్థులు, యువకులు సందేశాలతో ఆనందాన్ని పంచుకొన్నారు.

కిటకిటలాడిన ఆలయాలు

సంగం, న్యూస్‌టుడే : సంగం మండలంలో నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం ఉదయం నుంచే సంగంలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో భక్తులు బారులు తీరారు. మధ్యాహ్నం వరకు రద్దీ కొనసాగింది. భక్తులు స్వామివార్లను దర్శించుకుని నూతన సంవత్సరంలో తమకు శుభాలు ప్రసాదించాలంటూ పూజలు చేశారు. చెర్లోవంగల్లులోని కామాక్షిదేవి సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయంలో, దువ్వూరులోని గంగా పార్వతి సమేత కోటేశ్వరస్వామి వారి ఆలయం, అన్నారెడ్డిపాళెంలోని ఆత్మారామస్వామి ఆలయంలో, సంగంలో చేనేత కార్మికుల ఆరాధ్య దైవం బాలచౌడేశ్వరి దేవి ఆలయంలో, తిరమనతిప్పలోని రాజరాజేశ్వరి దేవి ఆలయంలో భక్తులు పూజలు చేశారు.



సంగం: బాలచౌడేశ్వరి దేవికి పూజలు

ఆత్మకూరు : ఆత్మకూరులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆత్మకూరులో పద్మావతి, అండాళ్ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి పూజలు నిర్వహించారు. అభయాంజనేయస్వామి ఆలయం, అలఘునాథస్వామి ఆలయం, శివాలయం, దుర్గామల్లేశ్వర ఆలయం ఇతర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్ధరాత్రి యువత ద్విచక్రవాహనాలపై తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఉదయం ఆలయాల్లో పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.



వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్యే

ప్రజలకు ఉపయోగకరంగా నిర్వహించాలి

సంగం, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలకు ఉపయోగకరంగా నిర్వహించాలని సంగం ఎంపీడీవో రఫీఖాన్ సూచించారు. సంగంలోని మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమం మిగిలిన జన్మభూమి కార్యక్రమాలకన్నా విభిన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీ రోజు మండల స్థాయి అధికారుల బృందం ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జన్మభూమి కార్యక్రమం జరుగుతుందన్నారు. అన్ని పంచాయతీల్లో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రత్యేకాధికారి అనూరాధ, తహశీల్దారు షఫీమాలిక్, వైద్యాధికారి కామాక్షయ్య హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో రఫీఖాన్

మర్రిపాడు : మర్రిపాడు మండలంలో మంగళవారం నుంచి ఈ నెల 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి-మా వూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల తెదేపా కన్వీనర్ నారాయణనాయుడు, ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. సింగనపల్లి, చాబోలు, పొంగూరుకండ్రిక గ్రామాల్లో మంగళవారం జరుగుతాయని అన్నారు. ప్రజలు అర్జీల రూపంలో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తప్పక హాజరుకావాలని కోరారు.

అనుమసముద్రంపేట : ఎ.ఎస్.పేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జన్మభూమి కార్యక్రమం అమలు పై అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారిణి నారాయణమ్మ మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలనుఅధికారులు విజయవంతం చేయాల్సి ఉందన్నారు. ఉదయం గం. 7.30 నుంచి పశువైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఎంపీడీవో రమణయ్య మాట్లాడుతూ గ్రామసభల్లో టీవీలను ఏర్పాటు చేయాలని, సీఎం ప్రసంగం రోజూ మధ్యాహ్నం ఉంటుందన్నారు. తహశీల్దారు నాగరాజు, డాక్టర్ గోపీనాథ్, ఎంఈవో జ్యోతి, నీటిపారుదల, ఐసీడీఎస్, ఐకేపీ, వ్యవసాయ, ఉపాధి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సిబ్బంది, కార్యదర్శులు హాజరయ్యారు.

చేజర్ల : జన్మభూమి మావూరు కార్యక్రమానికి హాజరయ్యే అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రస్తుత, గత వివరాలతో కూడిన పూర్తి సమాచారంతో గ్రామాల వారీగా నివేదికలు సిద్ధంగా ఉంచుకోవాలని ఎంపీడీవో మాణిక్యం సూచించారు. జన్మభూమి బృందాల ఏర్పాటు, కార్యక్రమంలో ప్రస్తావించే అంశాలపై మండల అధికారులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. అధికారులు పాల్గొన్నారు

ఆత్మకూరు : ఆత్మకూరు పురపాలకం, రూరల్ మండలంలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమాలపై సోమవారం సమావేశాలు నిర్వహించారు. ఆత్మకూరులో కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు వార్డుల వారీగా జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించే విధానాలపై నోడల్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. రూరల్ మండలంలో జన్మభూమి నిర్వహణ విధానంపై అధికారులకు ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూరు

పింఛన్ల పంపిణీ

పడమటిపాళెం(సంగం), న్యూస్‌టుడే : సంగం మండలం పడమటిపాళెం గ్రామంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా తెదేపా నాయకుడు రసూల్ లబ్ధిదారులకు పింఛన్లు అందించడంతో పాటు వారికి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా ప్రభుత్వం మాత్రమే పింఛన్లను పెంచి అర్హులైన వారందరికి అందిస్తుందని ఆయన లబ్ధిదారులకు వివరించారు.

పోటీ ఏదైనా పతకాలు వారివే..

100 మీటర్లు.. 200 మీటర్లు.. 400 మీటర్లు.. 800 మీటర్లు.. ఇలా విభాగం ఏదైనా పతకాలు వారివే. గురుకుల విద్యార్థుల ప్రతిభ ఇది. 96వ గ్రిగ్స్ మెమోరియల్ పోటీల్లో వారు తమ సత్తా చూపారు. తొలిరోజు పోటీలలో సోమశిల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు తమదైన ప్రత్యేక ముద్ర వేశారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను పరిశీలిస్తే..

గురుకుల విద్యార్థుల ప్రతిభ

న్యూస్‌టుడే, ఆత్మకూరు

సోమశిల గురుకుల పాఠశాల విద్యార్థి ఐ. పోలయ్యది కలువాయి మండలం కె.సి గోపవరం. 9వ తరగతి చదువుతున్నారు. 800, 400, 200, 100 మీటర్ల పరుగుపందేలలో పాఠశాల తరపున పాల్గొన్నారు. అన్ని విభాగాలలో బంగారు పతకాలు సాధించారు. పరుగులో తనకు ఎదురు లేదని ఈ గ్రామీణ విద్యార్థి నిరూపించారు. నాలుగు పతకాలతో మొదటి రోజు అథ్లెటిక్ ఛాంపియన్‌గా నిలిచారు.

● సోమశిల గురుకుల పాఠశాలకే చెందిన శివకుమార్‌ది అల్లూరు. 10వ తరగతి చదువుతున్నారు. 400, 200, 100 మీటర్ల పరుగులో సీనియర్ విభాగంలో రెండవస్థానంలో నిలిచారు. మూడు వెండి పతకాలు సాధించారు.

జూనియర్ విజేత : ఇదే గురుకుల పాఠశాలకు చెందిన ఐ. అమర్‌నాథ్ జూనియర్ విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించారు. ప్రకాశం జిల్లాలోని కొత్తపేటకు చెందిన అమర్‌నాథ్ 10వ తరగతి చదువుతున్నారు. జూనియర్ విభాగంలో 400, 200, 100 మీటర్ల పరుగు పోటీలలో బంగారు పతకాలు సాధించారు.

డిస్క్‌త్రోలో ప్రతిభ : ఈ పాఠశాల విద్యార్థి డిస్క్‌త్రోలో ప్రతిభ చూపారు. రెండవస్థానంలో నిలిచారు. ఈ నలుగురు విద్యార్థులే పాఠశాలకు 11 పతకాలు తెచ్చి అథ్లెటిక్ ఛాంపియన్‌గా పాఠశాలను నిలిపారు. వారిని గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు, గ్రిగ్స్ మెమోరియల్ నిర్వహణ కమిటీ ఛైర్మన్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు అభినందించారు.



పోలయ్య, శివకుమార్, అమర్‌నాథ్‌లను అభినందిస్తున్న పీఈటీ

క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే

ఆత్మకూరు, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్‌పేట మండలం శ్రీకొలను విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ



గ్రిగ్స్ పోటీల బాలికల విభాగంలో ఛాంపియన్‌గా నిలిచిన శ్రీకొలను విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి

పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపి ఛాంపియన్‌గా నిలిచారు. దాంతో వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. నాయకులు, అధికారులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఇందూరు నరసింహారెడ్డి, అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, పెంచలయ్య, వెంకటేశ్వర్లు, వినయ్‌కుమార్‌రెడ్డి, ఆరు మండలాల కన్వీనర్లు, ఇతర నాయకులు, కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో బేల్దారి మేస్త్రీ మృతి

బీకే అగ్రహారం (జలదంకి), న్యూస్‌టుడే : ఉపాధి నిమిత్తం బెల్దారి మేస్త్రిగా స్వగ్రామం నుంచి తమిళనాడుకు వెళ్ళిన వ్యక్తి విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడ్డాడు. వివరాల ప్రకారం జలదంకి మండలం బీకే అగ్రహారానికి చెందిన షేక్ హజరత్ (42) ఉపాధిని వెతుక్కుంటూ పొరుగు రాష్ట్రానికి వెళ్లాడు. అక్కడ బెల్దారి మేస్త్రీగా పని చేస్తుండగా.. విద్యుదాఘాతానికి గురైన మృతి చెందాడు. అతని మృతదేహాన్ని సోమవారం స్వగ్రామమైన బీకే అగ్రహానికి తీసుకువచ్చారు. హజరత్ మృతదేహాన్ని చూసిన భార్య కరీమా, పిల్లలు భోరున రోధించారు.

ఉలవపాళ్లలో ఘనంగా హనుమద్వ్రతం

ఉలవపాళ్ల(దగదర్తి),న్యూస్‌టుడే: ఉలవపాళ్లలోని దక్షిణాభిముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం హనుమద్వ్రతం ఘనంగా జరిగింది ఉదయం స్వామి వారికి అభిషేకం, విశేష పూజలు జరిగాయి. స్వామివారికి పూలంగి సేవ, సింధూర అర్చన, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

యువతకు ఆటలే స్ఫూర్తి

కావలిఎడవల్లి(అనుమసముద్రంపేట), న్యూస్‌టుడే : నేటి యువతకు క్రీడలే స్ఫూర్తి కావాలని కావలిఎడవల్లి తెదేపా నాయకుడు శ్రీనివాసులు నాయుడు అన్నారు. సోమవారం నూతన సంవత్సరం వేడుకలను ఎ.ఎస్. పేట మండలం కావలిఎడవల్లి గ్రామంలో యువకులు, విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ నేటి తరం యువతకు క్రీడలు ఎంతో అవసరమన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తెదేపా సీనియర్ నాయకుడు ఐతా వెంకటేశ్వర్లు నాయుడు విద్యార్థులతో కలసి కేకు కోశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు యువకులకు క్రీడా వస్తువులను పంపిణీ చేశారు.



యువకులకు బ్యాట్‌లు పంపిణీ చేస్తున్న శ్రీనివాసులు నాయుడు

అగ్నిప్రమాద బాధితులకు సాయం

చేజర్ల, న్యూస్‌టుడే : చేజర్ల మండలం నాగులవెల్లటూరులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన గిరిజన కుటుంబాలకు నెల్లూరుకి చెందిన స్వచ్ఛంద సంస్థలు సోమవారం సాయం అందజేశాయి. శివాజీ, సాధన, సూట్స్ ఫౌండేషన్లు, హరిహరాదుల సేవా సంస్థలు బాధితులకు బియ్యం, నిత్యావసరాలు, వస్త్రాలు, మిఠాయిలు అందజేశాయి. జిల్లా అధికారులతో చర్చించి గృహ నిర్మాణ కార్యక్రమంలో అండగా ఉంటామని వారు వివరించారు. కార్యక్రమంలో ఎం. భాస్కర్‌నాయుడు, కార్తీక్, సురేంద్ర, హరి, శ్రీనివాసులు, పాండురంగయ్య, సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



బాధితులకు సాయం అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థల సభ్యులు

గ్యార్‌వీ షరీఫ్ గంధోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

రాజవోలు(అనుమసముద్రంపేట), న్యూస్‌టుడే : ఎ.ఎస్. పేట మండలం రాజవోలులో ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న మాబుసుబాని దర్గా గ్యార్‌వీ షరీఫ్ గంధోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం వారు సమావేశమై ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. 12వ తేదీన గ్యార్‌వీ షరీఫ్ గంధోత్సవ కార్యక్రమం వైభవంగా జరుగుతుందని తెలిపారు. తొలుత గ్యార్‌వీ షరీఫ్ జెండాను ఊరేగిస్తారరన్నారు. కోర్కెలు తీర్చే నియాజ్ కా ఫల్ (వరఫలం) పంపిణీ కార్యక్రమం ఈ ఏడాదీ జరుపుతున్నట్లు తెలిపారు.



ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు

విజేతలకు బహుమతుల పంపిణీ



విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న నాయకులు, అధికారులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఆత్మకూరులో నిర్వహించిన 96వ గ్రిగ్స్ మెమోరియల్ క్రీడా పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఆదివారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజవర్గంలోని ఆరు మండలాల నుంచి ఆత్మకూరు పురపాలకం నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు. బాల్‌బ్యాడ్మింటన్ సంఘం రాష్ట్ర నాయకులు మనోహర్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఐ.వి రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బానాయుడు, వైకాపా నాయకులు ఇందూరు నరసింహారెడ్డి, మిరియం, వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రావణ్‌కుమార్‌ల చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు.

విజేతల వివరాలు..

సీనియర్ బాలురు :

ఫుట్‌బాల్ : ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రథమ, రెండోస్థానం మర్రిపాడు జడ్పీ ఉన్నతపాఠశాల. హాకీ : ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రథమ, రెండోస్థానం ఆదూరుపల్లి జడ్పీ ఉన్నతపాఠశాల. బాస్కెట్‌బాల్ : ప్రథమ స్థానం ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రెండోస్థానం ఆత్మకూరు వెస్ట్ ఉన్నతపాఠశాల. వాలీబాల్ : విజేతలు సోమశిల జడ్పీ ఉన్నత పాఠశాల, రెండో స్థానం శ్రీకొలను జడ్పీ ఉన్నతపాఠశాల, సాఫ్ట్‌బాల్ : విజేతలు సంగం జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల. బాల్‌బ్యాడ్మింటన్ : విజేతలు నాగులవెల్లటూరు జడ్పీ ఉన్నతపాఠశాల, రెండో స్థానం గుడిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల. షటిల్ బ్యాడ్మింటన్ : విజేతలు సంగం ఉన్నత పాఠశాల, రెండో స్థానం ఏఎస్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాల.

త్రోబాల్ : విజేతలు తూర్పుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం గుంపర్లపాడు. హ్యాండ్‌బాల్ : విజేతలు శ్రీకొలను జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం పొంగూరు ఉన్నత పాఠశాల. ఖోఖో: విజేత శ్రీకొలను జడ్పీ ఉన్నత పాఠశాల, రెండో స్థానం పొంగూరు జడ్పీ ఉన్నత పాఠశాల. కబడ్డీ : విజేతలు దువ్వూరు, రెండో స్థానం అన్నారెడ్డిపాళెం.

జూనియర్ బాలురు

ఖోఖోలో విజేత శ్రీకొలను జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం ఏఎస్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాల. కబడ్డీ విజేతలు దువ్వూరు జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం సంగం జడ్పీ ఉన్నత పాఠశాల. వాలీబాల్: విజేత ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, రెండో స్థానం తూర్పుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, టెన్నికాయిట్ : విజేత తూర్పుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం కావలియడవల్లి జడ్పీ ఉన్నత పాఠశాల. రెజ్లింగ్ : విజేత ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రేవూరు జడ్పీ ఉన్నత పాఠశాల.

సీనియర్ బాలికలు

సాఫ్ట్‌బాల్ : విజేత సంగం జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం గుంపర్లపాడు పాఠశాల. హాకీ : విజేత ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాల, రెండోస్థానం ఆదూరుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల. వాలీబాల్ : విజేత సంగం గురుకుల విద్యాలయం, రెండోస్థానం మర్రిపాడు కస్తూర్బా విద్యాలయం. హ్యాండ్‌బాల్ : విజేత రేవూరు జడ్పీ పాఠశాల, రెండోస్థానం గుంపర్లపాడు పాఠశాల. ఖోఖో విజేత కొత్తపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం గుంపర్లపాడు. కబడ్డీ : శ్రీకొలను జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం రేవూరు జడ్పీ ఉన్నత పాఠశాల. బాస్కెట్‌బాల్ : విజేత ఆత్మకూరు వెస్ట్ జడ్పీ ఉన్నత పాఠశాల. రెండోస్థానం ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల. త్రోబాల్: విజేత రేవూరు, రెండోస్థానం ఉప్పలపాడు పాఠశాల. షటిల్ బ్యాడ్మింటన్ : విజేత ఎల్‌ఆర్‌పల్లి జడ్పీ పాఠశాల, ఆత్మకూరు, రెండోస్థానం శ్రీకొలను జడ్పీ పాఠశాల, బాల్‌బాడ్మింటన్ : విజేత శ్రీకొలను జడ్పీ ఉన్నత పాఠశాల, రెండోస్థానం కావలియడవల్లి పాఠశాల.

జూనియర్ బాలికలు

కబడ్డీ: విజేతలు శాంతినికేతన్, అనంతసాగరం, రెండోస్థానం కొత్తపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల. ఖోఖో : విజేత గుంపర్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, రెండో స్థానం ఏఎస్‌పేట ఠాగూర్ పాఠశాల. టెన్నికాయిట్ : విజేత కావలియడవల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, రెండో స్థానం బట్టేపాడు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఛాంపియన్‌గా శ్రీకొలను జడ్పీ ఉన్నత పాఠశాల నిలిచింది.

విఠలేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం పంచాయతీ పండ్రంగి సమీపంలోని శ్రీపాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ, జీర్ణోద్ధరణ కార్యక్రమాలు నిర్వహించి 41 రోజులు అయిన సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూల విరాట్టుకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం హోమం నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదానం చేశారు.

గూడూరు

ద్విచక్ర వాహనం అదుపుతప్పి..

చిల్లకూరు, న్యూస్‌టుడే: చిల్లకూరులోని గురుకుల పాఠశాల సమీపంలో సోమవారం జరిగిన రహదారి ప్రమాదంలో యువకుడికి గాయాలయ్యాయి. చెన్నూరుకు చెందిన షేక్ మహ్మద్ షరీఫ్ పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదుపుతప్పి బోల్తా పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే...

సంప్రదించవలసిన వాట్సప్ నెంబర్లు :

గూడూరు గ్రామీణం : 93944 50128
కోట : 80085 73959
వాకాడు : 94407 30794
చిల్లకూరు : 80085 73958
చిట్టమూరు : 94418 63089



ప్రశ్న: కోట పంచాయతీ పరిధిలోని ఎన్‌సీఆర్ నగర్‌లో పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. దోమలు కూడా విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. స్థానికులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి పందులు బెడద లేకుండా చర్యలు చేపట్టాలి. **- జనార్దన్, శ్యాంసుందరపురం**

జవాబు: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పందుల బెడద లేకుండా చూస్తాం. **- కల్పన, వీవో పీఆర్‌డీ**



ప్రశ్న: వెంకన్నపాళెం దళితవాడ సమీపంలోని విద్యుత్ స్తంభానికి ఏర్పాటు చేసిన ఫీజ్ క్యారియర్ ప్రమాదకరంగా మారింది. ఈ ప్రాంతంలో చిన్నారులు తిరుగుతుంటారు. మూగజీవాలు సంచారిస్తుంటాయి. ప్రమాదాలు జరగక ముందే రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. **- దొరబాబు, వెంకన్నపాళెం**

జవాబు: ప్రమాదం లేకుండా ఫీజ్ క్యారియర్లు ఏర్పాటు చేస్తాం. స్థానికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. **- మాధవ్, విద్యుత్‌శాఖ ఏఈ**



ప్రశ్న: కోట పంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం ఈపాస్ మరుగుదొడ్డి నిర్మించారు. నీటి వసతి కల్పించలేదు. విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి నీటి వసతి కల్పించాలి. **- విజయకుమార్, కోట**

జవాబు: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే నీటి వసతి కల్పిస్తాం. **- సునీల్‌కుమార్, విద్యాశాఖాధికారి**



ప్రశ్న: శ్యాంసుందరపురంలో రహదారి అధ్వానంగా ఉంది. రాకపోకలకు స్థానికులు అవస్థ పడుతున్నారు. అధికారులు స్పందించి సీసీ రహదారి నిర్మాణం చేపట్టాలి. **నాగేంద్రబాబు, శ్యాంసుందరపురం**

జవాబు: ప్రతిపాదనలు పంపుతాం. నిధులు మంజూరైతే నిర్మాణం చేపడతాం. **- రామయ్య, పంచాయతీ రాజ్ ఏఈ**

న్యూస్‌టుడే, వెంకన్నపాళెం, కోట

'జన్మభూమి-మాఊరు' సజావుగా నిర్వహించాలి

చిల్లకూరు, న్యూస్‌టుడే: చిల్లకూరు మండలంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు, మండల ప్రత్యేకాధికారి చంద్రనాయక్ సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలపై ప్రజలు ఇచ్చే వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు.




అధికారులతో సమావేశమైన మండల ప్రత్యేకాధికారి చంద్రనాయక్

కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయేంద్రకుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గూడూరు గ్రామీణం : గూడూరు పురపాలక సంఘం, మండలంలోని గ్రామాల్లో మంగళవారం నుంచి జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని 23 పంచాయతీల పరిధిలో మూడు బృందాలుగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి ఎంపీడీఓ కరిముల్లా తెలిపారు. పట్టణంలోని 1,2,3 వార్డుల్లో నేడు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పురపాలక కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు.

కోట : కోట మండలంలోని 21 పంచాయతీల్లో నేటి నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి- మాఊరు సభలను విజయవంతం చేయాలని జన్మభూమి ప్రత్యేక అధికారి రమణ కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బ్రహ్మయ్య, జన్మభూమి, రెవెన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



కోట
అరుణ : 2 కంట్రీస్
రామ్‌రాజ్ : స్పైడర్
ఆర్ఆర్‌టి : ఎంసీఏ

క్రీడల్లో గూడూరుకు ప్రత్యేక గుర్తింపు



గెలుపొందిన క్రీడాకారులతో ఎమ్మెల్యే, ఇతరులు

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడల్లో గూడూరు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. స్థానిక ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ది గూడూరు షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ స్థాయి పురుషుల వెటరన్ పోటీల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఆయా క్రీడల్లో గూడూరు వాసులు చాలా మంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తాచాటారని గుర్తు చేశారు. క్రీడాభివృద్ధికి చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేవూరు విజయమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గూడూరులో క్రీడాకారులకు కొదవ లేదని, ఆటలాడేందుకు సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో కాస్త ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విజేతలను ప్రకటించారు. పురుషుల విభాగంలో సాయి, సునీల్ విజేతలుగా నిలిచారు. రన్నర్స్‌గా రూపేష్, బంటి, వెటరన్స్ విభాగంలో విన్నర్స్‌గా సురేష్, శ్రీనివాసులు, రన్నర్స్‌గా జమాముల్లా, కలాం, పోలీసుల విభాగంలో విన్నర్‌గా ప్రభాకర్, చంద్ర, రన్నర్స్‌గా గణేష్, శివ నిలిచారు. విజేతలకు జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ సుబ్బారావు, అసోసియేషన్ ప్రతినిధులు మునిగిరీష్, ఎస్‌ఐ నరేష్, స్థానికులు కలాం, జమాల్, గిరిబాబు, చంద్ర, బాబ్జీ, కొదండపాణి, సునీల్ పాల్గొన్నారు.

మృతుడు గొలగమూడి వాసిగా గుర్తింపు

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణ సమీపంలో ఆదివారం రైలు కిందపడి మృతిచెందిన వ్యక్తి వెంకటాచలం మండలం గొలగమూడికి చెందిన వ్యక్తిగా బంధువులు గుర్తించారు. మృతుడి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి నిర్ధారించినట్లు రైల్వే ఎస్ఐ బాలకృష్ణ సోమవారం తెలిపారు. గొలగమూడికి చెందిన మారుబోయిన శీనయ్య కుటుంబ కలహాలతో అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. గూడూరు పట్టణంలోని చవటపాళెంలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొని ఉంటాడని బంధువులు భావించి పోలీసులకు తెలిపారు. మృతదేహానికి తల లేకపోవడంతో ఆందోళన చెందారు. మృతదేహాన్ని శవపరీక్ష అనంతరం బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

బ్యారేజీపై ప్లాట్‌ఫాంను ఢీకొని.. వ్యక్తికి గాయాలు

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీపై ప్లాట్‌ఫాంను సోమవారం సాయంత్రం వాకాడుకు చెందిన చిరంజీవి ప్రమాదవశాత్తు ఢీకొన్నారు. ఈప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలికి చేరుకొని బాధితున్ని ఆటోలో కోట ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు.

కళాకారులకు సమవస్త్రాలు పంపిణీ

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని పాత గిరిజనకాలనీ రామలింగాపురంలోని యువ కళాకారులకు సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు కాంటరెడ్డి రామలింగారెడ్డి సమవస్త్రాలను పంపిణీ చేశారు. అంతకు ముందు కాలనీలో ఆయన కేక్ కోసి పంచి పెట్టారు. అనంతరం కళాకారులు డప్పులతో రామలింగారెడ్డిని ఊరేగించారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు అన్నమేటి చంద్రయ్య, వెంకటసుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యులు రియాజ్, ముస్లిం సోదరులు, యువకులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

నెల్లటూరు(గూడూరుగ్రామీణం), న్యూస్‌టుడే: గూడూరు మండలం నెల్లటూరు గ్రామంలో ఉన్న డిస్కం డీఈ కార్యాలయంలో సోమవారం ఎలక్ట్రిసిటి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గూడూరు డివిజన్ నూతన సంవత్సర కాలమానిని డీఈ అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ధనుంజయ, వెంకటరత్నం, ఉద్యోగులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కాలికి గాయం

వారం రోజులపాటు సెలవు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు తహసీల్దార్ వెంకటేశ్వర్లు కాలికి గాయం కావడంతో సెలవులపై వెళ్లారు. ఆదివారం ఆయన వ్యాయామం చేస్తూ కిందపడ్డారు. ఈ ఘటనలో కాలి వేలు విరిగింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు. వైద్యులు పరీక్షించి కాలి వేలి ఎముక విరిగిందని, విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దీంతో వారం రోజులు పాటు సెలవు పెట్టారు. ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో తహసీల్దార్ పాల్గొనాల్సి ఉంది. ఆయన స్థానంలో గూడూరు మండల ఉప తహసీల్దార్ శైలకుమారి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పరిశుద్ధ పౌలు పేతరు లూథరన్ సంఘం (ఎస్‌ఎఎల్‌సీ చర్చి) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చర్చి ప్రతినిధి మనోహర్ ప్రకటనలో తెలిపారు. సోమవారం చర్చిలో సర్వసభ్య సమావేశం నిర్వహించి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించినట్లు పేర్కొన్నారు. ఛైర్మన్‌గా జాన్‌ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా పి. అనిత, కార్యదర్శిగా ఎన్. జేమ్స్, ట్రెజరర్‌గా ఎం. నిర్మల, ఎల్‌సీసీ సభ్యులు నలుగురు, పీసీసీ సభ్యులు ఏడుగురిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

పాదయాత్ర విజయవంతానికి కృషి



కేక్ కోస్తున్న వైకాపా సీనియర్ నాయకుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా నేత జగన్ చేస్తున్న పాదయాత్ర విజయవంతం అయ్యేలా కృషి చేయాలని వైకాపా సీఈసీ సభ్యుడు, సీనియర్ నాయకుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని నర్సింగరావుపేటలోని ఆయన నివాసంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాగులు, గిరిబాబు, రమీజా, ముగ్దుం, నాజర్, సలీం, సందాని పాల్గొన్నారు.

నల్లపరెడ్డి హరనాధ్‌రెడ్డి జయంతి

కోట, న్యూస్‌టుడే: కోట మాజీ సర్పంచి నల్లపరెడ్డి హరనాధ్‌రెడ్డి జయంతిని సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కోట ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, సర్పంచి రాఘవయ్య, వైకాపా తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ మైనార్టీ సెల్ కార్యదర్శి మాబీన్‌బాషా, వైకాపా కోట మండలాధ్యక్షుడు సంపత్‌కుమార్‌రెడ్డి, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

గూడూరు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన భక్తుడు

పెనుబర్తి(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం పెనుబర్తి-ఓబులాయపల్లి మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ భక్తుడు గాయపడ్డాడు. వెంకటగిరికి చెందిన రఫీ అనే భక్తుడు సోమవారం పెంచలకోనకు ద్విచక్రవాహనంపై వెళుతూ ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో కాలు విరిగినట్టు 108 సిబ్బంది తెలిపారు. గాయపడ్డ వ్యక్తిని వైద్యం కోసం నెల్లూరు తరలించారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు


వాకాడులో కేక్ కట్ చేస్తున్న భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, పక్కన నేదురుమల్లి అనుచరులు

నేదురుమల్లి నివాసంలో సందడి

వాకాడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా వాకాడులోని దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి నివాసంలో సోమవారం సందడి నెలకొంది. నేదురుమల్లి తనయుడు భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రామ్‌కుమార్‌రెడ్డి చేత ఆయన అభిమానులు కేక్ కోయించారు. బాణసంచా పేల్చారు. వాకాడు, కోట, చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు, నెల్లూరు, వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి, నాయుడుపేట, ఓజిలి తదితర మండలాలకు చెందిన నేదురుమల్లి అభిమానులు అధిక సంఖ్యలో వాకాడుకు తరలివచ్చారు. అదేవిధంగా వాకాడు, విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది, ఆయా శాఖల అధికారులు వచ్చారు. లూథరన్ చర్చి క్రైస్తవులు, వాకాడు ముస్లిం సోదరులు, అర్చకులు అనంతాచార్యులు, వేదాంతం శ్రీనివాసచక్రవర్తి ప్రత్యేక దీవెనలు అందించారు. కార్యక్రమంలో సర్పంచి దువ్వూరు భార్గవరామ్, నాయకులు నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, వాకాడు సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఏనుగు సుధాకర్‌నాయుడు, ఆయకట్టు అధ్యక్షుడు ఎల్లంటి శివారెడ్డి పాల్గొన్నారు. వైకాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నేదురుమల్లి పద్మనాభరెడ్డి నివాసంలో కూడా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలిరెడ్డిపాలెంలో సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి, ఎంపీపీ పాపారెడ్డి సునీతమ్మ నివాసంలో కూడా నూతన సంవత్సర సంబరాలను జరిపారు.

నాయకులకు శుభాకాంక్షలు

చెన్నూరు(గూడూరుగ్రామీణం) : గూడూరు మండలం చెన్నూరుకు చెందిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి చేవూరు విజయమోహన్‌రెడ్డికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో తెదేపా నాయకులు అల్లి గోవర్దన్, ఎంపీటీసీ సభ్యుడు చిరంజీవి ఉన్నారు.

● గూడూరు పట్టణానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు కోడూరు శ్రీనివాసులురెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, నెల్లటూరుకు చెందిన తెదేపా నాయకులు భాస్కర్‌రెడ్డి, విందూరుకు చెందిన జడ్పీటీసీ సభ్యురాలు పద్మ, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లురాజులను పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చిల్లకూరు మండల కార్యాలయంలో..

చిల్లకూరు : చిల్లకూరులోని మండల కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ వీరబోయిన రమాదేవి కేకు కోసి అందరికీ పంచిపెట్టారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.విజయేంద్రకుమార్, ఏవో వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు అన్నం మునిశేఖర్, సూళ్లూరు లక్ష్మీదేవమ్మ, ఓడూరు సర్పంచి పి.శ్రీరామచంద్రయ్య, తెదేపా బీసీ సెల్ నాయకుడు శ్రీనివాసులు, తెదేపా మండల ఉపాధ్యక్షుడు యనమల ప్రభాకర్ పాల్గొన్నారు.


చిల్లకూరు, కేక్ కోస్తున్న ఎంపీపీ రమాదేవి


గూడూరులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. స్థానిక గమళ్లపాళెంలోని తెదేపా కార్యాలయంలో సోమవారం నాయకులు, కార్యకర్తల మధ్య నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, కౌన్సిలర్లు చెంచు రామయ్య, శివకుమార్, శ్రీనివాసులు, కల్పన, అస్మా, శ్రీదేవి, ఆర్డీఓ అరుణ్‌బాబు పాల్గొన్నారు.

ఆలయాలు, చర్చిలు కిటకిట

ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



అలంకరణలో వినాయకుడు..ముత్యాల చీరలో కొలువుదీరిన ముత్యాలమ్మ

కోట, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆలయాలు, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. చర్చిల్లో మతగురువులు దైవసందేశం వినిపించారు. ఏసుప్రభువు పాటలను ఆలపించారు. విద్యానగర్, కోట, చెందోడు, గూడలి, చంద్రశేఖరపురం, చిట్టేడు, కేశవరం, కొత్తపట్నం, కొత్తపాళెం, తిన్నెలపూడి, సిద్ధవరం, కర్లపూడితోపాటు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విద్యానగర్, కోట, శ్యాంసుందరపురం, గూడలిల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.


ప్రత్యేక పూలాంకరణలో సాయిబాబా

వాకాడు: మండలంలోని వాకాడు, యర్రగాటపల్లి, పంత్రంగం, కాశీపురం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో సోమవారం రుద్రాభిషేక పూజలను భక్తులు నిర్వహించారు.

మల్లాం(చిట్టమూరు): చిట్టమూరు మండలంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మల్లాం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. యాకసిరి తిప్పపైన వెలసిన గౌరీ సమేత భూపతేశ్వరస్వామి, ఆరూరులోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం, మెట్టు సోమేశ్వరస్వామి, గునపాడు వాల్మీకినాథస్వామి, చిట్టమూరులోని రామలింగేశ్వరస్వామి ఆలయాల్లోనూ భక్తులు పూజలు నిర్వహించారు.

అమ్మవార్లకు అలంకార శోభ

చిల్లకూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తూర్పుకనుపూరులో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ముత్యాల చీర అలంకరణలో అమ్మవారు భక్తులకు కనువిందు చేశారు. చిల్లకూరు గ్రామదేవత దేశమ్మ ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి అభిషేకాలు, సహస్రనామార్చన, ప్రసాద వినియోగం, తదితర పూజలను ఆలయ అర్చకులు రంగనాథ్ శాస్త్రోక్తంగా జరిపారు.

గూడూరుగ్రామీణం : గూడూరు పట్టణంలో యువత, ప్రజలు కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. ఒకటి, రెండో పట్టణ ప్రాంతాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా సీఐ సుబ్బారావు, ఎస్ఐ నరేష్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

● గూడూరు పట్టణంలోని ప్రసన్నవెంకటేశ్వర స్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరీ, రాజరాజేశ్వరీ,


పూజలందుకొంటున్న చిల్లకూరు గ్రామదేవత దేశమ్మ

గంగమ్మ, నారాయణమ్మ, మహాలక్ష్మమ్మ, సాయిబాబా మందిరం, కోదండరామాంజనేయస్వామి, రైల్వే గేటు వద్ద ఉన్న వినాయక గుడి, రెండో పట్టణంలోని మహాలక్ష్మమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


విద్యానగర్‌లోని చర్చిలో ప్రబోధం చేస్తున్న క్రైస్తవ మతగురువు

అలరించిన నృత్య ప్రదర్శనలు

వెంకటగిరి, న్యూస్‌టుడే : నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని హరిహర క్షేత్రం వద్ద సోమవారం రాత్రి చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. కర్ణకమ్మ వీధిలోని ఆలయం వద్ద పలు భక్తిగీతాలు, సినీ గీతాలకు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. పోటాపోటీగా చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేశారు. వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. తూర్పువీధిలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన మిమిక్రీ, ఇంద్రజాల ప్రదర్శన, మాట్లాడే బొమ్మ ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

మోటారు సైకిలిస్టుకు గాయాలు

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం బిరదవాడ వద్ద సోమవారం ఉదయం మోటారుసైకిలిస్టుకు గాయాలయ్యాయి. స్థానిక మునిరత్నంనగర్‌కు చెందిన వీరయ్య అనే వ్యక్తి మోటారుసైకిల్‌పై వేగంగా పోతూ వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో గాయపడ్డాడు. 108 సిబ్బంది చేరుకుని క్షతగాత్రునికి సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు చేయించారు.

‘రుద్రవరం ఘటన అమానుషం’

వెంకటగిరి, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో ఎస్సీకాలనీ వారిని సాంఘిక బహిష్కరణ చేయడం చాలా అమానుషమైన చర్య అని జిల్లా ఎస్సీ, ఎస్టీ వేధింపుల పర్యవేక్షణ కమిటీ సభ్యుడు రాపూరు శ్రీనివాసులు ఓ ప్రకటనలో ఖండించారు. అంత్యక్రియల కోసం గుంట తీయలేదనే నెపంతో తాగునీరు, చౌకదుకాణంలో సరకులు ఇవ్వకుండా నిలిపేయడం దారుణమన్నారు. ఆధునిక సమాజంలో ఇలాంటి చర్యలు మాయని మచ్చ అన్నారు. దండోరా వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనల పట్ల ఐక్య ఉద్యమాలు చేపడతామన్నారు.

6 నుంచి ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు

వెంకటగిరి, న్యూస్‌టుడే : ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు సుబ్బరాయుడు తెలిపారు. మండలంలోని చెలికంపాడు గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికి తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ వద్ద ఈ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వర్గీకరణ కోసమే కాకుండా ప్రస్తుతం నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ తరలిరావాలన్నారు. నేతలు పరశురాం, వెంకటయ్య, శ్రీనివాసులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కండలేరు నీటిమట్టం

చెన్నైకి చేరిన గంగ

కండలేరు డ్యాం(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం కండలేరు జలాశయంలో రోజు రోజుకీ నీటిమట్టం తగ్గుముఖం పడుతుంది. సోమవారానికి 69.850 మీటర్లకు పడిపోయింది. దీంతో జలాశయంలో 17.212 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు కండలేరు ఇంజినీర్లు తెలిపారు. కండలేరు నుంచి తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం సాయిగంగ కాలువకు రెండు వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఇందులో చెన్నైకి సోమవారం సాయంత్రానికి 60 క్యూసెక్కుల నీరు చేరిందని కండలేరు ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి. జలాశయం మొదటి బ్రాంచి కాలువకు 50 క్యూసెక్కుల లెక్కన విడుదల చేస్తున్నారు. ఎడమకాలువకు ఎత్తిపోతల పథకం ద్వారా 180 క్యూసెక్కులు, లోలెవెల్ స్లూయిస్ ద్వారా పంటల సాగు అవసరాల నిమిత్తం మరో 170 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పికప్ ఏరు ద్వారా(పిన్నేరు వాగు)150 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఈ నీళ్లు చెన్నై, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి, పొదలకూరు, చేజర్ల, మనుబోలు, వెంకటాచలం, నెల్లూరు గ్రామీణం మండలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదలవుతున్నాయని కండలేరు ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి.

కోవూరు

క్యాలెండర్ ఆవిష్కరణ

కోవూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని గుర్రం శ్రీరాములుశెట్టి కల్యాణ మండపంలో పంచాక్షరి బ్రాహ్మణ జాగృతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముగ్గుల పోటీలో విజేతలైన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు భవానీప్రసాదరావు, నాయకులు బాలసుబ్రహ్మణ్యం, రాధాకృష్ణమూర్తి, నారాయణమూర్తి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

ముదివర్తి(విడవలూరు), న్యూస్‌టుడే: మండలంలోని ముదివర్తి హరిజనవాడలో అంబేడ్కర్ నూతన విగ్రహావిష్కరణ సోమవారం జరిగింది. వైకాపా మండల నాయకులు కొండూరు వెంకటసుబ్బారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను వివరించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



బుచ్చి పంచాయతీ కార్యాలయంలో పింఛన్‌దారులు, అధికారుల వేడుకలు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలు దాటగానే యువకులు బుచ్చిరెడ్డిపాళెంలోని పురవీధుల్లో మోటారుసైకిళ్లపై హ్యాపీ న్యూయర్ అంటూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా తిరిగారు. ఒకొరికొకరు ఎదురైనప్పుడు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పలువురు కింది స్థాయి అధికారులు ఉన్నతాధికారులకు పండ్లు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బుచ్చిలోని పంచాయతీ కార్యాలయంలో పింఛన్‌దారుల కోసం పంచాయతీ పాలకులు రెండు కేజీల కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి ఆరోగ్యం బాగుండాలని దీవించారు. వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి స్నేహలత, కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది జయలక్ష్మి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

కొడవలూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా తిరుమలకు వెళ్లి శ్రీ వెంకటేశ్వరస్వామిని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ప్రజలందరికీ వారు చేసే ప్రతి పనిలో విజయం సాధించాలని రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కోవూరు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు చెముకుల కృష్ణచైతన్య తదితరులున్నారు.

తెదేపా నాయకులు శుభాకాంక్షలు

కొడవలూరు: మండల తెదేపా నాయకులు సోమవారం ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్వగృహానికి చేరుకొని పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కోవూరు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపించాలని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేని సన్మానించిన వారిలో తెదేపా మండలాధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు జొన్నా శివకుమార్, జిల్లా బీసీ సెల్ నాయకులు నాశం ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు కేతు వెంకటరమణారెడ్డి, చెముకుల వెంకయ్య, మాగుంట సతీష్‌రెడ్డి, తెలుగు యువత మండలాధ్యక్షుడు గరికపాటి రాజేంద్ర, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు తువ్వర ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు పత్రా శ్రీనివాసులు, నాగేశ్వరావు, మాజీ సర్పంచి మణి, తలమంచి సొసైటీ అధ్యక్షులు కొల్లు శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేని సన్మానిస్తున్న అమరేంద్రరెడ్డి

అమరేంద్రరెడ్డికి ఘన సన్మానం

గుండాలమ్మపాళెం(కొడవలూరు) : తెదేపా మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డిని నూతన సంవత్సరం సందర్భంగా మండల నాయకులు సోమవారం ఆయన స్వగృహంలో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మండల ప్రజలకు ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నాగేశ్వరావు, జిలానీ తదితరులు పాల్గొన్నారు.



అమరేంద్రరెడ్డిని సన్మానిస్తున్న టీడీపీ నేతలు

వాసవీ క్లబ్‌లో..

నార్తురాజుపాళెం(కొడవలూరు) : మండలంలోని నార్తురాజుపాళెం గ్రామంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు కొణిజేటి శేషగిరిరావు కేక్ కోసి సభ్యులకు పంచిపెట్టారు. కార్యక్రమానికి ముందు శ్రీ వాసవీ మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో తమ సంస్థ తరఫున సేవాకార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంటామని శేషగిరిరావు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆసంఘ నాయకులు పేరకం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పడుగుపాడు(కోవూరుగ్రామీణం): నూతన సంవత్సరం సందర్భంగా గ్రామాల్లో ప్రజలు వేడుకగా సంబరాలు చేసుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనా మందిరాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పడుగుపాడులోని నూతన తెలుగు బాప్టిస్టు సంఘం క్యాండిల్ లైట్, నాటికలు ప్రదర్శించారు. స్త్రీ సమాజానికి నాయకులు మోడేం ప్రద్యుమ్నకుమార్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న దంపతులు బహుమతులు పంపిణీచేశారు. పిల్లలు వివిధ వేషధారణలు ధరించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



స్త్రీ సమాజంలో సభ్యులకు బహుమతుల పంపిణీ

- కోవూరు మండలంలోని అల్లాజల ప్రసాదం వద్ద ఉన్న నిర్మల హృదయ ఛారిటబుల్ ట్రస్ట్‌లో తహశీల్దారు శీలం రామలింగేశ్వరరావు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ జీవితంలో లక్ష్యాన్ని పెట్టుకొని దానిని సాదించేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు దేవరాజన్, బ్యూలా క్రిష్టియానా తదితరులు పాల్గొన్నారు.

డైట్ కళాశాలలో..

పల్లిపాడు(ఇందుకూరుపేట) : మండలంలోని పల్లిపాడు డైట్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రధానాచార్యులు టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చాత్రోపాధ్యాయులకు ముగ్గుల పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

కోవూరు : నూతన సంవత్సర వేడుకలు పట్టణంలో ప్రజలు ఆనందోత్సాహాల నడుమ సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పలు ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారు జాము నుంచే బారులు తీరారు. శ్రీ కోదండరామస్వామి, శ్రీ కామాక్షిసమేత మల్లికార్జున స్వామి, వినాయకస్వామి, గ్రామదేవత నాగవరపమ్మ ఆలయం, శ్రీ షిర్డిసాయి మందిరాల్లో పూజలను చేశారు. యువత మోటారుసైకిళ్లపై తిరుగుతూ సందడి చేశారు. పట్టణంలోని శారాబిలాక్ సెంటినరీ తెలుగు బాప్టిస్ట్, సెంట్రల్ బాప్టిస్ట్ , మారనాత, ఎల్‌ఈఎఫ్, చర్చి ఆఫ్ గాడ్ తదితర చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యుడు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి కేక్ కోశారు. వేడుకల్లో ఇన్‌ఛార్జి ఎంపీపీ శ్రీకర్‌రెడ్డి, ఎంపీడీవో జాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక బాలికల వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థినులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.



కేక్‌ను కట్ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు చేజర్ల



అలరిస్తున్న విద్యార్థినుల నృత్యాలు



ఎస్-2 : స్క్రీన్-1 హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-1** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1** - టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

కోవూరు

మైథిలి- ఒక్కక్షణం
శ్రీనివాస- ఎంసీఏ

బుచ్చిరెడ్డిపాళెం

రాజ్‌కిషోర్.. ఎంసీఏ
జమీలామహల్.. ఒక్కక్షణం
నాజ్.. 2కంట్రీస్

బీచ్‌లో కోలాహలం

మైపాడు(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మండలంలోని మైపాడులో నూతన సంవత్సరం సందర్భంగా పర్యాటకులు పోటెత్తారు. జిల్లా నలు మూలల నుంచి భారీ ఎత్తున యువకులు వచ్చి సముద్రస్నానాలు చేసి ఉత్సాహంగా గడిపారు. దారి మొత్తం వాహనాలతో నిండిపోయింది. వేగంతో యువత బైకులు నడిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బలరామిరెడ్డి జాగ్రత్తలు తీసుకున్నారు. స్థానికంగా ఉన్న మల్లికార్జునస్వామిని దర్శించుకొని పూజలు చేశారు.

బీచ్‌లో పర్యాటకుల సందడి







కామాక్షి తాయికి నిర్వహించిన పూలంగి సేవ.. ఆలయంలో భక్తుల రద్దీ

ఆలయాల్లో పూజలు

బుచ్చిరెడ్డిపాళెం: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని గ్రామాల్లోని దేవాలయాలు భక్తులతో సోమవారం కిటకిటలాడాయి. జొన్నవాడలో వెలసియున్న శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయంలో అభిషేకాలు, పూలంగిసేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసింది. దర్శనం కోసం భక్తుల బారులుతీరారు. నెల్లూరుకు చెందిన అచ్యుత సుబ్రమణ్యం, వెంకటనారాయణ, చీదెళ్ల సత్యనారాయణ ఉభయకర్తలుగా వచ్చిన భక్తులకు 600 కిలోలు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కొడవలూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కొడవలూరులో మంగళవారం జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొంటారని తెదేపా మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

కోవూరు

యువకుడి రక్తదానం

చింతచెలిక(కొడవలూరు), న్యూస్‌టుడే: మండలంలోని చింతచెలిక గ్రామానికి చెందిన మీకోసం మేము ఫౌండేషన్ సభ్యులు భార్గవ సూర్య నూతన సంవత్సరం సందర్భంగా రక్తదానం చేసి తన సేవాభావాన్ని చాటారు. నెల్లూరు అపోలో వైద్యశాలలో మునిస్వామిరెడ్డి అనే వ్యక్తికి అత్యవసరంగా రక్తం కావాల్సి రావడంతో భార్గవసూర్య స్పందించి వెంటనే రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు పోసిన సునీల్‌కుమార్, చల్లకొలుసు కార్తీక్ మాట్లాడుతూ తమ సంస్థ ఎల్లపుడూ పేదప్రజలకు అండదండగా ఉంటుందని వివరించారు.

పరుగు వీరుడు.. స్కేటింగ్ రాకెట్

క్రీడల్లో రాణిస్తున్న శరత్, నిలిన్

ఒకరు పరుగు పందెంలో జాతీయస్థాయిలో .. మరొకరు రోలర్ స్కేటింగ్ పోటీలో రాష్ట్రస్థాయిలో మేటిగా రాణిస్తున్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న పలు క్రీడాపోటీలలో ఈ ఇద్దరు క్రీడాకారులు ఎంతో ప్రతిభను కనపరుస్తూ పతకాలను కైవశం చేసుకుంటున్నారు. వారే కోవూరులోని సెంట్ పాల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులైన శరత్‌చంద్ర, నిలిన్.


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (పాతచిత్రం)

కోవూరు, న్యూస్‌టుడే

నియోజకవర్గ కేంద్రమైన కోవూరు చుండుగుంట ప్రాంతానికి చెందిన హజరత్తయ్య, కల్యాణిల దంపతుల రెండో కుమారుడు శరత్‌చంద్ర ..సెంట్ పాల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి. తన సోదరుడు షణ్ముఖ శ్రీనివాస్ మేటి అథ్లెటిక్‌గా మంచి గుర్తింపు పొందాడు. అన్న స్ఫూర్తితోనే శరత్‌చంద్ర కూడా అథ్లెటిక్‌గా రాణించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నాడు. వ్యాయామ ఉపాధ్యాయుడు జాన్సన్ శిక్షణలో తొలిసారిగా 2016 సంవత్సరంలో ఏఏఎఫ్ఐ వారు నిర్వహించిన జిల్లాస్థాయి పరుగుపందెం పోటీలో అండర్ -14 విభాగంలో మంచి పరుగును లంఘించి విజేతగా నిలిచాడు. ఇక అటు నుంచి పరుగు పందెంలో తనకెవరు సాటిలేని విధంగా రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయస్థాయిలో ఎన్నో పోటీలలో పాల్గొని మంచి ప్రతిభను కనపరచాడు. 2016 సంవత్సరంలో ఆంధ్రా యూనివర్శిటీ విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో వంద మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్నాడు. అదేసంవత్సరం స్టీల్‌ప్లాంట్ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ (జాతీయ స్థాయి) పోటీలలో అండర్ -14 విభాగంలో వంద మీటర్ల పరుగుపందెంలో రాణించి అందరి చేత ప్రశంసలను అందుకున్నాడు. 2017 సంవత్సరం ఏసీసుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఖేలో ఇండియాలో వంద మీటర్ల పరుగుపందెంలో విజేతగా నిలిచాడు. కడపలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో వంద మీటర్ల పరుగు పందెంలో నాలుగో స్థానం, 4×100 మీటర్ల రిలేలో వెండి పతకాన్ని కైవశం చేసుకొన్నాడు. 2017 సంవత్సరం సెప్టెంబరు నెలలో జరిగిన జిల్లాస్థాయి అసోసియేషన్ మీట్‌లో వంద మీటర్ల పరుగు పందెంలో మొదటిస్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో రెండో స్థానం నిలిచాడు. అదేసంవత్సరం గుంటూరులోని నాగార్జున యూనివర్శిటీ రాష్ట్రస్థాయి పోటీలో వంద మీటర్ల పరుగుపందెంలో పాల్గొన్నాడు. 2017 సంవత్సరంలో నెల్లూరులోని ఏసీసుబ్బారెడ్డి స్టేడియంలో ఎస్‌జీఎఫ్ఐ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన అండర్ 16 ఎంపిక పోటీల్లో వంద, 200 మీటర్ల పరుగు పందెంలో నాలుగోస్థానం, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ స్టేట్‌మీట్‌లో అండర్ -16 విభాగంలో 4×100 మీటర్ల రిలేలో బంగారు పతకాన్ని సాధించాడు. నవంబరు 24 నుంచి 26వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన ఆల్‌ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ (జాతీయస్థాయి) పోటీలో వంద మీటర్ల పరుగుపందెంలో పాల్గొన్నాడు. అదేనెలలో ఏసీసుబ్బారెడ్డి స్టేడియంలో ఏపఎఫ్ఐ వారు నిర్వహించిన జూనియర్ సెలక్షన్స్ అండర్ 16 విభాగంలో వంద మీటర్లలో మొదటిస్థానం, 200 మీటర్లలో రెండోస్థానాన్ని కైవశం చేసుకొన్నాడు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జరిగిన జూనియర్ మీట్‌లో వంద మీటర్ల పరుగుపందెంలో పాల్గొని అందరిచే శభాష్ అనిపించుకున్నాడు. డిసెంబరు 28వతేదీన పల్లిపాడులో జరిగిన గ్రిగ్స్ పోటీలో 100, 200 మీ. లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్‌లో మొదటిస్థానంలో నిలిచారు. 400 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానంలో నిలిచారు. సెంట్రల్ గ్రిగ్స్ పోటీలలో పాల్గొననున్నారు.


పరుగు పోటీలో శరత్‌చంద్ర

నెల్లూరు నగరంలోని వారధి సెంటర్‌కు చెందిన జాన్సన్, వసుధారాణి దంపతుల రెండో కుమారుడు నిలిన్.. తండ్రి స్వతహాగా వ్యాయామ ఉపాధ్యాయుడు కావడం.. సోదరుడు మంచి క్రికెటర్‌గా ఎదిగి ఉండటం. . సహజసిద్ధంగా క్రీడాకారుల కుటుంబం కావడంతో నిలిన్ చిన్ననాటి నుంచే ఆటల్లో మేటిగా రాణిస్తున్నాడు. పాఠశాలలో ఖోఖో, కబడ్డీ తదితర ఆటలను ఆడుతున్న తన మనసంతా స్కేటింగ్ క్రీడ పైనే ఉండటంతో తన తండ్రి అయిన కోచ్ జాన్సన్‌కు తెలిపాడు. స్కేటింగ్‌లో శిక్షణ తీసుకునేందుకు నెల్లూరులోని స్కేటింగ్ పార్కులో చేరాడు. చేరిన కొద్దికాలంలోనే మంచి స్కేటర్‌గా ఎదగడంతో పాఠశాల స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొన్నాడు. 2017 అక్టోబరు 14 నుంచి 16 వరకు నెల్లూరులోని చిల్డ్రన్స్‌పార్కులో ఎస్‌జీఎఫ్ వారు నిర్వహించిన అండర్ -14 రోలర్ స్కేటింగ్‌లో ర్యాంక్ 1లో బంగారు పతకాన్ని, ర్యాంకు 2లో కూడా బంగారు పతకాన్ని సాధించారు. నవంబరు 4 నుంచి 6 వరకు విశాఖపట్నంలోని ఉడా పార్కులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని ర్యాంక్ 1 ఫైనల్స్‌కు చేరి ఐదో స్థానంలో నిలిచారు. నవంబరు 24, 25 తేదీలలో నెల్లూరులోని చిల్డ్రన్సుపార్కులో అసోసియేషన్ వారు నిర్వహించిన ఎంపిక పోటీలో అండర్ 16 విభాగంలో ర్యాంక్ 1, ర్యాంక్ 2, ర్యాంక్ 3లలో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సాధించాడు. డిసెంబరు 15 నుంచి 17వరకు విశాఖపట్నం ఉడాపార్కులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని మంచి ప్రతిభను చాటాడు. అనతికాలంలోనే స్కేటింగ్‌లో ఉత్తమ ప్రతిభను చూపుతున్న నిలిన్‌ను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థుల మన్ననలను అందుకుంటున్నాడు.


స్కేటింగ్ చేస్తున్న నిలిన్

జాతీయస్థాయిలో ఆడాలన్నదే లక్ష్యం

శరత్‌చంద్ర, నిలిన్, క్రీడాకారులు

భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాలన్నదే లక్ష్యంగా ముందుకెళుతున్నాను అంటున్నాడు శరత్‌చంద్ర.. జాతీయస్థాయిలో మంచి క్రీడాకారుడుగా గుర్తింపు పొందాలన్నదే ధ్యేయం అని నిలిన్ చెబుతున్నాడు.

కోవూరుకు 510 రేషన్‌కార్డుల మంజూరు

ఇనమడుగు(కోవూరుగ్రామీణం), న్యూస్‌టుడే: మండలానికి కేవలం 510 రేషన్ కార్డులు మాత్రమే మంజూరయ్యాయి. 1500లకు పైగా రేషన్ కార్డులు కావాలని ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. కేవలం 510 మాత్రమే మంజూరుకావడంతో ఎవరికి రేషన్ కార్డులు వచ్చాయో, ఎవరికి రాలేదో అర్థం కాక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యధికంగా కోవూరు గ్రామానికి 220, పడుగుపాడుకు 108, పాటూరుకు 19, పోతిరెడ్డిపాళేనికి 32, గంగవరానికి 21, ఇనమడుగుకు 55, వేగూరుకు 24, చెర్లోపాళేనికి 11, లేగుంటపాడుకు 19, మోడేగుంటకు ఒకటి చొప్పున మంజూరయ్యాయి. రాబోయే జన్మభూమి లోపు మరిన్ని కార్డులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం ఆధార్ కార్డులు ప్రతి ఒక్కరికీ ఉన్నాయని, రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ అమలులో ఉందని ఇక నకిలీ రేషన్ కార్డు వాడుకొనే అవకాశమే లేదని ప్రజలు తెలిపారు. ఇలాంటి సమయంలో దరఖాస్తులు చేసుకున్న అర్హులకు పూర్తిస్థాయిలో రేషన్ కార్డులు ఇచ్చినా ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఎక్కువ కోటా విడుదల చేయాల్సిన పనిలేదు. కానీ అర్హులైన వారికి తక్కువగా రేషన్ కార్డులు మంజూవటంతో ప్రజలు పెదవివిరుస్తున్నారు. గత జన్మభూమి కార్యక్రమంలో కూడా ఇదే సమస్యపై రాద్ధాంతాలు, నాయకులు, అధికారుల పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.

కొడవలూరు, న్యూస్‌టుడే: మండలానికి 566 రేషన్ కార్డులు నూతనంగా మంజూరైనట్లు మండల తహశీల్దారు షేక్ బషీర్ సోమవారం తెలిపారు. జన్మభూమి- మావూరు గ్రామసభల్లో అర్హులకు ఈ కార్డులను పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి

విడవలూరు, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి ప్రభుత్వం నిర్వహించే జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నాగరాజు కోరారు. ఈ సందర్భంగా సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం విడవలూరు పంచాయతీ కార్యాలయంలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో పాటు వివిధ శాఖల మండ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రజలు తప్పక హాజరు కావాలని కోరారు.


కళ్యాణ్‌రెడ్డిని కలిసిన గ్రామ కాపులు

పేదలకు దుస్తుల పంపిణీ

మైపాడు(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: మండలంలోని మైపాడులో యువ నేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వీకేఆర్ యువత పేదలకు దుస్తులు పంపిణీచేశారు. సోమవారం జరిగిన ఈకార్యక్రమంలో మైపాడు తూర్పు, పడమర, కృష్ణాపురం గ్రామ కాపులు కళ్యాణ్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా గ్రామంలో పలువురు నాయకులు, యువత స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు ప్రత్యేకంగా కోలాటాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి చార్ముడయ్య, ఎంపీటీసీ సభ్యులు సంగం వెంకయ్య, శ్రీహరికోట ప్రసాద్, భాజపా మండల అధ్యక్షులు మెట్టా శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఏటా క్రమం తప్పకుండా వీకేఆర్ యువత రక్తదానం, దుస్తుల పంపిణీ వంటి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

చక్కెర కర్మాగారంపై రైతన్నల ఆశలు



జిల్లాలో సహకార రంగంలో కోవూరులో ఏర్పాటైన చక్కెర కర్మాగారం తిరిగి ప్రారంభించాలని వేలాది మంది రైతులు కోరుతున్నారు. నష్టాలు వస్తున్నాయనినాలుగేళ్ల క్రితం దీన్ని మూసివేశారు. ఈ కర్మాగరం ఉన్న కాలంలో వేలాది మంది చెరకు రైతులు లబ్ధి పొందారు. ఎన్నికల హామీల్లో భాగంగా కర్మాగారాన్ని పునరుద్ధరిస్తామని నేతలు ఇచ్చిన హామీలు నెరవేరకపోగా కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులకు రావాల్సిన వేతనాలు నాలుగు సంవత్సరాలు దాటినా అందకపోవడంతో వారి కుటుంబాలు దయనీయ స్థితిలో ఉన్నాయి. జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్న కర్మాగారానికి పూర్వవైభవాన్ని తీసుకురావాలని ఇటు రైతులు, అటు కార్మికులు కోరుతున్నారు.

కోవూరు, న్యూస్‌టుడే

జిల్లాలో సహకార రంగంలో కోవూరు సహకార చక్కెర కర్మాగారానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామసమీపంలో 126 ఎకరాల విస్తీర్ణంలో 1977 సంవత్సరంలో నిర్మించారు. అప్పట్లో 1250 మెట్రిక్ టన్నుల చెరకును గానుగగా ఆడించే సామర్థ్యం ఉండగా 2002 సంవత్సరంలో 2500 మెట్రిక్ టన్నులకు పెంచారు. దీని కోసం ఎన్‌ఎఫ్‌డీసీ నుంచి రూ.10.50 కోట్లు, ఎస్‌డీఎఫ్ నుంచి రూ.4.70 కోట్లు కర్మాగార ఆదాయం నుంచి రూ.3 కోట్లతో విస్తరణ పనులను చేపట్టి ఆ సంవత్సరంలోనే గానుగను విజయవంతంగా ఆడించారు. ఆ తర్వాత కర్మాగారానికి వచ్చిన ఎండీల పుణ్యమా అంటూ ఏడాదికేడాదికి కర్మాగారం నష్టాల ఊబిలో కూరుకుపోయింది. ప్రభుత్వ సహకారం లోపించడంతో కర్మాగార పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. 2013 మార్చి 24న కర్మాగారాన్ని మూసివేశారు. దీంతో కార్మికులంతా వీధినపడ్డారు.

ప్రస్తుతం నడిపించాలంటే : కార్మికులకు నాలుగు సంవత్సరాల వేతనాల బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇందుకు సుమారు రూ.12 కోట్లు కావాల్సి ఉంది. మృతి చెందిన కార్మికులు, పదవీవిరమణ చేసిన కార్మికులకు చెల్లించాల్సిన పీఎఫ్ తదితర బకాయిలు రూ.17 కోట్లు అవసరమవుతాయి. కర్మాగారంలో గానుగ ఆడించాలంటే రూ.12 కోట్లు అవసరం కాగా చెరకు అభివృద్ధి, కూలీలకు నగదు చెల్లింపులు తదితర వాటికి కలిపి కోటి రూపాయలు అవసరమవుతాయి. ఈ మొత్తం కలిపితే సుమారు రూ.30 కోట్లు తక్షణం అవసరం. ఇటీవల నెల్లూరు, బుచ్చి, ముంబై రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరించడంతో కర్మాగారానికి చెందిన ఒకటిన్నర ఎకరా భూమిని దీనికి సేకరించి పరిహారంగా రూ.2 కోట్లు రానున్నాయి. కర్మాగారాన్ని పూర్వస్థితికి తీసుకు రావాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు, మంత్రులు కృషి చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కర్మాగారాన్ని ఆడించేందుకు నిధులను కేటాయించి పూర్వవైభవం తీసుకుని వచ్చేలా చూడాలని రైతులు, కార్మికులు వేడుకుంటున్నారు.

కనుమరుగైన చెరకు : కర్మాగారం ఏర్పాటుతో జిల్లాలో చెరకు సాగు ప్రారంభమైంది. సహకార రంగం కావడంతో రైతులకు గిట్టుబాటు ధరలు కూడా లభించాయి. నష్టాలు రావడంతో చక్కెర కర్మాగారం మూతపడింది. దీంతో చెరకు సాగు చేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాల్సి వచ్చింది. నీరు అందుబాటులో ఉన్న వారు వరి సాగు చేపట్టారు. లేనివారు మెట్ట పంటలు వేస్తున్నారు. దీంతో చెరకు కనిపించకుండాపోయింది.

నెల్లూరు

నేటి నుంచి 11 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అయిదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నెల్లూరు నగరంలోని స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టరు ముత్యాలరాజు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమి సమావేశాలతో పాటు సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమలు జరుగుతాయని పేర్కొన్నారు.

పాఠశాల్లో నూతన సంవత్సర సంబరాలు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే:నగరంలోని శ్రీ నేతాజీ పైలెట్ హైస్కూల్లో సోమవారం నూతన సంవత్సర సంబరాలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల అధినేత నేతాజీ సుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నరేంద్రరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వాణి, ప్రసన్న, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధవిద్యలో భళా!

కరాటేలో రాణిస్తున్న అభినయ్



కోచ్ వద్ద కరాటే నేర్చుకుంటూ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

చిరుతను మించిన వేగంతో ప్రత్యర్థులను హడలెత్తించే విన్యాసాలు అతని సొంతం.. చదువులో రాణిస్తూనే.. పట్టుదల, సాహసం, సంకల్ప బలంతో కరాటేలో జిల్లా, రాష్ట్ర హద్దులు దాటి జాతీయస్థాయి పోటీల్లో పతకాల పంట పండిస్తున్నాడు.

నెల్లూరునగరం బాలాజీనగర్ బ్యాంకు కాలనీకి చెందిన టి.నరేంద్రకుమార్, ప్రసన్నల దంపతుల కుమారుడు తుమ్మా అభినయ్ చిన్ననాటి నుంచే కరాటేపై మక్కువ పెంచుకున్నాడు. పిల్లాడి ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహమందించారు. హరనాథపురంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఓ వైపు చదువులో రాణిస్తూనే.. మరోవైపు కరాటేలో పతకాల పంట పండిస్తున్నాడు. తండ్రి నరేంద్రకుమార్ 'ఈటీవీ-2'లో గతంలో ప్రసారమైన 'నేరాలు ఘోరాలు' కార్యక్రమంలో ఎస్సై పాత్రను పోషించారు. తన తండ్రి పోషించిన పాత్రను ఆదర్శంగా తీసుకున్న అభియన్ పోలీసు ఉన్నతాధికారి కావాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నాడు.

సాధించిన విజయాలు

- 2010 నగర పురమందిరంలో కరాటే పోటీల్లో బంగారు పతకం కైవశం
- 2011 ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన కటా పోటీల్లో బంగారు పతకం
- 2011 గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన రాష్ట్ర స్థాయి కటాలో బంగారు పతకం
- 2011 ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్రస్థాయి కుమిటి పోటీలో బంగారు పతకం
- 2012 చిలకలూరిపేటలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో కటాలో బంగారు పతకం, కంకటాలో రజితం
- చెన్నైలో జాతీయస్థాయిలో జరిగిన కటాలో రజితం
- 2012 చెన్నైలో జరిగిన అంతర్జాతీయ కుమిటిలో కాంస్యం
- 2015 చిలకలూరిపేటలో జరిగిన జాతీయ స్థాయి కుమిటి పోటీల్లో రజితం, కటాలో కాంస్యం
- నెల్లూరులోని పురమందిరంలో జరిగిన జాతీయస్థాయి కటా, కుమిటిల్లో రజితాలు, వెపన్‌లో కాంస్యం
- 2016 విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయిలో జరిగిన వెపన్ పోటీల్లో రజితం, కటాలో బంగారు పతకం
- 2016-17 ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్‌లో జరిగిన జాతీయస్థాయి కటాలో కాంస్యం, కుమిటిలో రజితపతకం
- మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయిపోటీలో రజితం
- సత్యవేడులో జరిగిన రాష్ట్రస్థాయి కటాపోటీల్లో బంగారు పతకం, కుమిటిలో బంగారు పతకం
- 2017 ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి ఫైట్‌లో బంగారు పతకం
- పంజాబ్‌లో జరిగిన ఫైట్‌లో రజిత పతకం




బంగారు పతకాన్ని అందజేస్తున్న సినీనటుడు సుమన్..



చెన్నైలో జరిగిన కరాటే పోటీల్లో పతకాన్ని అందుకుంటూ..

పోలీసు అధికారి కావాలన్నదే లక్ష్యం

– తుమ్మా అభినయ్



చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పోలీసు అధికారి కావాలన్నదే నా లక్ష్యం. 2009 నుంచి కోచ్‌లు వి.శ్రీనివాసులు, వి.భరద్వాజ్‌రెడ్డిల వద్ద శిక్షణ తీసుకుంటున్నాను. మా నాన్న వేసిన పోలీసు అధికారి పాత్ర నాకు స్ఫూర్తినిచ్చింది.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: ప్రియురాలి ఇంట్లో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకుని మృతిచెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున రాజీవ్‌గాంధీకాలనీలో చోటుచేసుకుంది. రెండో నగర పోలీసుల కథనం మేరకు.. కోడూరుపాడుకు చెందిన ఇ.వెంకటేశ్వర్లు, జ్యోతి భార్యాభర్తలు. వీరికిద్దరు పిల్లలుండగా వెంకటేశ్వర్లు డ్రైవర్‌గా జీవనం సాగించేవారు. కొంత కాలం కిందట వెంకటేశ్వర్లు కుటుంబం సహా నగరంలోని రెండో నగర పోలీసుస్టేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ కాలనీకి వచ్చి చేరారు. అక్కడ వెంకటేశ్వర్లుకు పార్వతి అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఈ విషయం భార్య జ్యోతికి తెలియడంతో వారి నడుమ గొడవలు మొదలయ్యాయి. మూడు నెలల కిందట వెంకటేశ్వర్లు కుటుంబం తిరిగి కోడూరుపాడుకు వెళ్లిపోయింది. వెంకటేశ్వర్లు మాత్రం రాజీవ్‌గాంధీకాలనీలోని పార్వతి వద్దకు వచ్చి వెళుతుండేవారు. ఆదివారం రాత్రి వెంకటేశ్వర్లు పార్వతి ఇంటికి వచ్చారు. అక్కడ కొంత మంది మద్యం తాగి నృత్యాలు చేశారు. పార్వతి ఇంకొకరితో నృత్యం చేయడంపై ఆగ్రహించిన వెంకటేశ్వర్లు ఆమెను మందలించారు. అడిగేందుకు నీవెవరవని, ఇకపై తనను కలిసేందుకు రావద్దని ఇద్దరి మధ్య వాదనలు జరిగాయి. ఈ క్రమంలో పార్వతి ఇంట్లోనే వెంకటేశ్వర్లు నిద్రించారు. సోమవారం తెల్లవారుజామున ఆ ఇంట్లోనే వెంకటేశ్వర్లు ఉరివేసుకుని మృతి చెందాడు. రెండో నగర పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై వెంకట్రావు సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వేడుకల పేరుతో వికృత చేష్టలు

నెల్లూరు, జడ్పీ, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను అడ్డం పెట్టుకుని నెల్లూరు మూలాపేట ప్రాంతంలో రౌడీమూకలు వికృతచేష్టలతో స్వైరవిహారం చేశారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము దాకా అనేక ప్రాంతాలలో యథేచ్ఛగా తమ ఆగడాలను సాగించారు. రోడ్లపైనే మద్యం తాగి వీధిలైట్లను పగలగొట్టారు. కొన్నిచోట్ల డిష్ వైర్లను కూడా లాగేశారు. కోనేటిమిట్ట సెంటర్‌లో తమబైక్‌లతో డ్రైవింగ్ చేస్తూనే మద్యం తాగి వీరంగం సృష్టించారు. రెండు వర్గాలు యువకులు వ్యక్తిగత దూషణలకు దిగి వాదులాడుకున్నారు. సెల్‌ఫోన్‌లతో మహిళలను ఫొటోలు తీయడం.. ఇళ్లముందు ముగ్గులు వేసుకుంటున్న వారిని వేధించడం.. మోటారుబైక్‌లపై వేగంగా పెద్దశబ్దం చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం వంటివాటికి పాల్పడ్డారు. బ్రాహ్మణవీధి, కోనేటిమిట్ట, కొండదిబ్బ, రాజాగారివీధి ప్రాంతాలలో అల్లరిమూకలు తమ కెవరు అడ్డు లేరనేవిధంగా ప్రవర్తించారు.

ఉచిత వైద్య సేవలు

నెల్లూరు (సంక్షేమం) , న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా రంగనాయకులపేటలోని సాయిరామ్ క్లినిక్‌లో డాక్టర్ పి.రమేష్ ఉచితంగా వైద్య సేవలు అందచేశారు. ఈసందర్భంగా సోమవారం పలువురు పాఠశాలల విద్యార్థులు, స్థానికులు ఆయన్ని కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పూలు అందచేశారు. అధిక సంఖ్యలో రోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో మంగళవారం నుంచి నిర్వహించే అయిదో విడత 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమ నిర్వహణలో నిర్దేశించిన అంశాలు గ్రామ, మండలస్థాయి వరకు ఈనెల 11వ తేదీ వరకు రోజుకోక కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరు ముత్యాలరాజు, జేసీ ఇంతియాజ్, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లా అధికారులతోనూ ప్రత్యేకంగా సమీక్షించారు. కలెక్టరు స్పందిస్తూ జన్మభూమి నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయని, నిర్దేశించిన అంశాల ప్రకారం పక్కాగా నిర్వహించి జిల్లాలో విజయవంతం చేస్తామని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టరు ముత్యాలరాజు గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథక పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీవో పీబీకే మూర్తి, గృహనిర్మాణశాఖ పీడీ రామచంద్రారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ లావణ్యవేణి తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టరు, జేసీ, జేసీ-2



ఎస్-2 : స్క్రీన్-I హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I -** టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

ఎంపీహెచ్‌ఈవో, సీహెచ్‌వో డైరీ ఆవిష్కరణ

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో సోమవారం ఎంపీహెచ్‌ఈవో, సీహెచ్‌వో అసోసియేషన్ -2018 డైరీని డీఎంహెచ్‌వో వరసుందరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండ్లూరి విల్సన్ ఆధ్వర్యంలో నూతన డైరీలను డీఎంహెచ్‌వోకు అందజేసి.. కొత్త ఏడాది శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి నారాయణ రావు, కోశాధికారి పూర్ణచంద్రారావు, ఎన్జీవో నాయకులు ఆంజనేయ వర్మ, ఎంపీహెచ్‌ఈవోలు, సీహెచ్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో వరసుందరం

ఆధార్ కేంద్రాలు పెంచాలి

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: జిల్లాలో ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉన్న కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని మీసేవా కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర అర్బన్ మీసేవా అధ్యక్షుడు అనిల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జిల్లా సంయుక్త కలెక్టర్, మీసేవా అడిషనల్ డైరెక్టర్ ఎండీ.ఇంతియాజ్‌ను నూతన సంవత్సరం సందర్భంగా కలిసి మీసేవా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన మీసేవా నిర్వాహకులకు ఆధార్ పీఈసీ కేంద్రాల అనుమతి అందించాలని తెలిపారు.



సమస్యలు పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్‌ను కలిసిన మీసేవ సంఘ కార్యదర్శి



ఆకతాయిలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ఎక్కడికక్కడ దిగ్బంధం

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి నగరంలో ఘనంగా జరిగాయి. యువకులు ఉల్లాసం, ఉత్సాహంతో నూతన సంవత్సరాన్ని స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి 11 గంటల నుంచే నగరంలో యువత సందడి చేసింది. కార్లు, మోటారు సైకిళ్లపై తిరుగుతూ సందడి చేశారు. జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు నగరంలో బందోబస్తు నిర్వహించింది. ప్రధాన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు చేపట్టారు. ఎక్కడికక్కడ ఆంక్షలు విధించి వాహనాలను మళ్లించారు. రాత్రి 11.30 గంటల నుంచే పోలీసులు రంగంలో దిగారు. ప్రధాన కూడళ్లు గాంధీబొమ్మ, వీఆర్సీ సెంటరు, మద్రాసు బస్టాండు, ఆర్టీసీ బస్టాండు, హరనాథపురం, చిన్నపిల్లల పార్కు సెంటరు, మినీ బైపాసు రోడ్డు, తదితర ప్రాంతాల్లో గస్తీ నిర్వహించారు. స్పెషల్ పార్టీ, క్రైం పార్టీ, ఐడీ పార్టీలు నగరంలో పర్యటించాయి. సీఐ, ఎస్సై స్థాయి అధికారులు రోడ్లపైకి వచ్చి ఆకతాయిలను అడ్డుకున్నారు. మద్యం మత్తులో ఉన్న యువకులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటల వరకు తమ అదుపులో ఉంచుకొని వదిలేశారు. పలు ప్రాంతాల్లో పలువురు యువకులు బైకులపై విన్యాసాలు చేశారు. వీఆర్సీ సెంటరు వద్ద ఓ యువకుడు మీడియా ఫొటోగ్రాఫర్ (ఈనాడు కాదు)పై దాడి చేసేందుకు యత్నించాడు. గుర్తించిన సీఐ నాలుగో నగర సీఐ సుధాకర్‌రెడ్డిని ఆయన్ను అడ్డుకున్నారు.



యువకుల కేరింతలు

కేకులతో జల్సాలు..

అర్ధరాత్రి 12 గంటలు ముగిసేసరికి నగరంలో ఎక్కడ పడితే అక్కడ కేకులు కోసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ప్రధాన కూడళ్లలో కార్లపై కేకులు ఏర్పాటు చేసుకొని ఆనందాలతో గడిపారు. మరికొంత మంది బైకులపై తిరుగుతూ కేకలు వేశారు. హ్యాపీ న్యూఇయర్ అంటూ కేరింతలు కొట్టారు. పలువురు ఇళ్లల్లో సైతం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

హరనాథపురం నాలుగో వీధిలో గొడవలు.. : మద్యం మత్తులో పలువురు యువకులు గొడవలకు దిగారు. రెండు వర్గాలకు చెందిన వారు ఒకరికొకరు దాడికి దిగారు. దాంతో ఆ ప్రాంతం గందరగోళం నెలకొంది. స్థానిక హరనాథపురం నాలుగో వీధిలో వందల సంఖ్యలో యువకులు దాడులకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు బూతుల పురాణంతో గొడవలకు దిగారు. పలువురికి రక్త గాయాలయ్యాయి. నాలుగో నగర సీఐ సుధాకర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ఆకతాయిలను చెల్లాచెదురు చేశారు.



విన్యాసం చేస్తున్న యువకుడు

నూతన సంవత్సరం అందరికీ కలిసి రావాలి : ఎంపీ

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం అన్ని వర్గాల వారికి కలిసి రావాలని, ప్రతిఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని నెల్లూరు పార్లమెంటు సభ్యుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏసీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ డైరీని ఆవిష్కరించారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా కిలారి తిరుపతినాయుడు, కార్యదర్శిగా న్యాయవాది గుడుగుంట వేణుగోపాల్, కోశాధికారిగా పి.సత్యం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో రాఘవేంద్రశెట్టి, శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాస కుమార్, శేషగిరిరావు, శేఖర్, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న నెల్లూరు ఎంపీ, అసోసియేషన్ సభ్యులు

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే : నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నగర వ్యాప్తంగా ఉన్న పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. నగరంలోని దిలోన్ స్టార్ తెలుగు బాప్టిస్టు చర్చి, డౌనీహాలు, మూలాపేట సెకండ్ బాప్టిస్టు చర్చి, రోమన్‌క్యాథలిక్ చర్చి, తదితర చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పెద్దఎత్తున క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. భక్తులనుద్దేశించి పాస్టర్లు దైవ సందేశం అందించారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. వీటిలో దైవసందేశంతో కూడిన వాగ్దానాలను భక్తులకు అందజేశారు.



దిలోన్‌స్టార్ తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రార్థన చేస్తున్న పాస్టర్ రెవరెండ్ సాలి ఇమ్మానుయేల్



ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు
మంత్రి నారాయణ

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పట్టుదల, కృషి ఉన్నట్లయితే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని అపోలో ఆసుపత్రి సమీపంలో రత్నం మెడికల్ అకాడమీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవీ.రత్నం తనకు ఆదర్శప్రాయుడని, విద్యాసంస్థలవైపు నన్ను ప్రోత్సహించిన వ్యక్తి అని తెలిపారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే తాను పట్టుదలతో చదివి ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. విద్యార్థులు చదువుల్లో రాణించినప్పుడు వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. బేసిక్స్, ఫండమెంటల్స్ నేర్చుకోవాలని వీటి ద్వారా మంచి మార్కులు సాధిస్తారని తెలిపారు. అనంతరం మంత్రి నారాయణ, కేవీ.రత్నంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల డైరెక్టర్ వేణుగోపాల్, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్, రఘుపతినాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మంత్రి నారాయణ, రత్నం విద్యాసంస్థల అధినేత కేవీ.రత్నంను సన్మానిస్తున్న దృశ్యం

కళాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సాంస్కృతికం, న్యూస్‌టుడే: కళాకారులందరూ ప్రతిభను ప్రదర్శించి రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రత్యేక గుర్తింపును తెచ్చుకోవాలని కళాసంఘాల గౌరవాధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ట్రంకురోడ్డులోని కార్యాలయంలో సోమవారం కళాకారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కళాకారులందరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లను వారికి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్యనటుడు దోర్నాల హరిబాబు, అమీర్‌ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు అమీర్‌జాన్, విశాలాక్షి వృద్ధాశ్రమం నిర్వాహకులు కోసూరు రత్నం, వల్లకవి వెంకటసుబ్బారావు, ఆర్కెస్ట్రా, డాన్సు, ఫొటోగ్రాఫర్సు సంఘాల నాయకులు, కళాకారులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.





వేడుకల్లో కేకు కోస్తున్న కృష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ ద్వారకానాథ్

ఉద్యోగుల భాగస్వామ్యంతో గ్రంథాలయాల అభివృద్ధి : నూతన సంవత్సరం గ్రంథాలయ ఉద్యోగులు జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు కోరారు. బీవీ నగర్‌లోని ఆయన నివాసంలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్‌చేయించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని ప్రజలకు గ్రంథాలయాలను చేరువచేయాల్సిన బాధ్యతను గుర్తుచేశారు. ఉద్యోగులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలి : నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని డిప్యూటీ మేయర్, అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రామచంద్రాపురంలోని ఆయన నివాసంలో కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనకు ఆర్యవైశ్య సంఘాల ప్రముఖులు, మహిళలు, స్థానికులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కెమెరామెన్‌పై దాడి కేసు నమోదు

బాలాజీనగర్ క్రైం, న్యూస్‌టుడే: చిన్నపిల్లల పార్కులో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నూతన సంవత్సర వేడుకలను చిత్రీకరిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్‌పై దాడిచేసి గాయపరిచిన ఈవెంట్ ఎలక్ట్రీషియన్ అశోక్‌పై సోమవారం కేసు నమోదు చేశామని బాలాజీనగర్ ఎస్.ఐ. భాస్కరయ్య తెలిపారు. స్టూడియో ఎన్ కెమెరామెన్ పరమేష్ చిన్నపిల్లల పార్కులో జరుగుతున్న వేడుకలను సోమవారం రాత్రి చిత్రీకరిస్తుండగా ఎలక్ట్రీషియన్ అశోక్ సెల్‌ఫోన్‌లో కార్యక్రమాన్ని చిత్రీకరిస్తూ ఇబ్బంది కలిగించాడు. దీంతో పక్కకి తప్పుకోమన్న కెమెరామెన్‌తో గొడవపడ్డాడు. అక్కడితో ఆగకుండా కార్యక్రమం పూర్తయి బయటికి వస్తున్న కెమెరామెన్‌పై మరి కొందరితో కలిసి దాడిచేసి గాయపరిచారు. దీంతో కెమెరామెన్ పరమేష్‌కు గాయాలయ్యాయి. చికిత్సకోసం వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్‌లు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని దాడిచేసిన వ్యక్తిపై ఫిర్యాదుచేశారు. ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఎస్.ఐ భాస్కరయ్య తెలిపారు.

అవార్డు రావడం జిల్లాకు గర్వకారణం

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: సర్వశిక్షా అభియాన్‌లో ఏఎస్‌వోగా పనిచేస్తున్న పీవీ.రమేష్‌ను సోమవారం ఎస్ఎస్ఏ పీవో విశ్వనాథ్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఇటీవల వరంగల్‌లో జరిగిన మ్యాథ్స్ జీనియస్ జాతీయ స్థాయి పోటీల్లో రమేష్‌కు ఎక్స్‌లెన్స్ ఇన్ మ్యాథ్‌మాటిక్స్ అవార్డు అభించిందని తెలిపారు. ఈ అవార్డు రావడం జిల్లాకు ఎంతో గర్వకారణమని తెలిపారు. మన్ని అవార్డులు పొంది జిల్లాకు సర్వశిక్షా అభియాన్ కార్యాలయానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో హమీద్, సీఎంవో శ్రీనివాసులు, ఏఎల్ఎస్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి అవార్డు పొందిన ఎస్ఎస్ఏ ఏఎస్‌వో రమేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నాణ్యమైన బోధనతో మెరుగైన సమాజం

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) డైరీని సోమవారం జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం ద్వారా సమాజానికి అవసరమైన ఉత్తమ పౌరులను అందించడంతోపాటు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పూట్ల రఘు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం వేణుగోపాల్ , ఇతర ప్రతినిధులు పూడి రాజ్యలక్ష్మి, జి.శ్రీనివాసులు, జిల్లా ట్రెజరర్ తిరుపతయ్య, కోలా కిరణ్ కుమార్, సుబ్బరాయుడు, తిరుపతయ్య, పెంచలయ్య, రాజయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



బహుజన టీచర్స్ ఆసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు,బీటీఏ నేతలు

అందరూ బాగుండాలి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


మంత్రులు సోమిరెడ్డి, నారాయణకు పుష్పగుచ్ఛమిస్తున్న కలెక్టర్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా మంత్రులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులందరూ సోమవారం కొత్త సంవత్సర వేడుకల్లో మునిగిపోయారు. జిల్లా మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ నగరంలోని వారి స్వగృహాల్లో అందుబాటులో ఉండటంతో అటు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వారిని కలసి పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, స్వీట్లు, పండ్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు, అన్ని శాఖల అధికారులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టరు ముత్యాలరాజు జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, జిల్లా ప్రజలకు నగరంలోని క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉన్నారు. వారందరూ పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో వచ్చి ఆయనకు శుభాకాంక్షలు పేర్కొన్నారు. జేసీ ఇంతియాజ్, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, ఇతర అధికారులు ఆయన్ను కలిశారు. నాయుడుపేట పాత బస్టాండు వద్దనున్న నక్కలోళ్లు పెద్ద సంఖ్యలో బంగ్లాకు వచ్చి కలెక్టరును కలిసి తమ సంప్రదాయ పద్ధతిలో ఆయన్ను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

● ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర మాగుంటలేఅవుట్‌లోని తన ఇంట్లో అందుబాటులో ఉండటంతో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి నాయకులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆయన్ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా కావలి నియోజకవర్గంలోని రైతులు, మత్స్యకారులు ఆయన్ను కలిశారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని నగరంలోని అన్ని డివిజన్ల ప్రధాన నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ఇన్‌ఛార్జులు, అధ్యక్ష, కార్యదర్శులు, కార్పొరేటర్లు కలిసి పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు సినీనటుడు నందమూరి బాలకృష్ణ ఫోన్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని బాలకృష్ణ కోరినట్లు కోటంరెడ్డి పేర్కొన్నారు. కొత్త సంవత్సరం నుడాను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని బాలకృష్ణ సూచించారని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడును గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


పాఠశాలలో కేకు కోస్తున్న పి.డి. శ్రీనివాసరావు

మంచి పరివర్తనతో జీవనం సాగిద్దాం

నెల్లూరు(నగరపాలకసంస్థ) : మంచి పరివర్తన కలిగి నూతన ఏడాదిలో ఉన్నత జీవనం సాగించే దిశగా అందరూ ఆలోచన చేయాలని నగర మేయర్ అబ్దుల్ అజీజ్ కోరారు. సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని నగర ప్రజలకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక హరనాథపురంలోని ఆయన నివాసంలో వివిధ డివిజన్ల నుంచి ప్రజలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అధికారులు, కార్పొరేటర్లు, కార్మికులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ విద్యావంతులైన విద్యార్థులు ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన నిపుణతను రానురానూ కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువశాతం అర్హత ఉన్నా తక్కువ స్థాయి ఉద్యోగాలను తప్పని స్థితుల్లో చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే శ్రద్ధ, ఆసక్తిని కనబర్చి సబ్జెక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగూరు నారాయణను, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్రలను వారి నివాసాల్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ, ఢిల్లీరావు దంపతులు.. నుడా ఛైర్మన్ కోటంరెడ్డికి గజమాలతో సన్మానం

అంధుల పాఠశాలలో డ్వామా వేడుకలు

నెల్లూరు (సంక్షేమం) : జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు నూతన సంవత్సర వేడుకలు నెల్లూరులోని విశ్వభారతి అంధుల పాఠశాలలో సోమవారం నిర్వహించారు. డ్వామా పి.డి. శ్రీనివాసరావు కేక్‌కోసి పిల్లలకు అందచేశారు. తమ కింది స్థాయి సిబ్బంది పూలబొకేలతో, ఇతర బహుమతులతో తమకు శుభాకాంక్షలు తెలపాల్సిన అవసరం లేదని పి.డి. ముందుగానే సిబ్బందికి సూచించారు. దీంతో అందరు కలసి అంధుల పాఠశాలలో పిల్లల మధ్య వేడుకలు జరుపుకొన్నారు.


మేయర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నగర వాసులు

వైభవంగా అమ్మవారి యాగం

నెల్లూరు, (జడ్పీ), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మూలాపేట ప్రాంతంలో గల కంచికామాక్షితాయి చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో చండీ హోమం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా భక్తులు తరలివచ్చారు. భీమవరం నుంచి వేదపండితులు సోమేశ్వర శర్మ ఆధ్వర్యంలో నెల్లూరు వచ్చిన పండితుల బృందం సౌజన్యంతో ఈ హోమం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు సాయికిరణ్ స్వామి, మురళి, పలువురు అర్చకులు ముందుగా ఆ పరమశివునికి మహాతల్లి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి పట్టువస్త్రాలతో అమ్మవారిని చూడచక్కగా అలంకరించారు. అనంతరం కలశ పూజ సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఆ తర్వాత గణపతి హోమం, నవగ్రహ హోమాలను నిర్వహించారు. కార్యక్రమంలో 111 రకాల హోమద్రవ్యాలు, హోమంలో వేస్తూ పూజా కార్యక్రమాలు సాగాయి. ఆలయ మేనేజరు, కార్యనిర్వాహకురాలు నందకిషోర్ ,ఉషాకుమారిలు కార్యక్రమాలను పర్యవేక్షించారు.


అమ్మవారికి చండీ యాగం చేస్తున్న దృశ్యం

ఆత్మకూరు బస్టాండులో ఎస్‌బీఐ ఏటీఎం ప్రారంభం

నెల్లూరు (రవాణా), న్యూస్‌టుడే: నగరంలోని ఆత్మకూరు బస్టాండులో సోమవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం కేంద్రాన్ని ఆర్‌ఎం రవివర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రధాన బస్టాండులో ఇప్పటికే ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రం ఉందని, ఇక్కడ లేకపోవడంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం స్టేట్ బ్యాంకు అధికారులు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు టి. మధు, భక్తవత్సలరెడ్డి, కేవీ సత్యనారాయణ, బి.వి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్చిలోగా పార్కులకు మహర్దశ : మంత్రి

నెల్లూరు (బృందావనం), న్యూస్‌టుడే: నగరంలోని పార్కులకు మార్చిలోగా మహర్దశ పట్టనున్నట్లు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో మురళీ ఆర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, నగరపాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలు-2018 కార్యక్రామానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో మొత్తం 16 పార్కులు ఉన్నాయని, వీటిని మార్చి నెలాఖరులోగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామన్నారు. పార్కుల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. నగరంలో ఎన్ని పార్కులున్నా చిల్డ్రన్స్ పార్కుపై ప్రజల్లో ఆదరణ ఎక్కువగా ఉందన్నారు. దీని అభివృద్ధికి రూ.కోటి కేటాయించామన్నారు. ఇప్పటి వరకు రూ.40 లక్షలు ఖర్చు చేశారని, మిగతా రూ.60 లక్షల పనులు ఉన్నాయన్నారు. ఇవి చాలని పక్షంలో రూ.2 కోట్లు కేటాయించేందుకు నెల్లూరు వాసిగా తాను సిద్ధంగా ఉన్నానన్నారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన శింగంశెటి మురళీమోహన్‌ను, కమర్షియల్ ట్యాక్స్ ఉన్నతాధికారి కృష్ణమోహన్‌రెడ్డి, పాముల రమణయ్య, గీతామయి వృద్ధాశ్రమం నిర్వాహకులు పాండు, నగర పాలక సంస్థ అధికారులను మంత్రి సన్మానించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయంత్రం ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల నగర వాసులను ఉర్రూతలూగించాయి. పాడుతా తీయాగా విజేత సుగంధిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సినీ గీతాల కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. సినీ పాటలకు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, తెదేపా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనూరాధ, నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


జానపద నృత్యాలు చేస్తున్న రేలా రేలా బృందం

పార్టీల పేరుతో అశ్లీల నృత్యాలు

● అడ్డుకున్న పోలీసులపై నిర్వాహకుల దాడి

● అదుపులోకి ఏడుగురు యువతులు, 16 మంది నిర్వాహకులు

చిల్లమానుచేను(ఓజిలి), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పార్టీ పేరుతో అశ్లీల నృత్యాలు నిర్వహిస్తుండటమే కాకుండా అడ్డుకున్న పోలీసులపై నిర్వాహకులు ఎదురుదాడులకు పాల్పడిన ఘటన ఓజిలి మండలం చిల్లమానుచేనులో ఆదివారం అర్ధరాత్రి దాటాక చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు చిల్లమానుచేను సమీపంలోని పెన్వీర్ రొయ్యల కంపెనీలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కంపెనీ నిర్వాహకులు నెల్లూరు, విశాఖపట్నం నుంచి యువతీ, యువకులను పిలిపించి అశ్లీల నృత్యాలను నిర్వహిస్తున్నారని స్థానికులు కొందరు ఎస్పీ రామకృష్ణకు సమాచారం అందించారు. స్పందించిన ఆయన గూడూరు డీఎస్పీ రాంబాబును వెంటనే అక్కడకు వెళ్లి పరిశీలించి అశ్లీల నృత్యాలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో డీఎస్పీ రాంబాబు.. నాయుడుపేట సీఐ మల్లికార్జున్‌రావు, ఓజిలి ఎస్సై విజయ్‌కుమార్, ప్రత్యేక పోలీసు బృందంతో కలిసి కంపెనీలో దాడులు చేశారు. అక్కడ నిర్వాహకులు యువతీ యువకులతో నృత్యాలు చేయిస్తుండటంతో ఆయన వారిని అడ్డుకున్నారు. దీంతో కంపెనీ నిర్వాహకులు కొందరు తాము ఎలాంటి అశ్లీల నృత్యాలు నిర్వహించడంలేదని, కేవలం కంపెనీ సిబ్బంది కుటుంబ సభ్యులకు ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసి భోజన విందు మాత్రమే నిర్వహిస్తున్నామని పోలీసులతో వాదనకు దిగారు. అనుమతులు లేకుండా ఆర్కెస్ట్రా వంటి కార్యక్రమాలను నిర్వహించకూడదని పోలీసులు వివరించినా వారు వినిపించుకోకుండా వాదనకు దిగారు. నృత్యాలు చేస్తున్న ఏడుగురు యువతులతోపాటు మరో 17 మంది నిర్వాహకులను, కంపెనీ ప్రతినిధులను అదుపులోకి తీసుకోని ఓజిలి ఠాణాకు తరలించారు. అనుమతులు లేకుండా అశ్లీల నృత్యాలు నిర్వహించడంతో పాటు పోలీసుల విధులకు అడ్డుపడినందుకు ఏడుగురు యువతులతో పాటు, 16 మంది నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. నెల్లూరు, విశాఖపట్నం నుంచి యువతులను పిలిపించి అశ్లీల నృత్యాలు నిర్వహిస్తున్నారని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.


అదుపులోకి తీసుకున్న పెన్వీర్ కంపెనీ నిర్వాహకులు

ప్రధాన సూత్రధారిని తప్పించిన పోలీసులు

ఇదిల ఉండగా ప్రధాన సూత్రదారిని కేసులో నుంచి పోలీసులు తప్పించారు. దీంతో యువతులతోపాటు, నిర్వాహకులు పోలీసుల వైఖరిపై మండిపడ్డారు. గూడూరుకు చెందిన ఓ నిర్వాహకుడు ఈ పార్టీని నిర్వహించాడని ఆర్కెస్ట్రా పేరుతో యువతులను కూడా ఆయన మాట్లాడి తీసుకువచ్చాడని, పోలీసులు దాడులు జరిపినప్పుడు కూడా ఆయన తమతోనే ఉన్నాడని యువతులు, నిర్వాహకులు తెలిపారు. ఆయన పేరును మాత్రం కేసు నుంచి తప్పించారని వాపోయారు. ఉన్నతస్థాయి నాయకుల నుంచి ఒత్తిళ్లు రావడంతో ఆయన పేరును ఎఫ్‌ఐఆర్‌లో నమోదు చేయకుండా వదిలేశారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ఎస్సై విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా అదుపులోకి తీసుకున్న వారందరిపై కేసు నమోదు చేశామని, ఇంకా పూర్తిస్థాయిలో విచారణ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నెల్లూరు గ్రామీణం

నేటి నుంచి 11 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అయిదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నెల్లూరు నగరంలోని స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టరు ముత్యాలరాజు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమి సమావేశాలతో పాటు సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమలు జరుగుతాయని పేర్కొన్నారు.

పాఠశాల్లో నూతన సంవత్సర సంబరాలు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే:నగరంలోని శ్రీ నేతాజీ పైలెట్ హైస్కూల్లో సోమవారం నూతన సంవత్సర సంబరాలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల అధినేత నేతాజీ సుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నరేంద్రరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వాణి, ప్రసన్న, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధవిద్యలో భళా!

కరాటేలో రాణిస్తున్న అభినయ్



కోచ్ వద్ద కరాటే నేర్చుకుంటూ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

చిరుతను మించిన వేగంతో ప్రత్యర్థులను హడలెత్తించే విన్యాసాలు అతని సొంతం.. చదువులో రాణిస్తూనే.. పట్టుదల, సాహసం, సంకల్ప బలంతో కరాటేలో జిల్లా, రాష్ట్ర హద్దులు దాటి జాతీయస్థాయి పోటీల్లో పతకాల పంట పండిస్తున్నాడు.


నెల్లూరునగరం బాలాజీనగర్ బ్యాంకు కాలనీకి చెందిన టి. నరేంద్రకుమార్, ప్రసన్నల దంపతుల కుమారుడు తుమ్మా అభినయ్ చిన్ననాటి నుంచే కరాటేపై మక్కువ పెంచుకున్నాడు. పిల్లాడి ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహమందించారు. హరనాథపురంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఓ వైపు చదువులో రాణిస్తూనే. . మరోవైపు కరాటేలో పతకాల పంట పండిస్తున్నాడు. తండ్రి నరేంద్రకుమార్ 'ఈటీవీ-2'లో గతంలో ప్రసారమైన 'నేరాలు ఘోరాలు' కార్యక్రమంలో ఎస్సై పాత్రను పోషించారు. తన తండ్రి పోషించిన పాత్రను ఆదర్శంగా తీసుకున్న అభియన్ పోలీసు ఉన్నతాధికారి కావాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నాడు.

సాధించిన విజయాలు

- 2010 నగర పురమందిరంలో కరాటే పోటీల్లో బంగారు పతకం కైవశం
- 2011 ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన కటా పోటీల్లో బంగారు పతకం
- 2011 గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన రాష్ట్ర స్థాయి కటాలో బంగారు పతకం
- 2011 ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్రస్థాయి కుమిటి పోటీలో బంగారు పతకం
- 2012 చిలకలూరిపేటలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో కటాలో బంగారు పతకం, కంకటాలో రజితం
- చెన్నైలో జాతీయస్థాయిలో జరిగిన కటాలో రజితం
- 2012 చెన్నైలో జరిగిన అంతర్జాతీయ కుమిటిలో కాంస్యం
- 2015 చిలకలూరిపేటలో జరిగిన జాతీయ స్థాయి కుమిటి పోటీల్లో రజితం, కటాలో కాంస్యం
- నెల్లూరులోని పురమందిరంలో జరిగిన జాతీయస్థాయి కటా, కుమిటిల్లో రజితాలు, వెపన్‌లో కాంస్యం
- 2016 విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయిలో జరిగిన వెపన్ పోటీల్లో రజితం, కటాలో బంగారు పతకం
- 2016-17 ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్‌లో జరిగిన జాతీయస్థాయి కటాలో కాంస్యం, కుమిటిలో రజితపతకం
- మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయిపోటీలో రజితం
- సత్యవేడులో జరిగిన రాష్ట్రస్థాయి కటాపోటీల్లో బంగారు పతకం, కుమిటిలో బంగారు పతకం
- 2017 ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి ఫైట్‌లో బంగారు పతకం
- పంజాబ్‌లో జరిగిన ఫైట్‌లో రజిత పతకం

పోలీసు అధికారి కావాలన్నదే లక్ష్యం

– తుమ్మా అభినయ్



చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పోలీసు అధికారి కావాలన్నదే నా లక్ష్యం. 2009 నుంచి కోచ్‌లు వి. శ్రీనివాసులు, వి. భరద్వాజ్‌రెడ్డిల వద్ద శిక్షణ తీసుకుంటున్నాను. మా నాన్న వేసిన పోలీసు అధికారి పాత్ర నాకు స్ఫూర్తినిచ్చింది.



బంగారు పతకాన్ని అందజేస్తున్న సినీనటుడు సుమన్..



చెన్నైలో జరిగిన కరాటే పోటీల్లో పతకాన్ని అందుకుంటూ..

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: ప్రియురాలి ఇంట్లో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకుని మృతిచెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున రాజీవ్‌గాంధీకాలనీలో చోటుచేసుకుంది. రెండో నగర పోలీసుల కథనం మేరకు.. కోడూరుపాడుకు చెందిన ఇ. వెంకటేశ్వర్లు, జ్యోతి భార్యాభర్తలు. వీరికిద్దరు పిల్లలుండగా వెంకటేశ్వర్లు డ్రైవర్‌గా జీవనం సాగించేవారు. కొంత కాలం కిందట వెంకటేశ్వర్లు కుటుంబం సహా నగరంలోని రెండో నగర పోలీసుస్టేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ కాలనీకి వచ్చి చేరారు. అక్కడ వెంకటేశ్వర్లుకు పార్వతి అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఈ విషయం భార్య జ్యోతికి తెలియడంతో వారి నడుమ గొడవలు మొదలయ్యాయి. మూడు నెలల కిందట వెంకటేశ్వర్లు కుటుంబం తిరిగి కోడూరుపాడుకు వెళ్లిపోయింది. వెంకటేశ్వర్లు మాత్రం రాజీవ్‌గాంధీకాలనీలోని పార్వతి వద్దకు వచ్చి వెళుతుండేవారు. ఆదివారం రాత్రి వెంకటేశ్వర్లు పార్వతి ఇంటికి వచ్చారు. అక్కడ కొంత మంది మద్యం తాగి నృత్యాలు చేశారు. పార్వతి ఇంకొకరితో నృత్యం చేయడంపై ఆగ్రహించిన వెంకటేశ్వర్లు ఆమెను మందలించారు. అడిగేందుకు నీవెవరవని, ఇకపై తనను కలిసేందుకు రావద్దని ఇద్దరి మధ్య వాదనలు జరిగాయి. ఈ క్రమంలో పార్వతి ఇంట్లోనే వెంకటేశ్వర్లు నిద్రించారు. సోమవారం తెల్లవారుజామున ఆ ఇంట్లోనే వెంకటేశ్వర్లు ఉరివేసుకుని మృతి చెందాడు. రెండో నగర పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై వెంకట్రావు సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వేడుకల పేరుతో వికృత చేష్టలు

నెల్లూరు, జడ్పీ, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను అడ్డం పెట్టుకుని నెల్లూరు మూలాపేట ప్రాంతంలో రౌడీమూకలు వికృతచేష్టలతో స్వైరవిహారం చేశారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము దాకా అనేక ప్రాంతాలలో యథేచ్ఛగా తమ ఆగడాలను సాగించారు. రోడ్లపైనే మద్యం తాగి వీధిలైట్లను పగలగొట్టారు. కొన్నిచోట్ల డిష్ వైర్లను కూడా లాగేశారు. కోనేటిమిట్ట సెంటర్‌లో తమబైక్‌లతో డ్రైవింగ్ చేస్తూనే మద్యం తాగి వీరంగం సృష్టించారు. రెండు వర్గాలు యువకులు వ్యక్తిగత దూషణలకు దిగి వాదులాడుకున్నారు. సెల్‌ఫోన్‌లతో మహిళలను ఫొటోలు తీయడం.. ఇళ్లముందు ముగ్గులు వేసుకుంటున్న వారిని వేధించడం.. మోటారుబైక్‌లపై వేగంగా పెద్దశబ్దం చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం వంటివాటికి పాల్పడ్డారు. బ్రాహ్మణవీధి, కోనేటిమిట్ట, కొండదిబ్బ, రాజాగారివీధి ప్రాంతాలలో అల్లరిమూకలు తమ కెవరు అడ్డు లేరనేవిధంగా ప్రవర్తించారు.

ఉచిత వైద్య సేవలు

నెల్లూరు (సంక్షేమం) , న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా రంగనాయకులపేటలోని సాయిరామ్ క్లినిక్‌లో డాక్టర్ పి. రమేష్ ఉచితంగా వైద్య సేవలు అందచేశారు. ఈసందర్భంగా సోమవారం పలువురు పాఠశాలల విద్యార్థులు, స్థానికులు ఆయన్ని కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పూలు అందచేశారు. అధిక సంఖ్యలో రోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో మంగళవారం నుంచి నిర్వహించే అయిదో విడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమ నిర్వహణలో నిర్దేశించిన అంశాలు గ్రామ, మండలస్థాయి వరకు ఈనెల 11వ తేదీ వరకు రోజుకోక కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరు ముత్యాలరాజు, జేసీ ఇంతియాజ్, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లా అధికారులతోనూ ప్రత్యేకంగా సమీక్షించారు. కలెక్టరు స్పందిస్తూ జన్మభూమి నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయని, నిర్దేశించిన అంశాల ప్రకారం పక్కాగా నిర్వహించి జిల్లాలో విజయవంతం చేస్తామని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టరు ముత్యాలరాజు గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథక పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీవో పీబీకే మూర్తి, గృహనిర్మాణశాఖ పీడీ రామచంద్రారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ లావణ్యవేణి తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టరు, జేసీ, జేసీ-2

తెరపై ఈనాడు



ఎస్-2 : స్క్రీన్-I హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I -** టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

ఎంపీహెచ్ఈవో, సీహెచ్‌వో డైరీ ఆవిష్కరణ

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో సోమవారం ఎంపీహెచ్ఈవో, సీహెచ్‌వో అసోసియేషన్ -2018 డైరీని డీఎంహెచ్‌వో వరసుందరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండ్లూరి విల్సన్ ఆధ్వర్యంలో నూతన డైరీలను డీఎంహెచ్‌వోకు అందజేసి.. కొత్త ఏడాది శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి నారాయణ రావు, కోశాధికారి పూర్ణచంద్రారావు, ఎన్జీవో నాయకులు ఆంజనేయ వర్మ, ఎంపీహెచ్ఈవోలు, సీహెచ్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో వరసుందరం

ఆధార్ కేంద్రాలు పెంచాలి

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: జిల్లాలో ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉన్న కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని మీసేవా కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర అర్బన్ మీసేవా అధ్యక్షుడు అనిల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జిల్లా సంయుక్త కలెక్టర్, మీసేవా అడిషనల్ డైరెక్టర్ ఎండీ. ఇంతియాజ్‌ను నూతన సంవత్సరం సందర్భంగా కలిసి మీసేవా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన మీసేవా నిర్వాహకులకు ఆధార్ పీఈసీ కేంద్రాల అనుమతి అందించాలని తెలిపారు.



సమస్యలు పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్‌ను కలిసిన మీసేవ సంఘ కార్యదర్శి

నెల్లూరు గ్రామీణం

నూతన సంవత్సరం అందరికి కలిసి రావాలి : ఎంపీ

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం అన్ని వర్గాల వారికి కలిసి రావాలని, ప్రతిఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని నెల్లూరు పార్లమెంటు సభ్యుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏసీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.

స్కూటీని ఢీకొన్న బస్సు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: ముందుకెళ్తున్న స్కూటీని బస్సు ఢీకొనడంతో వ్యక్తి గాయాలపాలైన సంఘటన నగరంలోని బొల్లి నేని ఆసుపత్రి వద్ద చోటుచేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు. . స్థానికంగా మోటారు సైకిల్ మెకానిక్‌గా పనిచేసే పప్పు వెంకటేశ్వర్లు సోమవారం మధ్యాహ్నం తన స్కూటీపై వస్తున్నారు. ఈ క్రమంలో వెనక నుంచి వస్తున్న కోమిట్ల బస్సు స్కూటీని ఢీకొంది. దీంతో వెంకటేశ్వర్లుకు గాయాలయ్యాయి. బస్సు డ్రైవరును ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సౌత్ ట్రాఫిక్ ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

సమస్యల చింతారెడ్డిపాళెం!

❖ ఎక్కడిక్కడ మురుగు

❖ దోమల బెడద

చింతారెడ్డిపాళెం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం చింతారెడ్డిపాళెం ప్రాంతం సమస్యలకు నెలవుగా మారుతోంది. ఏళ్ల తరబడి చిన్నపాటి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.. ఎటుచూసినా ఏదో ఒక సమస్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే మార్గం..దారుణంగా ఉంది. నిత్యం రాకపోకలు సాగించే ఈ రోడ్డుపైన పెద్ద పెద్ద గుంతలు ప్రజలకు నరకం చూపుతున్నాయి. వాహనచోదకులు రాకపోకలు సాగించే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. నగరంలోని మురుగునీరంతా..ఈ ప్రాంతం ద్వారానే వెళుతోంది. దీంతో పలుచోట్ల మురుగు స్తంభించిపోతోంది. ఎక్కడపడితే అక్కడ తటాకాలుగా ఏర్పడుతున్నాయి. రోజుల తరబడి కదలకపోవడంతో.. దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. చింతారెడ్డిపాళెం నుంచి వావిలేటిపాడుకు పోయే మార్గంలో రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ మురుగునీరు చేరిపోయింది. ఇక్కడ మురుగునీరు పోయేందుకు అవుట్‌లెట్ సదుపాయం లేదు. దీంతో ఇక్కడ ఎప్పుడు చూసినా.. మురుగు అలానే ఉండిపోతోంది. సమస్యను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో దోమలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పలుచోట్ల తాగునీటి బోర్లు పనిచేయడం లేదు. మున్సిపాలిటీ నీరు.. రాని సమయంలో ఉపయోగపడాల్సిన ఇవి.. మరమ్మతులకు గురయ్యాయి. పలు చోట్ల కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.





దెబ్బతిన్న రోడ్డు.. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చేరిన మురుగునీరు



కాలువలో కదలని పూడికలు

జన్మభూమిలో ప్రతి సమస్య పరిష్కరించండి



మహిళతో మాట్లాడుతున్న గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు(ఇరిగేషన్)న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రయంలో ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అప్పుడే లక్ష్యం నెరవేరుతుందని గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మన ఎమ్మెల్యే మన ఇంటికి కార్యక్రమంలో భాగంగా కొండాయపాళెం హరిజనవాడ, నక్కల గుంట, దొమ్మరపాళెంలలో పర్యటించారు. గత మూడు సంవత్సరాల కాలంలో ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అందరికీ మిఠాయిలు పంచి అభినందనలు తెలిపారు. పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రోడ్లు, డ్రైన్లు , స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నామని స్థానికులు ఆయనకు వివరించారు. జన్మభూమి కార్యక్రమాన్ని పండుగలా చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి మాటను నిలపెట్టుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లూరు(వైద్యం), న్యూస్‌టుడే : నగరంలోని మాగుంటలేవుట్‌లో ఉన్న బాలాజీ టవర్స్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సింహపురి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ వినుత పాల్గొని రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరికీ వైద్యసేవలను అందించే దిశగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జనార్ధన్, క్యాంపు సమన్వయకర్తలు మధు, శీను, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ వినుత

నేటి నుంచి జన్మభూమి-మాఊరు

నెల్లూరు గ్రామీణం, న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలంలో మంగళవారం నుంచి ఈనెల పదో తేదీ వరకూ గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వసుమతి తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో కేటాయించిన గ్రామాల్లో కొనసాగుతుందని పేర్కొన్నారు. అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు. 2వ తేదీ కాకుపల్లి-1, మాదరాజుగూడూరు, 3న గొల్లకందుకూరు, సజ్జాపురం, 4న పాత వెల్లంటి, కొత్తవెల్లంటి, 5న పెనుబర్తి, కలివెలపాళెం, 6న సౌత్‌మోపూరు, 7నఉప్పుటూరు, కందమూరు, 8న ఆమంచర్ల, దొంతాలి, 9 న కొమ్మరపూడి, ములుముడి, 10న కొండ్లపూడి, దేవరపాళెం



స్వామివారికి పూజలు చేస్తున్న ఉషమ్మ

అయ్యప్పస్వామి సేవలో ఉపరాష్ట్రపతి సతీమణి

వేదాయపాళెం, న్యూస్‌టుడే: వేదాయపాళెంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవస్థానంలో సోమవారం భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సతీమణి ఉషమ్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. శ్రీస్వామి అయ్యప్ప సేవాసమాజం కార్యదర్శి జి.శేషగిరిరావు తదితర అర్చకులు ఆమెకు ఆలయం వద్ద సాదర స్వాగతం పలికారు. తొలుత ఆమె అయ్యప్పస్వామిని దర్శించి పూజలు చేసుకున్నారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో కొలువైన శ్రీగురువాయూర్ మహావిష్ణువు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆమె వెంట వచ్చిన భాజపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

మొగళ్లపాళెం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం సౌత్‌మోపూరు పరిధిలోని మొగళ్లపాళెంలో సోమవారం సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. జన్మభూమి కమిటీ సభ్యులు అన్నం సుబ్బారావు ఆధ్వర్యంలో వీటిని లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెదేపా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ పండగలను సంతోషంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అన్నం సుధాకర్, పముజుల సురేంద్ర, ఉప్పల జ్యోతి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న జన్మభూమి కమిటీ సభ్యులు అన్నం సుబ్బారావు

పొగాకు ఉత్పత్తులతో ప్రాణాంతక వ్యాధులు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని వీటిని నిషేధించాలని విశ్రాంత ఏసీపీ డీవీ.నాయుడు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని దర్గామిట్టలో నేషనల్ హ్యూమనిటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక ఉద్యమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల పలు ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. గంజాయి తరహా పొగాకును కూడా నిషేధించాలని డిమాండ్ చేశారు. వీటిని వాడడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని దీనిపై ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుట్టి కళాశాల డైరెక్టర్ లతీఫ్ కుట్టి, డ్వాక్రా విశ్రాంత ప్రాజెక్టు అధికారిణి కుసుమ కుమారి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వి.వేణుగోపాల్, ఫౌండేషన్ ఛైర్మన్ బాబు, డైరెక్టర్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేషనల్ హ్యూమనిటి ఫౌండేషన్ సభ్యులు

ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు తెదేపా నాయకుల శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న వెడిచెర్ల వెంకటేశ్వర్లుయాదవ్

కలివెలపాళెం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : *ఎమ్మెల్సీ బీద రవిచంద్రను సోమవారం నెల్లూరు గ్రామీణ మండలం కలివెలపాళెం తెదేపా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జన్మభూమి కమిటీ సభ్యుడు, మండల అధికార ప్రతినిధి వెడిచెర్ల వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.*

మంత్రిని కలిసిన కాపు నాయకులు

చింతారెడ్డిపాళెం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : కాపు సామాజిక వర్గం జిల్లా అధ్యక్షుడు చామకూరు హరగోపాల్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రి నారాయణను నెల్లూరు గ్రామీణ మండలం చింతారెడ్డిపాళెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రిని గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాప్, అరవింద్, చంద్రశేఖర్, ముని వెంకట బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని గజమాలతో సత్కరిస్తున్న చామకూరు హరగోపాల్, తదితరులు

సర్వేపల్లి

పేదలకు దుస్తుల పంపిణీ

నేలటూరు(ముత్తుకూరు), న్యూస్‌టుడే: నేలటూరులోని కృపాశక్తి ప్రార్థనా మందిరంలో సోమవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా రెవరెండ్ ఎలీషా క్రీస్తు సందేశాలను వినిపించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేకు కోశారు. దివ్యాంగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో టాటా ప్రాజెక్టు ప్రతినిధి ఎల్‌సీ రావు, హెచ్‌ఆర్ అధికారి ఉత్తమ్ పాల్గొన్నారు.

ఉల్లాసంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. వెంకటాచలంతోపాటు సర్వేపల్లి, కసుమూరు, కనుపూరు, నిడిగుంటపాళెం తదితర గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత యువత వీధుల్లోకి వచ్చి కేకులు కోసి, ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వెంకటాచలంలోని తెదేపా నాయకులు మంత్రి సోమిరెడ్డి చంద్రమెహన్‌రెడ్డిని గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని వైకాపా నాయకులు ఎంమ్మెల్యే కాకాణికి శుభాకాంక్షలు తెలిపారు.




వెంకటాచలం: వీఎస్‌యూ డైరి ఆవిష్కరిస్తున్న వీసీ వీరయ్య, మంత్రి సోమిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

వీఎస్‌యూలో డైరి ఆవిష్కరణ

కాకుటూరులోని విక్రమసింహపురి విశ్వవిద్యాలయంలో ఉపకులపతి వీరయ్య కేక్ కోసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వీఎస్‌యూ నూతన డైరీని ఆవిష్కరించారు. వీరయ్య మాట్లాడుతూ వీఎస్‌యూతో పాటు అనుబంధ కళాశాలల్లో ఈ ఏడాది ఉపాధి కోర్సులు ప్రారంభించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వీరయ్య, వీఎస్‌యూ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్‌లో అందె ప్రసాద్, జవహర్‌బాబు, పీఆర్వో వీరారెడ్డి, కావలి పీజి కేంద్ర ప్రత్యేక అధికారి వెంకటరావు, కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్ సాయి ప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సుజయ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మనుబోలు: నూతన సంవత్సరం వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువత వాడవాడలా కేకులు కోసి నూతన సంవత్సరం సంబరాలను జరుపుకున్నారు. చిన్నారులు తోటి స్నేహితులకు గ్రీటింగ్ కార్డులు ఇస్తూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోడూరు(తోటపల్లిగూడూరు) : నూతన సంవత్సరం సందర్భంగా తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు బీచ్ ఆదివారం సందర్శకుల రద్దీతో కోలాహలంగా మారింది. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. యువకులు అధిక సంఖ్యలో తరలిరావడంతో తీరంలో సందడి వాతావరణం నెలకొంది.

చిన్నచెరుకూరు(తోటపల్లిగూడూరు) : మండలంలోని ఆయా ప్రార్థనా మందిరాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నచెరుకూరు రక్షణసైన్య ప్రార్థనా మందిరంలో సర్పంచి సురేంద్రరెడ్డి కేక్ కట్ చేశారు. దైవసేవకురాలు కరుణ దైవ సందేశం వినిపించారు. కోడూరు తీరంలోని వేళాంగణీ మందిరంలోనూ ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కోడూరు : సందర్శకుల రద్దీతో కోడూరు సముద్ర తీరం..



చిన్నచెరుకూరు ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే...

సంప్రదించవలసిన వాట్సప్ నెంబర్లు :

వెంకటాచలం : 98484 05788
ముత్తుకూరు : 98661 64055
మనుబోలు : 92487 88415
తోటపల్లిగూడూరు : 98490 64654
పొదలకూరు : 94408 25731



● మండలంలోని వెంకన్నపాళెం గ్రామంలో మంచి నీటి కుళాయిలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. కుళాయిలకు పైపులు ఏర్పాటు చేసి వాడుతున్నారు. దీంతో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురువుతున్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి. – శ్రీనివాసులు, స్థానికుడు

● పరిశీలించి మంచినీటి కుళాయిలకు మరమ్మత్తులు చేయిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారం చేస్తాం. – నజీర్ బాషా ఏఈ, ఆర్ డబ్ల్యూఎస్



● మండలంలోని మాచర్లవారిపాళెం పంచాయతీ గణపతినగర్‌లో మంచినీటి కుళాయిలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. దీంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురువుతున్నాయి. అధికారులు పరిశీలించి సమస్య పరిష్కరించాలి. – వెంకటేశ్వర్లు, స్థానికుడు

● పరిశీలించి మంచినీటి కుళాయిల మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటాం. – నజీర్‌బాషా, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్

– వెంకన్నపాళెం, మాచర్లవారిపాళెం (న్యూస్‌టుడే)

వరసిద్ధి వినాయకునికి వెండి కిరీటం బహూకరణ




కిరీటాన్ని అందిస్తున్న దాతలు

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు పోలీసు వలయాధికారి కార్యాలయం సమీపంలో వెలసిన వరసిద్ధి వినాయకునికి కాకాణి నగర్‌కు చెందిన ఛత్రపతి శ్రీధర్, కనకవల్లి దంపతులు రూ. 11,000 విలువ చేసే వెండి కిరీటాన్ని అందజేశారు. కిరీటాన్ని ముందుగా ఆలయ వ్యవస్థాపకులు పొదలకూరు పోలీసు వలయాధికారి శివరామకృష్ణారెడ్డి దంపతులకు అందించారు. ఆ తర్వాత స్వామికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మస్తాన్‌బాబు, లక్ష్మిప్రియ, రఘు, వెంకటేశ్, దారం వెంకటేశ్వర్లు, శివాలయం మాజీ ఛైర్మన్ శ్రీనివాసులు, చింతగింజల విజయ్‌కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులతో ప్రాణాంతక వ్యాధులు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని వీటిని నిషేధించాలని విశ్రాంత ఏసీపీ డీవీ. నాయుడు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని దర్గామిట్టలో నేషనల్ హ్యూమనిటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొగాకుకు వ్యతిరేక ఉద్యమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల పలు ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. గంజాయి తరహా పొగాకును కూడా నిషేధించాలని డిమాండ్ చేశారు. వీటిని వాడడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని దీనిపై ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుట్టి కళాశాల డైరెక్టర్ లతీప్ కుట్టి, డ్వాక్రా విశ్రాంత ప్రాజెక్టు అధికారిణి కుసుమకుమారి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వి. వేణుగోపాల్ పాల్గొన్నారు.



ఎస్-2 : స్క్రీన్-1 హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-1** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన**- ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1** - టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3** - టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్-4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

పొదలకూరు

జమున : ఎంసీఏ

ముత్తుకూరు

నవరంగ్ : ఎంసీఏ

ఆలయాలు కిటకిట

వెంకటాచలం న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా వెంకటాచలం మండలంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. వెంకటాచలం మండలంలోని గొలగమూడి వెంకయ్యస్వామి ఆలయం, కసుమూరు మస్తాన్ వలీ దర్గాల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచి భక్తుల తాకిడి పెరిగింది. సర్వేపల్లి, కాకుటూరు, కసుమూరు, కనుపూరు తదితర గ్రామాల్లో ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని గొలగమూడి వెంకయ్య స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం రాత్రి వరకు భక్తుల రద్దీ తగ్గలేదు. ప్రత్యేక దర్శన భక్తులు కూడా దర్శనం చేసుకునేందుకు గంటల సమయం పట్టింది. మన రాష్ట్రం నుంచే కాకుండా తమిళనాడు నుంచి అధికంగా భక్తులు తరలివచ్చారు. భక్తులు ఇబ్బందిపడకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. గొలగమూడిలో నిరంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వసతి ఏర్పాట్లను ఆశ్రమ ఈవో బాలసుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు.



వెంకయ్యస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

పాడిరైతులకు పాలకుక్కర్ల పంపిణీ

మరుపూరు(పొదలకూరు) న్యూస్‌టుడే: పాడిరైతులకు హెరిటేజ్ డెయిరీ విస్తృత సేవలు అందిస్తోందని పొదలకూరు డెయిరీ మేనేజరు ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని మరుపూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పాడిరైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు పరిశుభ్రమైన పాలు సరఫరా చేసేందుకు హెరిటేజ్ సంస్థ తోడ్పాటు అందిస్తోందన్నారు. రైతు సంక్షేమ నిధిలో సభ్యత్వం తీసుకొన్న వారికి రూ. రెండు లక్షల వరకు ప్రమాద బీమా చెల్లిస్తామన్నారు. వారి సంస్థకు పాలుపోసే రైతులకు సుమారు పాల కుక్కర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డెయిరీ సూపర్‌వైజరు, పాలసేకరణ ప్రతినిధి శ్రీనివాసులు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



రైతులకు పాలకుక్కర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

సర్వేపల్లి

నేటి నుంచి 11 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అయిదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నెల్లూరు నగరంలోని స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టరు ముత్యాలరాజు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

'జన్మభూమి మాఊరు'పై లబ్ధిదారుల ఆశలు

ముత్తుకూరు, న్యూస్‌టుడే:

❖ **శంభునితోపు నిర్వాసిత కాలనీకి చెందిన సుబ్రమణ్యం తనకు పింఛను ఇప్పించాలంటూ పలుమార్లు అధికారులకు విన్నవించాడు. అన్ని ధ్రువపత్రాలు ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో నమోదుకాక రెండేళ్లుగా పింఛను రాలేదు. ప్రత్యేక ప్రజావిజ్ఞప్తుల రోజున తిరిగి అర్జీ సమర్పించగా అప్పటికే ఆన్‌లైన్‌లో ఉందని సమాచారం ఇచ్చారు.**

❖ **మామిడిపూడికి చెందిన శీనయ్య తన స్థలంలో పక్కాఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ అనుమతి కోసం విన్నవించుకున్నాడు. పొజిషన్ పత్రంతోపాటు అన్నింటిని జతచేసి దరఖాస్తు చేసుకున్నాడు. ఏడాది పైగా కార్యాలయానికి వెళుతున్నా ఎటువంటి మంజూరు రాలేదు.**

❖ **ముత్తుకూరుకు చెందిన రవి మూడేళ్ల కిత్రం జన్మభూమిలో ఇళ్ల స్థలం కోసం అర్జీ ఇచ్చాడు. తరువాత జరిగిన ప్రజా విజ్ఞప్తుల రోజున విన్నవించాడు. ఏళ్లు గడిచినా స్థలం మంజూరు కాలేదు. అన్ని అర్హతలున్నా తనకు ఇంటి స్థలం రాలేదని నిరాశగా అర్జీలు ఇస్తూనే ఉన్నాడు.**

ఇలా అన్ని గ్రామాల్లోను సమస్యలు అనేకం పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయి. పంచాయతీ పరిధిలోని మజరా గ్రామాల్లో ఉన్న సమస్యలను అక్కడిక్కడే పరిష్కారమయ్యేలా జన్మభూమి మాఊరు గ్రామసభను అధికారులు నిర్వహిస్తారు. మూడేళ్ల క్రితం జరిగిన సభల్లో కొన్నింటికి పరిష్కారం చూపగా మిగిలినవాటికి కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చింది. అవే జన్మభూమి సభలను మంగళవారం నుంచి ప్రతి పంచాయతీలో జరిపేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. సామాజిక పింఛన్లు, రేషనుకార్డులు, ఇళ్ల స్థలాలు, పక్కాఇళ్ల కోసం లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. స్థానికులు సద్వినియోగం చేసుకుంటే తప్పక అర్హులకు న్యాయం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన ప్రత్యేక ప్రజావిజ్ఞప్తుల రోజున పింఛను కోసం 160 మంది విన్నవించారు. అందులో 95 మందిని అర్హులుగా చేర్చి ఆన్‌లైన్‌లో పొందుపరిచి మిగిలినవారిని అనర్హులుగా తేల్చారు. గత జన్మభూమిలో పలు సమస్యలపై 1400 వినతులు రాగా 700 మాత్రమే పరిష్కారమయ్యాయి. ప్రస్తుతం జరిగే సభల్లో తమకు న్యాయం జరుగుతుందని లబ్ధిదారులు ఆశలు పెట్టుకున్నారు. ఎంపీడీవో, తహసీల్దార్ బృందాలుగా రోజుకు రెండు పంచాయతీల్లో సభలను నిర్వహించనున్నారు. వీటి నిర్వహణపై ఎంపీడీవో వెంకటేశ్వర్లును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సాధారణ సమస్యలను అక్కడిక్కడే పరిష్కారం చేస్తామని, ఆర్థికపరమైనవి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.



స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు (దాచినచిత్రం)

సాగునీటి విడుదలకు పోలీసు పహారా కొనసాగింపు

పొదలకూరు, న్యూస్‌టుడే: కండలేరు ఎడమ కాలువ ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదలను పోలీసు పహారా మధ్య కొనసాగిస్తున్నారు. నీటి పంపిణీలో తెలుగుగంగ అధికారులు, రైతుల మధ్య సయోధ్య కుదరలేదు. ఈ విషయంలో ఓవైపు రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మరోవైపు సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక్షంగా రంగంలోకి దిగారు.



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

తమ ఆధిపత్య పోరాటాన్ని కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్న రైతులను కట్టడి చేసేందుకు జిల్లా కలెక్టరు ముత్యాలరాజు జలవనరుల శాఖ అధికారులతో మాట్లాడి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాలువ రెగ్యులేటరు వద్ద ఏ గ్రామానికి చెందిన రైతులు వచ్చి షట్టర్లు ఎత్తినా, నీటిని మళ్లించుకునే ప్రయత్నం చేసినా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. దీంతో గత నాలుగు రోజులుగా మరుపూరు, బిరదవోలు, పార్లపల్లి, వెంకటాచలం మండలం పాలిచర్లపాడు గ్రామాల చెరువులకు కండలేరు జలాశయం నుంచి రోజుకు 190 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని ఆర్.వై.పాళెం, మొగుళ్లూరు, కనుపర్తి, నరసింహాకండ్రిక, చిట్టేపల్లి, నందివాయి, అమ్మవారిపాళెం, అయ్యగారిపాళెం, తోడేరు, మరుపూరు, బిరదవోలు, పార్లపల్లి, మఱ్రిపల్లి చెరువులతోపాటు చేజర్ల మండలంలోని గాలిపాళెం, ఏటూరు గ్రామాల చెరువులకు కొంత నీరు చేరిందని గంగ ఇంజినీర్లు తెలిపారు. నెలాఖరు వరకు నీటి పంపిణీ కొనసాగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు సాగుచేసిన పంటలకు నీరు సరిపోతుందన్నారు. కాలువలో వస్తున్న నీటిని చూసి పైర్లు సాగు చేసే ఆలోచనను రైతులు విరమించుకోవాలని అధికారులు సూచించారు.

నీరు వృథా : కండలేరు ఎడమ కాలువ ఎత్తిపోతల పథకం నుంచి విడుదలవుతున్న నీరు అక్కడక్కడ వృథాగా పోతోంది. కాలువ ప్రారంభించిన తర్వాత ఇప్పటి వరకు 190 క్యూసెక్కులు విడుదల చేయడంతో ప్రధాన కాలువ బాగున్నప్పటికి ఉప కాలువల కట్టలు దెబ్బతిన్నాయి. దీంతో కనుపర్తి పెద్ద చెరువు నుంచి సోమశిల దక్షిణ కాలువ దాటుకొని చిన్నచెరువుకు పోయే మార్గంలో నీరు వృథా అవుతున్నాయి. అదేవిధంగా కొత్తగా నిర్మించిన చాటగోట్ల, మరుపూరు గ్రామాల సమీపంలో పొదలకూరు-నెల్లూరు మార్గంలోని కాలువలో లీకేజీతో నీరు వృథా అవుతోంది. అధికారులు గుర్తించి వృథాను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వ పెన్షనర్లకు సన్మానం

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు మండలంలోని 80 ఏళ్లు పైబడిన ఏడుగురు ప్రభుత్వ పెన్షనర్లకు వారి సంఘం నాయకులు సన్మానించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక షిర్డీ సాయిబాబా మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆరోగ్య శాఖలో విశ్రాంత ఉద్యోగులుగా పనిచేసిన సయ్యద్ నన్నేసాహెబ్, షేక్ అబ్దుల్‌మస్తాన్, అటవీశాఖలో పనిచేసిన బ్రహ్మయ్య, తలికా నర్సయ్య, ఉపాధ్యాయులుగా పనిచేసిన ఎస్.సిద్ధయ్య, తిరిపాల్‌రెడ్డిలను సన్మానించారు. ఉపాధ్యాయుల సంఘం నాయకులు వాకాటి వెంకురెడ్డి, సుబ్బయ్య తిరిపాలయ్య, మస్తాన్‌సాహెబ్ పాల్గొన్నారు.

కేసుల ఎత్తివేతకు డిమాండ్

పొదలకూరు, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డిపై వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద పెట్టిన పోలీసు కేసులు ఎత్తివేయాలని పొదలకూరు భాజపా నాయకుల డిమాండు చేశారు. సోమవారం భాజపా చేనేత సెల్ సంయుక్త కన్వీనర్ చింతగింజల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒక పార్టీ జాతీయ నాయకుడిపై టోల్‌ప్లాజా సిబ్బంది పెట్టిన కేసు సరికాదని, బాధ్యులైన నిర్వాహకులను విచారించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. భాజపా నాయకులు ధనుజయరావు, బల్లి పిచ్చయ్య, నారాయణరెడ్డి, ప్రశాంత్, కొండారెడ్డి,నరేంద్ర, ప్రవీణారెడ్డి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

కోడూరు(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే: తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీలోని ఐదు గిరిజన కాలనీల్లో మానవత్వ చైతన్య సమితి ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. బడికి తప్పనిసరిగా పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో మానవత్వ చైతన్య సమితి అధ్యక్షుడు కొమారి శీనయ్య, ప్రధాన కార్యదర్శి బాబు, సభ్యులు దయాకర్, వేణు, వెంకటేశ్వర్లు, హరి, శ్రీకాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

డైస్‌లో పొదలకూరుకు ప్రథమస్థానం

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు మండలంలో ఉపాధ్యాయుల పనితీరుకు మంచి గుర్తింపు వస్తోందని విద్యాశాఖ అధికారి ఎం.బాలకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా విద్యావనరుల కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే (డైస్) అంశాల్లో మండలం ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ అధ్యక్షుడు బి.కాంతారావు, ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య, సభ్యులు మహ్మద్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



కేకు కోస్తున్న ఎంఈవో

యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో : పొదలకూరు మండల ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో బాలకృష్ణారెడ్డి కేక్ కోశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు జయరామయ్య, వెంకటేశ్వర్లు, నాగయ్య, సుబ్బారావు, శంకరయ్య, రవి, నారాయణరెడ్డి, పెంచలస్వామి,శ్రీదేవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమి

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి గ్రామసభలు జరగనున్నాయి. ఈ మేరకు అన్ని చోట్ల అధికారులు ఏర్పాట్లు చేశారు. మంగళవారం మండలంలోని సర్వేపల్లిలో జరగనున్న జన్మభూమి గ్రామసభకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరుకానున్నారు. జన్మభూమి గ్రామసభల నిర్వహణకు వెంకటాచలం మండలంలో ఎంపీడీవో, తహసిల్దార్, పంచాయతీ విస్తరణాధికాలుతో మూడు బృందాలు ఏర్పాటు చేసి గ్రామసభలు నిర్వహించనున్నామని ఎంపీడీవో మధుసూదన్‌రావు తెలిపారు. అన్ని శాఖల అధికారులు గ్రామసభలకు హాజరవుతారని ప్రజలు తప్పక హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తోటపల్లి గూడూరు : మండలంలో జరుగనున్న జన్మభూమి మాఊరు కార్యక్రమం విజయవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ హేమలత సూచించారు. తోటపల్లిగూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం జన్మభూమి కార్యక్రమంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో సభలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలోనూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ఇస్కపాళెం, తోటపల్లిలో..

ఇస్కపాళెం, తోటపల్లి(తోటపల్లిగూడూరు) : మండలంలోని ఇస్కపాళెం, తోటపల్లి పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ హేమలత సోమవారం తెలిపారు. అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ముత్తుకూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేకాధికారి డాక్టర్ భరత్‌రమేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం నుంచి జరిగే సభలకు అన్నిశాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పొదలకూరు : పొదలకూరు మండలం దుగ్గుంట పంచాయతీలో మంగళవారం నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొంటారని ఆయన కార్యాలయ సిబ్బంది తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు కార్యక్రమం జరుగుతుందని, అధికారులతోపాటు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

మనుబోలు : మనుబోలు మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు లీలారాణి తెలిపారు. మండలంలోని లక్ష్మీనరసింహపురం, వెంకన్నపాలెం గ్రామాల్లో ప్రజాసమస్యలపై గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. లక్ష్మీనరసింహపురంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే గ్రామసభకు ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి బృందం, వెంకన్నపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగే గ్రామసభకు తహశీల్దారు లీలారాణి బృందం పాల్గొంటుందని తెలిపారు. ప్రజలు గ్రామసభలకు హాజరై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: ప్రియురాలి ఇంట్లో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున నగరపరిధిలోని రాజీవ్‌గాంధీకాలనీలో చోటుచేసుకుంది. రెండో నగర పోలీసుల కథనం మేరకు.. కోడూరుపాడుకు చెందిన ఇ.వెంకటేశ్వర్లు, జ్యోతి భార్యాభర్తలు. వీరికిద్దరు పిల్లలుండగా వెంకటేశ్వర్లు డ్రైవర్‌గా జీవనం సాగించేవారు. కొంత కాలం కిందట వెంకటేశ్వర్లు కుటుంబం సహా నగరంలోని రెండో నగర పోలీసుస్టేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ కాలనీకి వచ్చి చేరారు. అక్కడ వెంకటేశ్వర్లుకు పార్వతి అనే మహిళతో పరిచయం ఏర్పడగా వారు సన్నిహితంగా ఉండేవారు. ఈ విషయం భార్య జ్యోతికి తెలియడంతో భార్యాభర్తల నడుమ గొడవలు మొదలయ్యాయి. మూడు నెలల కిందట వెంకటేశ్వర్లు కుటుంబం తిరిగి కోడూరుపాడుకు వెళ్లిపోయింది. వెంకటేశ్వర్లు మాత్రం రాజీవ్‌గాంధీకాలనీలోని పార్వతి వద్దకు వచ్చి వెళుతుండేవారు. ఆదివారం రాత్రి వెంకటేశ్వర్లు పార్వతి ఇంటికి వచ్చారు. అక్కడ కొంత మంది మద్యం తాగి నృత్యాలు చేశారు. పార్వతి ఇంకొకరితో నృత్యం చేయడంపై ఆగ్రహించిన వెంకటేశ్వర్లు ఆమెను మందలించారు. అడిగేందుకు నీవెవరవని, ఇకపై తనను కలిసేందుకు రావద్దని ఇద్దరి మధ్య వాదనలు జరిగాయి. ఈ క్రమంలో పార్వతి ఇంట్లోనే వెంకటేశ్వర్లు నిద్రించారు. సోమవారం తెల్లవారుజామున ఆ ఇంట్లోనే వెంకటేశ్వర్లు ఉరివేసుకుని మృతిచెందాడు. రెండో నగర పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై వెంకట్రావు సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భర్త మృతి విషయం తెలియడంతో జ్యోతి, పిల్లలు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు.

వృద్ధాశ్రమానికి వంట సామగ్రి అందజేత

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట తహసీల్దారు కార్యాలయం వెనుక ఉన్న మేరీ వృద్ధాశ్రమంలో అర్నవ్‌దేవ్ అనే విద్యార్థి సోమవారం వృద్ధుల జన్మదిన వేడుకలు జరుపుకున్నాడు. స్థానిక రాజగోపాలపురానికి చెందిన రమేష్, సిద్ధయ్య కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమానికి వంట సామగ్రి పంపిణీ చేశారు.

సూళ్లూరుపేట

పథకాలు అర్హులకు చేరేలా చర్యలు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట నియోజకవర్గంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహిస్తామని ఆర్డీవో వీకే శీనానాయక్ పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. నాయుడుపేట డివిజన్‌లోని ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాల్లో కార్యక్రమ నిర్వహణకు అధికారులతో సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ప్రతి మండలంలో, సూళ్లూరుపేట పురపాలక సంఘంలో, నాయుడుపేట నగర పంచాయతీలో రెండు నుంచి నాలుగు బృందాలను ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లే వారికి వీటిపై అవగాహన కల్పించడమే జన్మభూమి ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రతి ఇంటికి చేరేలా అధికారులు చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం పది రోజులూ పది అంశాలపై గ్రామస్థాయిలో విస్తృత చర్చ నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు.



వాకాటి నారాయణ రెడ్డి ఎమ్మెల్సీ

జన్మభూమి ఇన్‌ఛార్జిగా వాకాటి : సూళ్లూరుపేట నియోజకవర్గంలో జన్మభూమి -మాఊరు కార్యక్రమ ఇన్‌ఛార్జిగా జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డిని నియమించారు. ఆయన కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించడంతోపాటు, కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి. నాయుడుపేట రెవెన్యూ డివిజన్‌లో జన్మభూమి-మాఊరు కార్యక్రమ నోడల్ అధికారిగా జగ్నన్నాథంను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియమించారు.

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట గ్రామీణ మండలం, పురపాలక సంఘంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం విజయవంతానికి అధికారులు పిలుపునిచ్చారు. మంగళవారం నుంచి పురపాలక సంఘంలోనూ, మండలంలోనూ కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి సోమవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో టాస్క్‌ఫోర్సు అధికారి వెంకట రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శివప్రసాద్ సమావేశం నిర్వహించారు. అలాగే స్థానిక రోటరీ హాలులో ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, కమిషనర్ రాజగోపాల్‌రావు వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించి, జన్మభూమి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. జన్మభూమి కార్యక్రమ లక్ష్యాలు, నిర్వహణ తదితర వాటి గురించి వివరించారు.

దొరవారిసత్రం: మండలంలోని నేలపట్టు, వేణుంబాక, మీజూరు, మినమనమూడి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ తెలియజేశారు. అధికారులు నాలుగు బృందాలుగా నాలుగు పంచాయతీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పెళ్ళకూరు: పెళ్లకూరు మండలం శిరసనంబేడు గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటలకు జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అధికారుల బృందం పాల్గొనే కార్యక్రమంలో స్థానికులు అవకాశాన్ని వినియోగించుకుని పింఛన్లు, రేషన్ కార్డులు పొందవచ్చన్నారు. అర్హులైన వారికి అక్కడికక్కడే వాటినిమంజూరు చేయనున్నట్లు వివరించారు.



మాట్లాడుతున్న ఆర్డీవో వీకే శీనానాయక్

నాయుడుపేటపట్టణం: నాయుడుపేట నగర పంచాయతీలో నేటి నుంచి జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు జరుగుతాయని ఇన్‌ఛార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు తెలిపారు. ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

తడ: మండలంలో మంగళవారం నుంచి 11 వరకు జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని ఎంపీడీవో రమణయ్య పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సమావేశం నిర్వహించారు. 7, ,8, 9 తేదీల్లో పక్షుల పండుగ దృష్ట్యా జన్మభూమి సమావేశాలను నిర్వహించడం లేదన్నారు. సమావేశంలో ఎంపీపీ శెల్వి రమేష్, వైస్ ఎంపీపీ కె.రామకృష్ణ, మండల ప్రత్యేకాధికారి ఓంకార్‌రావు, ఉప తహసీల్దారు జేజేరావుతోపాటు పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

టీఎన్‌ఎస్‌ఎఫ్ కార్యకర్తల మొక్కల పంపిణీ


నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట నగర పంచాయతీలోని తెదేపా నాయకులకు సోమవారం టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అవదానం సుధీర్, యువకులు కలిసి మొక్కలను పంపిణీ చేశారు. స్థానిక తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ ఎస్.విజయభాస్కర్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి ఇతర నాయకులకు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువకులు షాకీర్, ప్రసాద్, సాయి, వెంకట్, చందు, యువకులు పాల్గొన్నారు.

జన్మభూమిని బహిష్కరిస్తున్నాం: ఎంపీపీ

పెళ్ళకూరు, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు గుర్తించి విన్నవిస్తే పరిష్కరించని జన్మభూమి కార్యక్రమంలో తాము ఎందుకు పాల్గొనాలని పెళ్లకూరు ఎంపీపీ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆయన మండలంలోని చిల్లకూరులో తన నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. గతంలో జరిగిన జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం లభించలేదని, తామంతా తీర్మానం చేసి పంపిన సమస్యలను అధికార పార్టీ నాయకులు పక్కన పెట్టేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. తనతోపాటు తమ పార్టీకి చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు కార్యక్రమాలకు దూరంగా ఉంటారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మండల వైకాపా అధ్యక్షుడు మారాబత్తిన సుధాకర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, సహకారం సంఘం డైరెక్టర్ వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీని సత్కరిస్తున్న నాయకులు, అధికారులు



సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి : ఎంసీఏ

ఎన్‌వీఆర్ : హలో

నాయుడుపేట

మురారి : ప్రాజెక్టు జడ్

శ్రీవెంకటేశ్వర : ఎంసీఏ

సీఎస్‌తేజా: టూ కంట్రీస్

పోలేరమ్మ విగ్రహానికి ముక్కపుడక అందజేత

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట గడియారం సెంటర్‌లోని గ్రామదేవత పోలేరమ్మ విగ్రహానికి సోమవారం తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్‌ల చేతుల మీదుగా సాఫ్ట్‌వేర్ ఇంజినీరు సత్యరూపేష్‌కుమార్, అనురాధ దంపతులు బంగారు ముక్కపుడకను అందించారు. మండలంలోని మేరకూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు బెంగుళూరులో పనిచేస్తున్నారు. ఆయన స్థానిక తెదేపా నాయకుల చేతుల మీదుగా అమ్మవారికి ముక్కుపుడక అందించి పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు నాగబోతుల నాగరత్నం పాల్గొన్నారు.



ముక్కపుడక అందిస్తున్న రఘునాథరెడ్డి, జడ్పీటీసీ, సాఫ్ట్‌వేర్ ఇంజినీరు కుటుంబ సభ్యులు

విద్యార్థుల ఔదార్యం

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పాగొట్టం కాలనీ వద్దనున్న మదర్ థెరిస్సా అనాథల కేంద్రానికి స్థానిక ఇంటర్మీడియట్ చదువుతున్న యువకులు వస్తుసామగ్రి అందించారు. విద్యార్థులు శరవణ, బాలు, తేజ, సమీర్, రాజేష్, మరికొందరు కలిసి కొంత నగదు సమకూర్చుకుని అనాథలకు అవసరమైన పుస్తకాలు, వంట సామగ్రి ఇచ్చారు. ఇంట్లో పెద్దలు ఇచ్చిన నగదు పొదుపు చేసి అనాథల కోసం వెచ్చించారు.

ప్రజాప్రతినిధులకు సన్మానాలు



సూళ్లూరుపేట: ఇసనాకను సన్మానించిన తడ, సూళ్లూరుపేట నేతలు

కోటపోలూరు(సూళ్లూరుపేట), న్యూస్‌టుడే: సూళ్లూరుపేట సమీపాన కోటపోలూరులో చెంగాళమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి ఇంటి వద్ద ఆంగ్ల సంవత్సర వేడుకలను సోమవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాలకు చెందిన వివిధ పార్టీల నేతలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పురపాలక సంఘ వార్డు సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. కార్యక్రమంలో తడ మండల నేత వాసు మొదలియార్, దొరబాబు రెడ్డి, టీకే శ్రీనివాసన్, ఆర్ముగం, తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట పట్టణం: నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి అన్నారు. నాయుడుపేటలో సోమవారం తెదేపా నేతలు కొత్త ఏడాది వేడుకల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి పరసారత్నం తన నివాసంలో కేక్ కోశారు. నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఆయన్ను గజమాలతో సన్మానించారు. పట్టణాధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట, నాయుడుపేట ఛైర్‌పర్సన్‌లు నూలేటి విజయలక్ష్మి, మైలారి శోభారాణి, జడ్పీటీసీ పి.శ్రీరామ్‌ప్రసాద్, తెదేపా జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పనబాక భూలక్ష్మి, ఓజిలి మండల పార్టీ అధ్యక్షుడు విజయ కుమార్‌నాయుడు, పట్టణాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు గాంధీనాయుడు, ఎన్‌డీసీసీబీ డైరెక్టరు కలికిమాధవరెడ్డి, మాజీ అధ్యక్షుడు రామిరెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పోలయ్య, పెళ్లకూరు ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. నాయుడుపేటలో మాజీ టీటీడీ ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చెంచయ్య, చంద్రశేఖర్ నాయుడు, మునిరామయ్య, వాసు, బాబు, పుల్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాయుడుపేటపట్టణం: పరసారత్నంను సన్మానిస్తున్న కార్యకర్తలు



కేక్ కోస్తున్న టీటీడీ మాజీ ఛైర్మన్ కృష్ణమూర్తి

మైలాంగం(దొరవారిసత్రం): మండలంలో మైలాంగంలో ఉన్న తన నివాసంలో సోమవారం కొత్త సంవత్సర వేడుకలను స్థానిక ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ, సొసైటీ అధ్యక్షుడు దువ్వూరు బాలచంద్రారెడ్డి తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. కేకు కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బాలచంద్రారెడ్డి, ఆయన సోదరుడు గోపాల్‌రెడ్డిలను పలువురు యువకులు గజమాలతో సన్మానించారు. అనంతరం మిఠాయిలు పెంచిపెట్టి అల్పాహార విందు ఇచ్చారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ బట్టా వెంకటరమణయ్య, వైకాపా మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులురెడ్డి, నాయకులు కళత్తూరు రామ్మోహన్‌రెడ్డి, పూర్ణచంద్రనాయుడు, ప్రసాద్‌నాయుడు, రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణయ్య, ఎన్.ఆర్.సి నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, రమణారెడ్డి, శోభన్‌బాబునాయుడు, బాబురెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మైలాంగం: కేకు కోస్తున్న ఎంపీపీ సుజాతమ్మ

సూళ్లూరుపేట

యువతకు భగవద్గీత పుస్తకాల అందజేత

నెలబల్లి(దొరవారిసత్రం), న్యూస్‌టుడే: మండలంలోని నెలబల్లికి చెందిన 20 మంది యువకులకు సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా భగవద్గీత పుస్తకాలను తడకండ్రిగకు చెందిన శ్రీకృష్ణా ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. వీటిని సూళ్లూరుపేటకు చెందిన నెల్లూరు జయకృష్ణ సహకారంతో అందించినట్లు నిర్వాహకుడు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు సురేష్, ప్రకాష్, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

మోటారుసైకిలిస్టుకు గాయాలు

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం బిరదవాడ వద్ద సోమవారం ఉదయం మోటారుసైకిలిస్టుకు గాయాలయ్యాయి. స్థానిక మునిరత్నంనగర్‌కు చెందిన వీరయ్య అనే వ్యక్తి మోటారుసైకిల్‌పై వేగంగా పోతూ వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో గాయపడ్డాడు. 108 సిబ్బంది చేరుకుని క్షతగాత్రునికి సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు చేయించారు.






సూళ్లూరుపేట: ప్రత్యేక అలంకారంలో బాలాంజనేయుడు, తడ: చెల్లాతమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో స్వాగత ద్వారం, చెల్లాతమ్మ దర్శనం కోసం బారులు తీరిన భక్తులు, ప్రత్యేక అలంకారంలో చెల్లాతమ్మ

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలోని బాలాంజనేయస్వామి ఆలయంలో నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అధికసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు పొందారు. ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

సూళ్లూరుపేట : సూళ్లూరుపేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో నూతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలను వాలంటరీ సంఘం ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. అమ్మవారు సాగరకన్య అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతగా చలువాది మల్లి విష్ణువందన వ్యవహరించారు. ఆమె స్వయంగా అలంకారాన్ని రూపొందించారు. ఉత్సవమూర్తిని వెండి రంగులో, మూలవిరాట్టు విగ్రహాన్ని బంగారు వర్ణంతో తీర్చిదిద్దారు. పండితులు మధుశర్మ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు తాతా బద్రినారాయణ, కాకి శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

తడకండ్రిగ, చేనిగుంట(తడ): మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. బంధువులు, స్నేహితులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని మిఠాయిలు పంచుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో పూజలు చేశారు. తడకండ్రిగ సాయిబాబా ఆలయంలో బాబా విగ్రహాన్ని పూలతో అలంకరించారు. స్థానిక చెల్లాతమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో స్వాగత ద్వారాన్ని ఆకట్టుకునే రీతిలో సుందరంగా అర్చిని స్థానిక యువకులు తీర్చి దిద్దారు. అమ్మణ్ణి ఉత్సవ విగ్రహాన్ని సంపంగి పూలతో అలంకరించారు. అమ్మణ్ణికి ఉదయం సర్వాభిషేకాలు జరిపి కుంకుమపూజ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. బోడిలింగాలపాడు యువత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. చేనిగుంట వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. వేంకటేశ్వర స్వామి వెండికిరీటధారియై భక్తులకు దర్శనమిచ్చారు.



సూళ్లూరుపేట: సాగరకన్యగా కన్యకాపరమేశ్వరి

నాయుడుపేటపట్టణం : నాయుడుపేట నగర పంచాయతీలోని ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. నూతన ఏడాదిని పురస్కరించుకుని భక్తులు ఆలయాలను సందర్శించారు. స్థానిక తుమ్మూరులోని టీటీడీ ఆలయంలో శ్రీదేవిభూదేవి సమేత కరిమాణిక్యస్వామి ఆలయం, జంబుకేశ్వరస్వామి శివాలయం, కృష్ణమందిరం, కన్యకాపరమేశ్వరి, సాయిబాబా మందిరంలో పూజలు చేశారు. స్వర్ణముఖినది ఒడ్డున వెలిసిఉన్న ప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయం, రామాలయం, ఇతర ఆలాయల్లోనూ భక్తుల తాకిడి కనిపించింది. మండలంలోని తిమ్మాజీకండ్రిగ వద్దనున్న దుర్గామల్లేశ్వరిదేవికి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నాయుడుపేటపట్టణం: జంబుకేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

ఓజిలి : నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ఓజిలి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం గ్రామాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అన్ని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు. నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుని మిఠాయిలు పంచుకున్నారు.

ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షల వెల్లువ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలోని ర.భ.శాఖ అతిథి భవనంలో సోమవారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను స్థానిక శాసనసభ్యుడు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. పలువురు అధికారులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా నేత నలబోయిన రాజసులోచనమ్మ, అనిల్‌రెడ్డి, తిరుపాలు, పురపాలక ఫ్లోర్ లీడర్ ముత్తుకూరు లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేటపట్టణం : నాయుడుపేటలోని ప్రముఖ రాజకీయ నాయకుల నివాసాలు అనుచర గణం, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, పొదుపు మహిళలు, యువత, విశ్రాంత ఉద్యోగులు, కుల సంఘాల నాయకులతో సోమవారం కళకళలాడాయి. స్థానిక ప్రముఖ పారిశ్రామికవేత్త, తెదేపా మాజీ నియోజకవర్గ కన్వీనరు, మాజీ మండలాధ్యక్షుడు, దాత పెసల జయప్రకాష్‌ను పట్టణంలోని వ్యాపారులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పెళ్లకూరు మండలం తెదేపా అధ్యక్షుడు మురళీకృష్ణారెడ్డి, స్వర్ణముఖినది ఆయకట్టు ఛైర్మన్ పి.రమేష్‌నాయుడు, డైరెక్టరు ప్రసాద్‌నాయుడు, తెదేపా రైతు విభాగం జిల్లా నాయకుడు శివకుమార్, నాయకులు సురేష్‌రెడ్డి, పెన్నేపల్లి మాజీ సర్పంచులు గాలి రమేష్ నాయుడు, ఏడుకొండలు సన్మానించారు. స్థానిక ర.భ.అతిథిగృహం వద్ద ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. పట్టణ వైకాపా ఫ్లోర్‌లీడరు షేక్.రఫీ, మండల కన్వీనరు తంబిరెడ్డి మణిరెడ్డి సన్మానించారు. ఓజిలి, దొరవారిసత్రం మండలాల నాయకులు బాబురెడ్డి, రత్నశ్రీ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. స్థానిక ఏఎంసీ ఛైర్మన్ ఎస్.విజయభాస్కర్‌రెడ్డిని నాయుడుపేట, పెళ్లకూరు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జువ్వలపాటి మస్తాన్, తెదేపా జిల్లా మహిళా విభాగం మహిళలు ప్రమీలారాణి, డైరెక్టరు దొరతమ్మ, డీలర్ల సంఘం, ఉద్యోగ సంఘాలు, పలు సంఘాల నాయకులు ఉద్యోగులు సన్మానించారు. జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి నివాసంలో యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు డైరీని ఆవిష్కరించారు. మాజీ ఎంపీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెలవల సుబ్రమణ్యంకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి నివాసంలో పట్టణ ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారులు, నాయకులు, కార్మికులు కొత్త ఏడాది వేడుకలు జరిపారు. వైకాపా ఫ్లోర్‌లీడరు షేక్ రఫీ వైస్‌ఛైర్మన్ అత్తికాయల సుబ్రమణ్యంను అనుచర గణం సన్మానించారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డికి మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌డీసీసీబీ డైరెక్టరు కలికిమాధవరెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు, ఆస్పత్రి కమిటీ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి కేక్ కోశారు. ఆర్డీవో శీనానాయక్‌ను డివిజన్‌లోని అధికారులు, అసోసియేషన్ నాయకులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మేనకూరు : మండలంలోని మేనకూరు గ్రామంలో జడ్పీటీసీ సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్‌కు మండలంలోని బీసీ సంఘం నాయకులు, కైకాల సంక్షేమ సంఘం నాయకులు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, సర్పంచి కట్టా విమలమ్మ, పాల డెయిరీ సంఘం డైరెక్టరు భవానీరెడ్డిలను నాయకులు కార్యకర్తలు సన్మానించారు.

పెళ్లకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం నెల్లూరులో ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని మండల తెదేపా అధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లకూరులో సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్వర్ణముఖి ఆనకట్ట ఛైర్మన్ పేరం రమేష్‌బాబు, ఏఎంసీ డైరెక్టర్ దామెర ప్రసాద్‌నాయుడు, తెలుగురైతు ఉపాధ్యక్షుడు కందమూడి శివకుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, సీనియర్ నాయకులు గోపాలరెడ్డి, తెలుగు యువత నాయకుడు దేవారెడ్డి నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెళ్లకూరు: సోమిరెడ్డిని సన్మానించిన నాయకులు





సూళ్లూరుపేట: ఎమ్మెల్యే సంజీవయ్యకు అధికారుల శుభాకాంక్షలు.. నాయుడుపేటపట్టణం: దాత, పారిశ్రామికవేత్త జయప్రకాష్‌ను సన్మానిస్తున్న తెదేపా నాయకులు. నాయుడుపేటపట్టణం: ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైకాపా ఫ్లోర్‌లీడరు రఫీ, మండల కన్వీనరు మణిరెడ్డికి సన్మానం

ప్రమాదమని తెలిసినా పట్టించుకోరు




ప్రమాదకరంగా కాలువలు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: దొరవారిసత్రం జాతీయ రహదారి వంతెన పక్క నుంచి నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రానికి వెళ్లే మార్గంలో రెండు సైడు కాలువలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇదే ప్రాంతంలో మలుపు కూడా ఉంది. నిత్యం జాతీయ రహదారి నుంచి నేలపట్టుతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే వాహనాలు ఈ మలుపు ద్వారా వెళ్లాలి. ఇక్కడ జాతీయ రహదారి నిర్వాహణ అధికారులు ఏర్పాటు చేసిన సైడు కాలువలపై స్లాబు లేదు. వేగంగా వచ్చే వాహనాలు ఈ గుంతలను గుర్తించకుండా పడిపోయే ప్రమాదముంది. వీటిని సిమెంటు పలకలతో కప్పి ఉంచాలని పలుమార్లు స్థానికులు తెలియజేసినా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో విసిగిన స్థానిక యువకులు రెండు వైపులా ప్రమాదకరంగా ఉన్న కాలువకు చిన్నచిన్న జెండాలు నాటారు. ఇప్పటికైనా రహదారి నిర్వహణాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది.

స్వర్ణశోభితంగా చెంగాళమ్మ



చెంగాళమ్మకు బంగారు అలంకారం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ అమ్మవారు నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం స్వర్ణాభరణ శోభిత దివ్యదర్శనంలో దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు వేకువజామున నుంచే బారులు తీరారు. అమ్మవారికి అభిషేకం, అర్చన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారి ఆలయం లోపల, బయట ప్రత్యేక పుష్పాలంకరణ ఉభయకర్తలుగా కొండేపాటి గంగాప్రసాద్ దంపతులు వ్యవహరించారు. ఆలయంలో ప్రసాదాల ఉభయకర్తలుగా వేనాటి రామచంద్రారెడ్డి దంపతులు వ్యవహరించారు. అమ్మవారి ఆలయంలో చేసిన సెట్టింగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారిని స్థానిక శాసనసభ్యుడు కిలివేటి సంజీవయ్య, పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్‌తోపాటు మరికొందరు ప్రముఖులు దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి రాత్రి పొద్దుపోయే వరకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఆలయంలో స్థానిక రామలింగ చౌడేశ్వరి దేవీ మహిళా సేవా సమితి వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, ఈవో శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు ఆకుతోట రమేష్, చిట్టేటి పెరుమాళ్, అలవల సూరిబాబు, పులుగు శ్రీనివాసులురెడి, వేనాటి గోపాల్‌రెడ్డి, తదితరులు ఏర్పాట్లు చేశారు.



ఆలయం వద్ద కిక్కిరిసిన భక్తులు

మందా కృష్ణమాదిగను కలిసిన నాయకులు

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేటకు చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందువాసు సోమవారం హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందాకృష్ణ మాదిగను కలిసి ఎస్సీ వర్గీకరణపై చర్చించారు. ఆయన్ని పోలీసులు అరెస్టు చేయడంతో జైల్లో ఉండటంతో నాయకులు వెళ్లి కార్యాచరణ రూపొందిస్తున్నారు. కృష్ణమాదిగ దీక్ష జరిపేందుకు సమాయత్తం అవుతున్న తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లుగా జాతీయ కార్యదర్శి తెలిపారు.

సంకాంత్రి కానుకల పంపిణీ



తడ: కానుకలు అందజేస్తున్న సర్పంచి వేనాటి

మాంబట్టు(తడ): మండలంలోని మాంబట్టులో సర్పంచి వేనాటి రాజారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల రైతు సంఘం అధ్యక్షుడు వేనాటి జనార్దన్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెళ్లకూరు : పెళ్లకూరు మండలం జీలపాటూరు గ్రామంలో సోమవారం సంక్రాంతికి చంద్రన్న కానుకలు అందించారు. స్థానిక జన్మభూమి కమిటీ అధ్యక్షుడు కందమూడి పళని ఆధ్వర్యంలో వీటిని స్థానికులకు అందించారు.

జిల్లాలో 6 లక్షల ఎకరాలు పండిస్తాం : మంత్రి సోమిరెడ్డి



పూజల్లో పాల్గొన్న మంత్రి సోమిరెడ్డి

గొలగమూడి(వెంకటాచలం), న్యూస్‌టుడే: జిల్లాలో సాగునీటి సరఫరాకు ప్రతిఒక్కరు సహకరించాలని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా వెంకటాచలం మండలంలోని గొలగమూడి వెంకయ్య స్వామి ఆలయంలో సోమవారం ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు సుభిక్షంగా ఉండాలని దేవుడిని కోరుకున్నానన్నారు. జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాల కింద సాగుచేస్తున్న 6లక్షల ఎకరాలను పండిస్తామని హామీ ఇచ్చారు. ఒక్క ఎకరాకూడా ఎండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు ఆందోళనకు గురికావద్దని కోరారు. సాగునీటి సరఫరాలో తాను రాజీపడేది లేదని, తనకు తోడేరైనా, అల్లీపురం అయినా ఒకటేనని, అన్ని చోట్ల పంటలు పూర్తిస్థాయిలో పండాలన్నదే లక్ష్యమన్నారు. గతంలో ఒక టీఎంసీ నీటితో 13 వేల ఎకరాలు వరకు పండించామని ఈ దఫా కూడా శక్తివంచన లేకుండా పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ ఈవో బాల సుబ్రహ్మణ్యం మంత్రిని సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట తెదేపా సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సర్వేపల్లి రిజర్వాయర్ నీటి పంపిణీ కమిటీ ఛైర్మన్ ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మునుకూరు రవికుమార్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, అనికేపల్లి సర్పంచ్ గుమ్మడి రాజా యాదవ్, నాయకులు బొమ్మి సురేంద్ర, నలగట్ల సుబ్రహ్మణ్యం, ఈదూరు రాంప్రదీప్ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మార్చిలోగా పార్కులకు మహర్దశ : మంత్రి

నెల్లూరు (బృందావనం), న్యూస్‌టుడే: నగరంలోని పార్కులకు మార్చిలోగా మహర్దశ పట్టనున్నట్లు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో మురళీ ఆర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, నగరపాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలు-2018 కార్యక్రామానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో మొత్తం 16 పార్కులు ఉన్నాయని, వీటిని మార్చి నెలాఖరులోగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామన్నారు. పార్కుల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. నగరంలో ఎన్ని పార్కులున్నా చిల్డ్రన్స్ పార్కుపై ప్రజల్లో ఆదరణ ఎక్కువగా ఉందన్నారు. దీని అభివృద్ధికి రూ.కోటి కేటాయించామన్నారు. ఇప్పటి వరకు రూ.40 లక్షలు ఖర్చు చేశారని, మిగతా రూ.60 లక్షల పనులు ఉన్నాయన్నారు. ఇవి చాలని పక్షంలో రూ.2 కోట్లు కేటాయించేందుకు నెల్లూరు వాసిగా తాను సిద్ధంగా ఉన్నానన్నారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన శింగంశెటి మురళీమోహన్‌ను, కమర్షియల్ ట్యాక్స్ ఉన్నతాధికారి కృష్ణమోహన్‌రెడ్డి, పాముల రమణయ్య, గీతామయి వృద్ధాశ్రమం నిర్వాహకులు పాండు, నగర పాలక సంస్థ అధికారులను మంత్రి సన్మానించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయంత్రం ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల నగర వాసులను ఉర్రూతలూగించాయి. పాడుతా తీయాగా విజేత సుగంధిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సినీ గీతాల కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. సినీ పాటలకు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, తెదేపా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనూరాధ, నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



జానపద నృత్యాలు చేస్తున్న రేలా రేలా బృందం

పార్టీల పేరుతో అశ్లీల నృత్యాలు

- అడ్డుకున్న పోలీసులపై నిర్వాహకుల దాడి
- అదుపులోకి ఏడుగురు యువతులు, 16 మంది నిర్వాహకులు

చిల్లమానుచేను(ఓజిలి), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పార్టీ పేరుతో అశ్లీల నృత్యాలు నిర్వహిస్తుండటమే కాకుండా అడ్డుకున్న పోలీసులపై నిర్వాహకులు ఎదురుదాడులకు పాల్పడిన ఘటన ఓజిలి మండలం చిల్లమానుచేనులో ఆదివారం అర్ధరాత్రి దాటాక చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు చిల్లమానుచేను సమీపంలోని పెన్నీవర్ రొయ్యల కంపెనీలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కంపెనీ నిర్వాహకులు నెల్లూరు, విశాఖపట్నం నుంచి యువతీ, యువకులను పిలిపించి అశ్లీల నృత్యాలను నిర్వహిస్తున్నారని స్థానికులు కొందరు ఎస్పీ రామకృష్ణకు సమాచారం అందించారు. స్పందించిన ఆయన గూడూరు డీఎస్పీ రాంబాబును వెంటనే అక్కడకు వెళ్లి పరిశీలించి అశ్లీల నృత్యాలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో డీఎస్పీ రాంబాబు.. నాయుడుపేట సీఐ మల్లికార్జున్‌రావు, ఓజిలి ఎస్సై విజయ్‌కుమార్, ప్రత్యేక పోలీసు బృందంతో కలిసి కంపెనీలో దాడులు చేశారు. అక్కడ నిర్వాహకులు యువతీ యువకులతో నృత్యాలు చేయిస్తుండటంతో ఆయన వారిని అడ్డుకున్నారు. దీంతో కంపెనీ నిర్వాహకులు కొందరు తాము ఎలాంటి అశ్లీల నృత్యాలు నిర్వహించడంలేదని, కేవలం కంపెనీ సిబ్బంది కుటుంబ సభ్యులకు ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసి భోజన విందు మాత్రమే నిర్వహిస్తున్నామని పోలీసులతో వాదనకు దిగారు. అనుమతులు లేకుండా ఆర్కెస్ట్రా వంటి కార్యక్రమాలను నిర్వహించకూడదని పోలీసులు వివరించినా వారు వినిపించుకోకుండా వాదనకు దిగారు. నృత్యాలు చేస్తున్న ఏడుగురు యువతులతోపాటు మరో 17 మంది నిర్వాహకులను, కంపెనీ ప్రతినిధులను అదుపులోకి తీసుకోని ఓజిలి ఠాణాకు తరలించారు. అనుమతులు లేకుండా అశ్లీల నృత్యాలు నిర్వహించడంతో పాటు పోలీసుల విధులకు అడ్డుపడినందుకు ఏడుగురు యువతులతో పాటు, 16 మంది నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. నెల్లూరు, విశాఖపట్నం నుంచి యువతులను పిలిపించి అశ్లీల నృత్యాలు నిర్వహిస్తున్నారని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.



అదుపులోకి తీసుకున్న పెన్నీవర్ కంపెనీ నిర్వాహకులు

ప్రధాన సూత్రధారిని తప్పించిన పోలీసులు

ఇదిల ఉండగా ప్రధాన సూత్రదారిని కేసులో నుంచి పోలీసులు తప్పించారు. దీంతో యువతులతోపాటు, నిర్వాహకులు పోలీసుల వైఖరిపై మండిపడ్డారు. గూడూరుకు చెందిన ఓ నిర్వాహకుడు ఈ పార్టీని నిర్వహించాడని ఆర్కెస్ట్రా పేరుతో యువతులను కూడా ఆయన మాట్లాడి తీసుకువచ్చాడని, పోలీసులు దాడులు జరిపినప్పుడు కూడా ఆయన తమతోనే ఉన్నాడని యువతులు, నిర్వాహకులు తెలిపారు. ఆయన పేరును మాత్రం కేసు నుంచి తప్పించారని వాపోయారు. ఉన్నతస్థాయి నాయకుల నుంచి ఒత్తిళ్లు రావడంతో ఆయన పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయకుండా వదిలేశారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ఎస్సై విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా అదుపులోకి తీసుకున్న వారందరిపై కేసు నమోదు చేశామని, ఇంకా పూర్తిస్థాయిలో విచారణ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

వెంకటగిరి

ముగ్గుల పోటీలు

కలువాయి, న్యూస్‌టుడే : కలువాయిలోని పడమర వీధిలో సోమవారం స్థానిక సర్పంచి ఇందిర ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసి తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గుర్తించి వాటిని కొనసాగించేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఈ సంప్రదాయాలు తెలుగువారింట ఎంతో కళను తెచ్చి పెడతాయన్నారు.

కిక్కిరిసిన పెంచలకోన

పెంచలకోన(రాపూరు), న్యూస్‌టుడే : నూతన సంవత్సరం వేడుకల్ని పురస్కరించుకొని సోమవారం నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన భక్తులతో పెంచలకోన పుణ్యక్షేత్రం నిండిపోయింది. పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, ఆదిలక్ష్మితోపాటు ఆంజనేయ స్వామి, గొల్ల బోయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలు ఆలయ పాలకవర్గ ఛైర్మన్ తానంకి నానాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కోనలోని దేవస్థాన అన్నదాన సత్రంతో పాటు పలు సంఘాల అన్నదాన సత్రాల్లో భక్తులకు అన్నదానం చేశారు. రాపూరు సమీపంలోగల పోతు కొండ అంకమ్మ గుడి వద్ద సోమవారం నూతన సంవత్సర వేడుకలు వేపినాపికి చెందిన పాపకన్ను సోదరుల నేతృత్వంలో వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాపకన్ను సోదరులైన పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి, మధురెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేశారు.



పెంచలకోన : ఎమ్మెల్యేకి ప్రసాదం అందజేస్తున్న నానాజీ



వెంకటగిరి : పోలేరమ్మ ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలో నూతన ఆంగ్ల సంవత్సరం సంబరాలను యువత ఉత్సాహంగా చేసుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి యువత పట్టణ వీధుల్లో ద్విచక్రవాహనాలపై తిరుగుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ చిందులు వేశారు. పలువురు యువకులు తమ వార్డు ప్రాంతాల్లో కేకులు కోసి అందరికి పంచి సంబరాలు చేసుకున్నారు. అర్ధరాత్రి నుంచి ఆలయాలు తెరిచి భక్తుల దర్శనానికి ఏర్పాటు చేశారు. తూర్పువీధిలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి నుంచి సర్వదర్శనం ఏర్పాటు చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గ్రామశక్తి పోలేరమ్మ ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల దర్శనం కోసం ప్రత్యేక వరుస ఏర్పాటు చేశారు. సోమవారం కర్ణకమ్మ వీధిలోని హరిహర క్షేత్రంలో కల్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేకాలంకారం చేశారు. పూలతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. తూర్పువీధిలోని సాయిబాబా మందిరంలో బెంగళూరు నుంచి తీసుకువచ్చిన పూలతో ప్రత్యేకాలంకారం చేశారు. పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలో మద్యం ఏరులై పారింది. యువత మద్యం తాగి పట్టణ పరిధిలో వాహనాలపై తిరుగుతూ వీరవిహారం చేశారు. పలువురు యువకులు ద్విచక్రవాహనాలు నడుపుతూ వాహనానికి ఉన్న స్టాండ్‌ను రోడ్డుపై కిందకు దించి నడపడంతో నిప్పురవ్వలు రేగాయి. పలు ప్రాంతాల్లో అదుపు తప్పి పలువురు యువకులు రోడ్డు పై పడి గాయాలపాలయ్యారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు వేగంగా వెళుతున్న వారిని ఆపి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు.

తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే



కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ, సతీమణి సింధు

వెంకటగిరి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. తన నివాసంలో నూతన ఆంగ్ల సంవత్సరం సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఏడాదిలో నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భైరవరానికి చెందిన ప్రభాకర్, రాజగోపాల్ తీసుకువచ్చిన భారీ కేకును ఎమ్మెల్యే రామకృష్ణ, వారి సతీమణి సింధు కోసి అందరికి అందజేశారు. పుర అధ్యక్షురాలు దొంతు శారద, పుర ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు, జిల్లా యువత ఉపాధ్యక్షుడు కె.వి.కె.ప్రసాద్, ఎంపీపీ నక్కల మునెమ్మ, తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు ఆనంద్, సంజీవరెడ్డి, నేతలు, కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. మండల స్థాయి అధికారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

వెంకటగిరి : నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని రాజాల నివాసంలో వారి అభిమానులు రాజ కుటుంబీకులు సాయికృష్ణ యాచేంద్ర, సర్వజ్ఞ కుమార యాచేంద్రకు అభినందనలు తెలిపారు. సోమవారం రాజాల నివాసంలో రాజ కుటుంబీకులు తెదేపా శ్రేణులతో కలిసి కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయికృష్ణ యాచేంద్ర మాట్లాడుతూ రానున్న ఏడాది ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. రాజ కుటుంబీకులకు ఆర్టీసీ రీజియన్ మాజీ ఛైర్మన్ చెలికం శంకరరెడ్డి, పుర అధ్యక్షురాలు దొంతు శారద, ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు, లాలాపేట సహకార సంఘం అధ్యక్షుడు వెంకటముని పలువురు తెదేపా నేతలు, పట్టణ ప్రముఖులు, వ్యాపారులు కలిసి అభినందనలు తెలిపారు.

బాలాయపల్లి-డక్కిలి : ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం సందడి చోటు చేసుకుంది. డక్కిలి జడ్పీటీసీ సభ్యుడు రామచంద్రయ్య నాయుడు, ఎంపీపీ వెంకటరెడ్డికి పలువురు శుభాకాంక్షలు చెప్పారు. ప్రధాన ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. డక్కిలి మండలం దేవుని వెలంపల్లి స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి ఆలయానికి భక్తులు భారీగా చేరుకుని పూజలు నిర్వహించారు. వెంబులూరు పెదకోన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలోనూ భక్తుల సందడి కనిపించింది. బాలాయపల్లి మండలం సుబ్రమణ్యంలోని షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. జయంపులోని సాయిబాబా గుడి ఇంకా పలు గ్రామాల్లో ఆలయాలు నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని భక్తులతో నిండాయి.

సైదాపురం : నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రజలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిద్ధలకొండపై నవకోటి సిద్ధేశ్వరస్వామికి, వైకుంఠపురంలోని మహావిష్ణువుకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు.

అవినీతి మూలాలను వెలికితీస్తాను : జడ్పీఛైర్మన్

వెంకటగిరి : వెంకటగిరి నియోజకవర్గంలోని అవినీతి మూలాలను వెలికితీసి ప్రజల ముందు బహిర్గతపరుస్తానని జడ్పీ ఛైర్మన్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని గ్రామశక్తి పోలేరమ్మ ఆలయం వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ వెంకటగిరిలో వైకాపా ఓడిపోయినా ప్రజలకు అండగా తాను గత రెండేళ్లుగా ఉంటున్నానన్నారు. ఇక్కడ ప్రతి పనికి పర్సంటేజీలు ఇవ్వకపోతే పనులు జరగడం లేదన్నారు. మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో వైకాపా నేతలు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిలదీయాలన్నారు. వైకాపాకు వెంకటగిరిలో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు. ఈ నెల 22న జగన్ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా నేతలు తీసుకువచ్చిన కేకును కట్ చేసి పంచారు. పట్టణ సమన్వయకర్త ఢిల్లీబాబు, సంయుక్త కార్యదర్శి హరికృష్ణ, చేనేత జిల్లా నేత నక్కా వెంకటేశ్వరరావు, నేతలు సురేష్‌రెడ్డి, గిరిరెడ్డి, హనుమంతు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



అభిమానుల సమక్షంలో కేకు కోస్తున్న రాజకుటుంబీకులు

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకు వెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే

వాట్సప్ నెంబరు :

వెంకటగిరి : 80082 34949,
బాలాయపల్లి : 80085 73968
సైదాపురం : 80085 73962
కలువాయి : 80086 22700
రాపూరు : 80085 73963



సమస్య : బాలాయపల్లి మండలం పెరిమిడి పంచాయతీ మేల్చూరు బస్‌షెల్టర్ నిర్వహణ సరిలేక వినియోగానికి దూరంగా ఉంది. వెంకటగిరి-నాయుడుపేట మార్గం మధ్యలోని ఈ షెల్టరు పలు గ్రామాల ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేందుకు గతంలో నిర్మించారు. నాలుగు రోడ్లు కలిసే ఈ ప్రదేశంలో నిర్వహణ సరిలేక ఈ షెల్టరు ద్విచక్రవాహనాల పార్కింగుకు పరిమితమైంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.

–మేల్చూరు వాసి

పరిష్కారం : బస్ షెల్టరులో తరచూ ద్విచక్రవాహనాలను పెట్టి ప్రయాణికులు బస్సులెక్కి వెళ్తుంటారు. ఈ చర్యలకు పరిసరాల వారు కూడ అభ్యంతరం చెప్పి నియంత్రించాల్సి వుంది. బస్‌షెల్టర్‌ను శుభ్రపరిచేందుకు పంచాయతీ కార్యదర్శికి చెప్పి చర్యలు తీసుకుంటాం.

–సింగంశెట్టి భాస్కరరావు, మండలాధ్యక్షులు

– న్యూస్‌టుడే, బాలాయపల్లి

సమస్య : మండలంలోని గులించర్ల గ్రామంలోని రక్షితనీటి పథకం నుంచి నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడ్తున్నారు. ఇక్కడి గ్రామంతోపాటు కాలనీ ప్రజల కోసం తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ట్యాంకులో నీరు నింపితే లీకుల్లో నుంచి పోతున్నాయి. పరిశీలించి సమస్యను పరిష్కరించాలి.

–స్థానిక ప్రజలు



పరిష్కారం : పరిశీలించి తాగునీటి పథకం బాగుచేసేలా చర్యలు చేపడ్తాం.

–స్వరూపరాణి, ఎంపీడీవో

– న్యూస్‌టుడే, సైదాపురం

తెరపై ఈనాడు

వెంకటగిరి
త్రిభువని : ఎంసీఏ
జ్యోతిమహల్ : 2 కంట్రీస్

రాపూరు
శ్రీనివాస : ఎంసీఏ
వెంకటేశ్వర : హలో

వెంకటగిరి

రోడ్డు ప్రమాదంలో గాయాలు

పెనుబర్తి(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం పెనుబర్తి-ఓబులాయపల్లి మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ భక్తుడు గాయపడ్డాడు. వెంకటగిరికి చెందిన రఫీ అనే భక్తుడు సోమవారం పెంచలకోనకు ద్విచక్రవాహనంపై వెళుతూ ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో కాలు విరిగినట్టు 108 సిబ్బంది తెలిపారు. గాయపడ్డ వ్యక్తిని వైద్యం కోసం నెల్లూరు తరలించారు.

నీరు వృథా.. తప్పని వ్యధ!

మునిగిపోతున్న నారుమడులు



కాలువలో సామర్థ్యానికి మించి పారుతోన్న నీరు

కలువాయి, న్యూస్‌టుడే

కలువాయి చెరువు నుంచి దక్షిణ కాలువకు నీరు వదులుతుండటంతో ఆ కాలువ కొన్నిచోట్ల కాలువ పొంగి పొర్లడమే కాక పలుచోట్ల లీకుల ద్వారా నీరు వృథాగా పోతూ రైతుల పాలిట శాపంగా మారింది.

ఈ కాలువ సామర్థ్యానికి మించి నీరు ఎక్కువగా వదలడంతో మట్టాన్ని దాటి నీరు పారుతోంది. దీని సామర్థ్యం 250 క్యూసెక్కులు ఉండగా 400 క్యూసెక్కుల వరకు వదలడంతో నీరు పొంగి పొర్లుతోంది. కలువాయిలోని అంకమ్మ రచ్చ సమీపంలో నీరు లీకయి కలువాయి, చింతలపాలెం గ్రామాలకు వెళ్లే రహదారి కొంతమేర నీటిమయంగా మారింది. దీంతో ఆయా గ్రామాల వాసులు ఆ మార్గాన వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్టీకాలనీ సమీపంలో దక్షిణ కాలువపై ఉన్న వంతెనను నీరు తగులుతుండటంతో నీరు వదలినప్పటి నుంచి ఇప్పటి వరకు ఐదు గేదెల వరకు కాలువలో పడి మృత్యువాత పడ్డాయి. అలాగే పచ్చారం వద్ద శ్మశానాన్ని కూడా ఈ లీకేజ్ నీరు ముంచెత్తడంతో ఎస్సీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైనా మృతి చెందినప్పుడు వారిని ఖననం చేసేందుకు గోతులు తీస్తే ఆ గోతుల్లో నీరు ఊరుతోందని దీంతో అవస్థలు తప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా రాళ్లగడ్డ పొలాల వద్దకు ఈ నీరు చేరడంతో నారుమడులన్నీ ముంపునకు గురవుతున్నాయని కొంతమంది రైతులు వాపోతున్నారు. కాలువకు వదులుతున్న నీటి సామర్థ్యాన్ని తగ్గించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

నీటి సామర్థ్యాన్ని తగ్గించాలి

– రాజగోపాల్, రైతు, కలువాయి



కాలువ సామర్థ్యానికి మించి ఎక్కువ నీటిని వదలడంతో పొంగి పొర్లి పొలాలకు చేరుతోంది. నారుమడులన్నీ నీట మునిగిపోయాయి. 10 ఎకరాలలో వరి సాగు చేస్తున్నాం. ఎంత ప్రయత్నం చేసినా నీరు తగ్గడం లేదు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఫలితం లేదు. నీటి సామర్థ్యాన్ని తగ్గించాలని కోరుతున్నాం.

20 ఎకరాలలో వరి సాగు

– విజయ్, రైతు



దేవుడి మాన్యం, సొంత పొలం అంతా కలిపి దాదాపు 20 ఎకరాలలో వరి సాగు చేస్తున్నా. నారుమడులలో నీరు వచ్చి చేరడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన నీటిసామర్థ్యం తగ్గించలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నీటి సామర్థ్యాన్ని తగ్గించి ఆదుకోవాలి.



నీట మునిగిన నారుమడులు

‘రుద్రవరం ఘటన అమానుషం’

వెంకటగిరి, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో ఎస్సీకాలనీ వారిని సాంఘిక బహిష్కరణ చేయడం చాలా అమానుషమైన చర్య అన్ని జిల్లా ఎస్సీ, ఎస్టీ వేధింపుల పర్యవేక్షణ కమిటీ సభ్యుడు రాపూరు శ్రీనివాసులు ఓ ప్రకటనలో ఖండించారు. అంత్యక్రియల కోసం గుంట తీయలేదనే నెపంతో తాగునీరు, చౌకదుకాణంలో సరకులు ఇవ్వకుండా నిలిపేయడం దారుణమన్నారు. ఆధునిక సమాజంలో ఇలాంటి చర్యలు మాయని మచ్చ అన్నారు. దండోరా వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనల పట్ల ఐక్య ఉద్యమాలు చేపడతామన్నారు.

6 నుంచి ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు

వెంకటగిరి, న్యూస్‌టుడే : ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు సుబ్బరాయుడు తెలిపారు. మండలంలోని చెలికంపాడు గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికి తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ వద్ద ఈ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వర్గీకరణ కోసమే కాకుండా ప్రస్తుతం నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ తరలిరావాలన్నారు. నేతలు పరశురాం, వెంకటయ్య, శ్రీనివాసులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కండలేరు నీటిమట్టం

చెన్నైకి చేరిన గంగ

కండలేరు డ్యాం(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం కండలేరు జలాశయంలో రోజు రోజుకీ నీటిమట్టం తగ్గుముఖం పడుతుంది. సోమవారానికి 69.850 మీటర్లకు పడిపోయింది. దీంతో జలాశయంలో 17.212 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు కండలేరు ఇంజినీర్లు తెలిపారు. కండలేరు నుంచి తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం సాయిగంగ కాలువకు రెండు వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఇందులో చెన్నైకి సోమవారం సాయంత్రానికి 60 క్యూసెక్కుల నీరు చేరిందని కండలేరు ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి. జలాశయం మొదటి బ్రాంచి కాలువకు 50 క్యూసెక్కుల లెక్కన విడుదల చేస్తున్నారు. ఎడమకాలువకు ఎత్తిపోతల పథకం ద్వారా 180 క్యూసెక్కులు, లోలెవెల్ స్లూయిస్ ద్వారా పంటల సాగు అవసరాల నిమిత్తం మరో 170 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పికప్ ఏరు ద్వారా(పిన్నేరు వాగు)150 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఈ నీళ్లు చెన్నై, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి, పొదలకూరు, చేజర్ల, మనుబోలు, వెంకటాచలం, నెల్లూరు గ్రామీణం మండలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదలవుతున్నాయని కండలేరు ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి.

గ్రామసభల విజయవంతంపై సమీక్ష

సైదాపురం, న్యూస్‌టుడే : సైదాపురం మండలంలో మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమి గ్రామసభల్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులు, పాలకులపై ఉందని ఎంపీడీవో స్వరూపరాణి సూచించారు. గ్రామసభల విజయవంతం కోసం చేపట్టాల్సిన చర్యలపై సోమవారం ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఈ నెల రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మావూరు గ్రామసభల్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని 31 పంచాయతీల్లో నాలుగు బృందాలుగా ఈ సభలను నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు ఆమె తెలిపారు. ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించడంతోపాటు ప్రభుత్వం రూపొందించిన తొమ్మిది అంశాలను గ్రామసభల్లో చేపట్టాలని ఆమె కోరారు. అనంతరం ఆయా బృందాలకు కేటాయించిన గ్రామ పంచాయతీలు, గ్రామ సభల నిర్వహణల కోసం చేపట్టాల్సిన చర్యలపై వారు సమీక్షించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలో మంగళవారం నుంచి 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పుర కమిషనర్ నరేంద్రకుమార్ తెలిపారు. ఈ మేరకు 1,2,3 వార్డుల పరిధిలో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. రేషన్‌కార్డుల పంపిణీ, కొత్త పింఛన్ల మంజూరు, చంద్రన్న బీమా తదితర వాటిని ప్రజలకు అందజేస్తామన్నారు. తొలి విడత మూడో వార్డులో పాఠశాల, గ్రామచావడి, బీసీ కాలనీలో రచ్చబండ వద్ద ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మండలంలోని కలపాడు, పాపమాంబాపురం పంచాయతీలో జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో నాగమణి తెలిపారు.

రాపూరు : రాపూరు మండలంలో ఈ నెల 2 నుంచి ఈ నెల 11దాకా జన్మభూమి, మాఊరు సభలు జరుగుతాయని ఎంపీడీవో వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలిరోజున మండలంలోని ఆదూరుపల్లి, తూమాయిలో సభలు జరుగుతాయన్నారు. ఈ సభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎంపీడీవో, తహశీల్దార్ నేతృత్వంలో వేర్వేరుగా రెండు బృందాలు ఈ సభలు నిర్వహిస్తాయన్నారు.

కలువాయి : కలువాయి మండలంలో ఈ నెల 2 నుంచి ఈ నెల 11దాకా జన్మభూమి సభలు జరుగుతాయని ఎంపీడీవో సుగుణమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో కార్యదర్శులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలిరోజున నూకనపల్లి, తెలుగురాయపురంలో జరుగుతాయన్నారు. తహశీల్దార్ రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

బాలాయపల్లి : మండలంలో మంగళవారం పిగిలాం, కామకూరు గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి గ్రామ సభలకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హాజరవుతారని తెదేపా మండల శాఖ అధ్యక్షులు రాయి మస్తానయ్య నాయుడు తెలిపారు. అన్ని శాఖల అధికారులు పాల్గొనే ఈ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

తలుపూరు, మలిచేడు(సైదాపురం) : మండలంలోని తలుపూరు, మలిచేడు, లింగసముద్రం, లింగనపాళెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి సభలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో స్వరూపరాణి తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యల్ని అధికారులకు అర్జీల రూపంలో విన్నవించి పరిష్కారం పొందాలని ఆమె కోరారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

వెంకటగిరి, న్యూస్‌టుడే : నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని హరిహర క్షేత్రం వద్ద సోమవారం రాత్రి చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. కర్ణకమ్మ వీధిలోని ఆలయం వద్ద పలు భక్తిగీతాలు, సినీ గీతాలకు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. పోటాపోటీగా చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేశారు. వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. తూర్పువీధిలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన మిమిక్రీ, ఇంద్రజాల ప్రదర్శన, మాట్లాడే బొమ్మ ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

వరికి నీటి ఎద్దడి లేకుండా చేయడమే లక్ష్యం



తెలుగుగంగ అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

బాలాయపల్లి, న్యూస్‌టుడే : వరిపంట ఎండకుండా తెలుగుగంగ నీటిని సర్దుబాటు చేయడమే లక్ష్యంగా అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. తన నివాసంలో ఆయన తెలుగుగంగ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈలు నగేష్, వెంకట్రామయ్య, డీఈ రమణ తదితరులతో సోమవారం సమీక్షించారు. అన్ని బ్రాంచి కాలువల ద్వారా అవసరమైన స్థాయిలో నీటిని విడుదల చేయడంతోపాటు ఎక్కడా వృథా కాకుండా చూసుకోవడం మంచిదన్నారు. డక్కిలి మండలం చెన్నసముద్రం నుంచి విడుదలయ్యే నీటిని అప్పుడప్పుడూ కైవల్యకు వదులుతూ నది పరీవాహక గ్రామాలకు దోహదపడాల్సి ఉందని చెప్పారు. బాలాయపల్లి మండలం ఊట్లపల్లి నుంచి ప్రారంభమయ్యే ఐదో బ్రాంచి కాలువ ద్వారా బాలాయపల్లి మండలంలో అవసరమైన చెరువులకు ఇవ్వడంలో సమప్రాధాన్యం పాటించాలని చెప్పారు. కోటంబేడు పరిధిలో వందెకరాలకు నీటి సమస్య ఉత్పన్నమైందని ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో కలెక్టర్‌కు ఈ సమస్యను వివరించి ఎత్తిపోతల ద్వారా నీటి సరఫరాకు అవకాశాలపై పరిశీలిస్తామని అన్నారు. తద్వారా కోటంబేడు రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. జయంపు చెరువుకు నీటి విడుదలపైనా మాట్లాడారు. నాలుగో బ్రాంచి కాలువ ద్వారా దగ్గవోలు నుంచి కడగుంట, నిండలి చెరువులకు నీళ్లు వదిలేందుకు అడ్డంకులు ఏమిటనే అంశంపైనా ఆరా తీశారు. అనంతరం ఆయన మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి గ్రామ సభలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. బాలాయపల్లి మండలం పిగిలాం, కామకూరు గ్రామాల్లో ప్రారంభమయ్యే సభల్లో పాల్గొంటానని చెప్పారు. డక్కిలి ఎంపీడీవో విజయలక్ష్మితో గ్రామ సభలపై మాట్లాడారు. తొలుత ఆల్తూరుపాడు, డి.వడ్డిపల్లి, సంగనపల్లి గ్రామాల్లో ఎంపీడీవో, తహశీల్దారు, వ్యవసాయ అధికారిణి బృందాలతో ఈ సభలు నిర్వహించనున్నట్లు ఆయనకు వివరించారు. పింఛన్లు, రేషన్ కార్డులు, పక్కా ఇళ్లు, వంట గ్యాస్‌పై ఎవరు వినతులు ఇచ్చినా వాటిని పరిశీలించి అర్హులను గుర్తించాల్సి ఉందని సూచించారు.